www.andhrajyothy.com
వెల (Price) : Rs. 8.00
హైదరాబాద్ సిటీ*

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI
పేజీలు: 14
సంపుటి (Volume) : 64
సంచిక (Issue) : 263

ఆదివారం | 7-1-2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, మార్గశిరమాసం, బహుళపక్షం; తిథి: ఏకాదశి రా. 12.47 తదుపరి ద్వాదశి; నక్షత్రం: విశాఖ రా. 10.09 తదుపరి అనూరాధ; వర్జ్యం: రా.2.08-3.43; దుర్ముహూర్తం: సా.4.24-5.08; అమృతఘడియలు: మ.1.04-2.43; రాహుకాలం: సా.4.30-6.00; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 5.52


Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

సీఎం రేవంత్‌రెడ్డితో ఆర్కే బిగ్ డిబేట్ నేటి ఉదయం 7.30 గంటలకు మీ ఏబీఎన్ చానల్లో పునఃప్రసారం. 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' ఉదయం 9 గంటలకు ప్రసారం



ABN BIG DEBATE

జిల్లాలపై కమిషన్



ఆంధ్రజ్యోతి
పారకులకు గమనిక



నేటి సంచికతో పాటు ఆదివారం అనుబంధానికి బదులుగా 2024 పంచాంగం క్యాలెండర్ ఉచితంగా అందుకోండి

- మేనేజింగ్ డైరెక్టర్

సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో ఏర్పాటు



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- జిల్లాల విభజన సరిగా జరగలే.. కమిషన్‌తో శాస్త్రీయ అధ్యయనం
- అసెంబ్లీలోనూ చర్చిస్తాం.. పందరోజుల్లోపు మంత్రివర్గ విస్తరణ
- మైనారిటీల్లో ఒకరికి, కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇస్తాం
- నామినేటెడ్ పదవులు ఈ నెల 31 లోపు భర్తీ చేస్తాం
- రైతు రుణమాఫీకి నిధుల కోసం కార్పొరేషన్
- రైతుబంధులో మార్పులపై అసెంబ్లీలో చర్చిస్తాం
- కేంద్రంతో సత్సంబంధాలు కోరుకుంటున్నాం
- గత సీఎం ఆ వాతావరణాన్ని చెడగొట్టారు
- కేసీఆర్‌ను పరామర్శించాలని రాహులే చెప్పారు
- ఏపీతో పరిష్కరించుకోవల్సినవి చాలా ఉన్నాయి
- జగన్ మర్యాదకు కూడా ఫోన్ చేయలేదు
- షర్మిల ఏపీలో కాబోయే పీసీసీ అధ్యక్షురాలు
- పార్టీ పరంగా ఆమెకు మా సహకారం ఉంటుంది
- బిగ్ డిబేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణలో జిల్లాల రూపురేఖలు మారనున్నాయి. ఇందు కోసం ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు కానుంది. దీనికి సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యం వహిస్తారు. అసెంబ్లీ లోనూ దీనిపై చర్చ జరగనుంది. దీంతోపాటు నిరుద్యోగుల ఎదురుచూపు కూడా ఫలించనుంది. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాల భర్తీ జరగనుంది. రాష్ట్రంలోని నామినేటెడ్ పదవుల పందేరం కూడా పూర్తి కానుంది. ముఖ్యమంత్రిగా నెల రోజుల పాలనను పూర్తి చేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి శనివారం 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఎండీ వేమూరి రాధాకృష్ణ నిర్వహించిన 'బిగ్ డిబేట్'లో ఈ విషయాలను వెల్లడించారు. సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఇంటర్వ్యూలో.. తన ప్రభుత్వ ప్రాథమ్యాలు, భవిష్యత్తు కార్యాచరణ, పార్టీ వ్యవహారాలు, కేంద్రంతో సంబంధాలు వంటి అంశాలపై తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పారు.

రాష్ట్రంలో జిల్లాల విభజన సరిగా జరగలేదని, మండలాలు, రెవెన్యూ డివిజన్లను కూడా అడ్డగోలుగా ఏర్పాటు చేశారని సీఎం అన్నారు. ఎమ్మెల్సీ పదవులు, మంత్రివర్గ విస్తరణపైనా సీఎం స్పష్టత ఇచ్చారు. మైనారిటీ వర్గం నుంచి ఒకరికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ఖాయమని, మరో ఎమ్మెల్సీ పదవిని కోదండరామ్‌కు ఇస్తామని ప్రకటించారు. పందరోజుల్లోగా మంత్రివర్గ విస్తరణ కూడా పూర్తిచేస్తామన్నారు. పార్టీ ఫిరాయింపుల కోసం బీఆర్ఎస్ ప్రయత్నిస్తే సహించేదిలేదని, అది ఎక్కడికైనా దారితీయవచ్చంటూ హెచ్చరించారు. కేంద్రంతో కేసీఆర్ ప్రభుత్వం సఖ్యతగా వ్యవహరించకపోవడంతో సంబంధాలు దెబ్బతిన్నాయని, తాను మాత్రం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నాననీ చెప్పారు. మేడిగడ్డ, యాదాద్రి పవర్‌ప్లాంట్‌పై న్యాయవిచారణ కోసం నేడో రేపో చీఫ్ జస్టిస్‌కు లేఖ రాస్తానన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక ఏపీ సీఎం జగన్ మర్యాదకైనా ఫోన్ చేయలేదని చెప్పారు. అయినా.. ఆ రాష్ట్రంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు చాలా ఉన్నందున తాను సఖ్యతతోనే వ్యవహరిస్తానన్నారు.

ఫిరాయింపులను బీఆర్ఎస్ మొదలెడితే
నేనూ తగ్గను

మేడిగడ్డ బ్యారేజీ, యాదాద్రి ప్లాంట్‌పై విచారణకు హైకోర్టు సీజేకు లేఖ రాస్తా: రేవంత్

ఈ ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు
ఫిబ్రవరిలోపు 22 వేల కొలువుల భర్తీ

12, 13





హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ రద్దు


» ప్రకటించిన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్
» ప్రభుత్వం నుంచి స్పందన లేదని వెల్లడి
» రద్దు తిరోగమనమే: కేటీఆర్ విమర్శ
» ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదు: కాంగ్రెస్



హైదరాబాద్ సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరగాల్సిన ఫార్ములా-ఈ కార్ల రేస్ రద్దయింది. ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్ (ఎఫ్ఐఏ) ప్రకటించింది. ఫిబ్రవరి 10న రేస్ నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్టోబరు 23న ఒప్పందం చేసుకున్నామని, అయితే, నోటీసులేమీ ఇవ్వకుండానే మున్సిపల్ శాఖ రద్దు చేసిందని ఎఫ్ఐఏ తెలిపింది. ఒప్పందం అతిక్రమించి నందుకు మున్సిపల్ శాఖకు లీగల్ నోటీసులు ఇస్తామని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తమకు మరో మార్గం లేదని, రేసింగ్ వేదిక, నిర్వహణకు వర్తించే చట్టాల ప్రకారం ఏం చర్యలు తీసుకోవాలనేదానిపై పరిశీలిస్తున్నామని, ఈ విషయంలో అన్ని హక్కులు ఉన్నాయని ఎఫ్ఐఏ ప్రతినిధులు వివరించారు. ఈ నెల 13 నుంచి మొదలయ్యే ఫార్ములా ఈ- వరల్డ్ చాంపియన్‌షిప్ సీజన్ 10 క్యాలెండర్‌లో టోక్యో, షాంఘై, బెర్లిన్, మొనాకో, లండన్ నగరాలు వేదికలుగా ఉన్నాయని తెలిపారు. ఫార్ములా ఈ సహ-వ్యవస్థాపకుడు అల్బెర్టో లాంగో మాట్లాడుతూ హైదరాబాద్ రేస్ రద్దు ప్రకటన భారత్‌లోని రేసింగ్ అభిమానులకు నిరాశ కలిగించిందని తెలిపారు. కాగా, గత ఏడాది ఫిబ్రవరి 11న జరిగిన ఫార్ములా కార్ రేస్ నిర్వహణ, ఏర్పాట్లకు ప్రమోటర్‌గా ఓ సంస్థ ముందుకొచ్చింది. ట్రాక్ నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.5 కోట్ల వరకు అప్పటి ప్రభుత్వం భరించింది. మిగతాది ప్రమోటర్ సంస్థనే చూసుకుంది. అయితే, ఈ ఫిబ్రవరి 10 నాటి రేస్‌కు ఏ సంస్థా ముందుకు రాలేదని తెలిసింది. ట్రాక్, రేసింగ్ నిర్వహణ, ఇతర ఏర్పాట్లు, మార్కెటింగ్, వివిధ దేశాల రేసర్లకు సౌకర్యాల కల్పన అన్నీ రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకు రూ.200 కోట్లు అవుతుందని అంచనా. దీనికోసం హెచ్ఎండీఏ గత సర్కారు ఆదేశాలతో ఓ నిర్మాణ సంస్థకు రూ.50 కోట్ల వరకు చెల్లించినట్లు సమాచారం.

రూ.150 కోట్లు భరించే ఉద్దేశం లేకనే..

గత ప్రభుత్వం చెల్లించినది పోగా.. ఫార్ములా రేస్ నిర్వహణకు రూ.150 కోట్లను ప్రస్తుత సర్కారు భరించాల్సి ఉంటుంది. అయితే, ఇటీవల విడుదల చేసిన ఆర్థిక శ్వేతపత్రంలో ఖజానా దివాలా తీసిందని ప్రకటించారు. ఇలాంటి పరిస్థితుల్లో రేస్ వ్యయాన్ని భరించే ఉద్దేశం లేకనే ప్రభుత్వం స్పందించలేదని సమాచారం. కాగా, రేస్ జరిగే సమయంలో హుస్సేన్‌సాగర్ స్ట్రీట్ సర్క్యూట్ పేరుతో ఎన్టీఆర్ గార్డెన్ చుట్టూరా 2.7 కిలోమీటర్ల ట్రాక్, అందులో రేస్‌తో పరిసర ప్రాంతాల్లో వారం పాటు ట్రాఫిక్ ఆంక్షలుంటాయి. దీనిపై నిరుడు పోటీల సందర్భంగా ప్రజల నుంచి పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. నగరం నడిబొడ్డున పోటీలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాగా, హుస్సేన్‌సాగర్ తీరాన జరుపుతారా? లేక నగరం అవతలనా? అనే సందేహాల రీత్యా కూడా రేస్‌ను రద్దు చేస్తున్నట్లు ఎఫ్ఐఏ తెలిపింది. రేస్ రద్దు కాంగ్రెస్ ప్రభుత్వ తిరోగమన విధామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శిం చారు. ఈ ప్రిక్స్‌తో ప్రపంచంలో తెలంగాణ బ్రాండ్ విలువ పెరుగుతుందని, రద్దు నిర్ణయాలు సరికాదన్నారు. ఫార్ములా రేస్‌తో ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ పేర్కొన్నారు. గతంలో నిర్వహించినపుడు ప్రజలు ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందిపడ్డారని పేర్కొన్నారు.





అన్నా.. నా కుమారుడి పెళ్లికి రండి

» రేవంత్‌ను ఆహ్వానించిన కాంగ్రెస్ నేత షర్మిల
» సీఎంను కలిసిన మాజీ గవర్నర్ నరసింహన్

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 'అన్నా.. నా కుమారుడి పెళ్లికి రండి' అంటూ కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కోరారు. శనివారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసానికి వెళ్లిన ఆమె.. తన కుమారుడి నిశ్చితార్థం, వివాహానికి తప్పకుండా రావాలని కోరుతూ ఆహ్వానించారు. మరోవైపు.. సీఎం రేవంత్‌రెడ్డిని తెలంగాణ మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ఎన్ నరసింహన్ కలిశారు. శనివారం సచివాలయానికి వచ్చిన నరసింహన్.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి.. నరసింహన్‌ను శాలువాతో సన్మానించి, కాకతీయ కళాతోరణాన్ని బహూకరించారు. తెలంగాణ రాష్ట్రానికి నరసింహన్ తొలి గవర్నర్‌గా సేవల దించిన విషయం తెలిసిందే.

రేవంత్ అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ

» లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు

హైదరాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకూ ప్రదేశ్ ఎన్నికల కమిటీలను నియమించింది. తెలంగాణకు సంబంధించి సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన 25 మంది సభ్యులతో ప్రదేశ్ ఎన్నికల కమిటీని నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి, గీతారెడ్డి, అజారుద్దీన్, మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ముఖ్య నేతలు రేణుకా చౌదరి, బలరాం నాయక్, జానారెడ్డి, షబ్బీర్ అలీ, వి. హన్మంతరావు, మధుయాష్కీగౌడ్, పొదెం వీరయ్య, సునీతారావు సభ్యులుగా ఉన్నారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, సేవాదళ్ రాష్ట్ర చీఫ్ ఆర్గనైజర్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు ఈ కమిటీలో చోటు దక్కలేదు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థిత్వం ఆశిస్తున్న వారి పేర్లను ఈ కమిటీ ప్రాథమికంగా వడపోసి ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీకి సిఫారసు చేయనుంది.

'స్టాఫ్‌నర్స్' వెరిఫికేషన్‌పై అభ్యంతరాల స్వీకరణ

» ఈ నెల 15లోగా తెలియజేయాలి: మంత్రి దామోదర

స్టాఫ్‌నర్స్ రిక్రూట్‌మెంట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌పై అభ్యర్థుల నుంచి పలు అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో సర్కారు స్పందించింది. వారి నుంచి అభ్యంతరాలు స్వీకరించి, వాటిని నివృత్తి చేయాలని నిర్ణయించింది. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఆదేశించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌పై అభ్యర్థులు తమ అభ్యంతరాలను జనవరి 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సెక్రటరీకి లిఖితపూర్వకంగా తెలియజేయాలని మంత్రి సూచించారు. అభ్యర్థుల సందేహాలను 17లోగా నివృత్తి చేయాలని, ఎవరైనా అర్హులుంటే.. వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

13 నుంచి ఇంటర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులు

రాష్ట్రంలోని ఇంటర్ కళాశాలలకు 13 నుంచి 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ బోర్డు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. ఈ సెలవులు అన్ని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. ఈ నెల 17న కళాశాలలు పున: ప్రారంభమవుతాయని తెలిపింది. నిబంధనలు అతిక్రమించి సంక్రాంతి సెలవుల్లో కళాశాలల యాజమాన్యాలు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డు హెచ్చరించింది.

కన్వేయర్ బెల్ట్ ద్వారా వనదేవతలకు కానుకలు

» మేడారం సమ్మక్క, సారక్క గద్దెల వద్ద ఏర్పాటు: సీతక్క

ములుగు, జనవరి 6: తెలంగాణ కుంభమేళా సమ్మక్క, సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ వినూత్న ప్రతిపాదన చేసింది. వనదేవతలకు సమర్పించే కానుకలను నేరుగా గద్దెల వద్దకు చేర్చేందుకు కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు చేయనున్నారు. మరో వారం రోజుల్లో పనులు పట్టాలెక్కనున్నాయి. మాఘశుద్ధ పౌర్ణమి ఘడియల్లో సమ్మక్క, సారక్కలు గద్దెలపై కొలువై ఉండగా తనివితీరా దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరుతారు. ఎత్తు బంగారం (బెల్లం), చీర, గాజులు, పసుపు కుంకుమలు, ఒడిబియ్యం, ముడుపులను గద్దెలపై వేసి మొక్కు తీర్చుకుంటారు. భక్తితో కట్టిన ముడుపు, బెల్లం గద్దెలను తాకినప్పుడే తల్లులకు చెందుతుందని విశ్వసిస్తారు. అయితే జాతర జరిగే ఆ నాలుగు రోజుల్లో కోటిన్నర మంది తరలివస్తారు. దీంతో గద్దెల ప్రాంగణంలో రద్దీ నియంత్రణ కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఆదివాసీల ఆచార, విశ్వాసాలను కాపాడుతూ భక్తుల ఆకాంక్షను నెరవేర్చేందుకు దేవాదాయ శాఖ కన్వేయర్ బెల్ట్ ఏర్పాటు ప్రతిపాదన చేసింది. దీనికి దాదాపు ఆమోదం లభించడంతో అమలుకు సిద్ధం చేస్తున్నారు. గద్దెల వద్ద ప్రధాన ద్వారానికి ఇరువైపులా ఈ బెల్ట్‌లను ఏర్పాటు చేయనున్నారు. క్యూలైన్‌ల ద్వారా అక్కడకు చేరుకునే భక్తులు కానుకలను బెల్ట్‌పై ఉంచితే సరిపోతుంది. ఆ కానుకలు నేరుగా దేవతల గద్దెలకు చేరుకుంటాయి. పెద్దఎత్తున పోగైన బెల్లం, ఇతర కానుకలను వెంటవెంటనే బయటకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సమ్మక్క, సారలమ్మ మహాజాతరను వైభవోపేతంగా జరిపిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

పర్యాటక సంస్థ ఎండీగా రమేశ్ నాయుడు

తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా కె. రమేశ్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

పారిశ్రామిక అభివృద్ధికి.. మెగా మాస్టర్ ప్లాన్-2050

రాష్ట్రమంతటా హైదరాబాద్ తరహా అభివృద్ధి.. మూడు క్లస్టర్లుగా రాష్ట్ర విభజన

» 3 వేల ఎకరాలకొక ఫార్మా విలేజ్ ఏర్పాటు
» సీఐఐ ప్రతినిధులతో సీఎం రేవంత్ వెల్లడి
» వెల్‌స్పన్ చైర్మన్ గోయెంకాతోనూ భేటీ

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ తరహాలో రాష్ట్రమంతటా 2050 నాటికి అభివృద్ధి జరగాలనే లక్ష్యంతో 'మెగా మాస్టర్ పాలసీ'ని రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. "తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒకలా ఉంది. 2004-14 మరో మెట్టుకు చేరుకుంది. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత దశకు చేరుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. శనివారం ఆయన సచివాలయంలో భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్ ప్రణాళికలు, పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోయే ప్రాధాన్యతలను వివరించారు. "పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించడానికి రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా.. తమ ప్రభుత్వం కొత్త పాలసీని అనుసరిస్తోందని వివరించారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు రాజధాని నగరం మాదిరిగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.



సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన పలువురు పారిశ్రామికవేత్తలు

అర్బన్, సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లు..

నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో సెమీ అర్బన్ క్లస్టర్, రీజనల్ రింగ్ రోడ్డుకు అవల ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. "ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలున్నాయి. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తాం. ఓఆర్ఆర్‌పై 14 రేడియల్ రోడ్లున్నాయి. వీటికి 12 జాతీయ రహదారులతో కనెక్టివిటీ ఉంది. వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకొకటి చొప్పున ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేస్తాం. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్ ఆస్పత్రులు, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని అభివృద్ధి చేసే ప్రణాళికలను మా ప్రభుత్వం రూపొందిస్తోంది. తెలంగాణలో ఐటీ, ఫార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా పరిశ్రమల ఏర్పాటు జరగాలి. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలున్నాయి. పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలి. సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తాం" అని వివరించారు.

24 గంటలు అందుబాటులో ఉంటా

ఎన్నికలు-రాజకీయాలు.. అభివృద్ధి వేర్వేరని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృద్ధికి సహకరించదన్న అపోహలు అవసరం లేదని, ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. రోజులో 24 గంటలూ తాను సచివాలయంలో లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి.. నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను కోరారు. తమతో, ప్రభుత్వ ప్రతినిధులైన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని విజ్ఞప్తి చేశారు. యువతీ యువకుల్లో నైపుణ్యతను పెంపొందించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామన్నారు.

వెల్‌స్పన్ రూ.250 కోట్ల పెట్టుబడులు

రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్‌స్పన్ గ్రూప్ ప్రకటించింది. ఆ కంపెనీ చైర్మన్ బీకే గోయెంకా నేతృత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. గోయెంకా మాట్లాడుతూ.. తమ కంపెనీ చందన్‌వ్యాలీ పారిశ్రామిక విభాగంలో ప్రారంభించిన ఐటీ సేవల్లో భవిష్యత్తులో రూ.250 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పారు. ద్వితీయశ్రేణి నగరాల్లో ఐటీని అభివృద్ధి చేసేందుకు.. వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని యువతకు ఐటీ ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

సచివాలయం 9వ ఫ్లోర్‌లోకి సీఎం కార్యాలయం!?

» పరిశీలించిన ఆర్ అండ్ బీ అధికారులు
» రేవంత్ లక్కీ నెంబర్ 9 అని ప్రచారం



హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం సచివాలయంలోని ఆరో అంతస్తులో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కార్యాలయం త్వరలో 9వ అంతస్తులోకి మారనుందా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. ఈ మేరకు అందుకు అవసరమైన చర్యలు కూడా మొదలైనట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి తన కార్యాలయాన్ని తొమ్మిదో అంతస్తుకు మార్చుకోనున్నారని, అందుకే ఆయా ఏర్పాట్లు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు అవసరమైన పనులను చేపట్టేందుకు ఆర్ అండ్ బీ అధికారులు ఆ ఫ్లోర్‌ను పరిశీలించినట్టు సమాచారం. ఇంటీరియర్, ఫర్నిచర్, సాంకేతిక ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యలపై చర్చ జరిగినట్టు తెలిసింది. ఇంటీరియర్, ఫర్నిచర్ కోసం పలువురు నిపుణులు తొమ్మిదో అంతస్తును ఇప్పటికే పరిశీలించారని సమాచారం. వాస్తవానికి రాష్ట్ర సచివాలయాన్ని మొత్తం 11 అంతస్తుల్లో నిర్మించారు. అందులో 6 అంతస్తుల వరకు మాత్రమే బహిరంగంగా కనిపిస్తున్నప్పటికీ.. డోమ్‌ల కింద కూడా కొన్ని ఫ్లోర్‌లు ఉన్నాయి. అయితే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరో అంతస్తును మాత్రమే తన కార్యాలయంగా వినియోగించేవారు. కేసీఆర్ 6 అంకెను తన అదృష్ట సంఖ్యగా విశ్వసించేవారు. అందులో భాగంగానే సచివాలయాన్ని కూడా ఆరు అంతస్తుల్లోనే కనిపించే విధంగా నిర్మించారని, అనంతరం తన కార్యాలయాన్ని కూడా 6వ ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేసుకున్నారనే ప్రచారం జరిగింది. ప్రస్తుత సీఎం రేవంత్ 9 అంకెను అదృష్ట సంఖ్యగా భావిస్తుంటారనే ప్రచారం ఉంది. ఆయన వినియోగించే కార్ల నెంబర్లు కూడా 9 అంకెతోనే ఉంటాయి. ఈ నేపథ్యంలో రేవంత్ సచివాలయంలో తన కార్యాలయాన్ని 9వ ఫ్లోర్‌కి మార్చుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. నిర్దేశించుకున్న సమయంలోపు పనులన్నీ పూర్తయితే సంక్రాంతి తరువాత సీఎం కార్యాలయం మారనున్నట్టు తెలుస్తోంది.



వచ్చేనెల నుంచి జనంలోకి కేసీఆర్

» అభివృద్ధి చేసినా దుష్ప్రచారం వల్లే ఓడాం
» వడ్ల పైసలు, రైతుబంధు ఖాతాల్లో పడలేదు
» ఏడాదిలో ప్రజా తిరుగుబాటు వస్తదేమో: హరీశ్

హైదరాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కేసీఆర్ కోలుకుంటున్నారని, ఫిబ్రవరి నుంచి ఆయన సం పూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు వస్తారని, జిల్లాల్లో పర్యటిస్తారని, తెలంగాణ భవన్‌కొచ్చి కార్యకర్తలను కలుస్తారని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్‌లాంటిది మాత్రమేనని, అభివృద్ధి చేసినా దుష్ప్రచారం వల్లే ఓడిపోయామని చెప్పారు. భవిష్యత్తులో మళ్లీ మంచిరోజులొస్తాయని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ కిట్ మీద ఉన్న కేసీఆర్ గుర్తును చెరిపేస్తోందని, కిట్ మీద నుంచి తొలగించవచ్చేమోకానీ.. తెలంగాణ ప్రజల గుండెల నుంచి మాత్రం తొలగించలేరని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ సర్కారు రద్దు చేస్తోందని, రద్దులు, వాయిదాలు అన్నట్టుగా ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఇప్పటికీ కొన్నిచోట్ల వడ్ల పైసలు పడలేదని, రైతుబంధు కూడా వేయలేదని రైతులు వ్యవసాయం ఎలా చేయాలని నిలదీశారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే ఏడాదిలోపే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందని అన్నారు. తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని తమ సత్తా ఏంటో చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ దగాకోరు పార్టీ అని బీఆర్ఎస్ నేత కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను నిలిపివేయడంతో పాటు రద్దు చేసే పరిస్థితులు కనబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా రైతుబంధు నిధుల కోసం తమ ప్రభుత్వం సిద్ధం చేసిన నిధులు ఇంకా రైతుల ఖాతాల్లో జమకాలేదని, అవన్నీ ఏ కాంట్రాక్టర్ ఖాతాలోకి వెళ్లాయని మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక బడా కాంట్రాక్టర్ ఖాతాలోకి వెళ్లాయంటూ సోషల్‌మీడియాలో సెటైర్లు పేలుతున్నాయన్నారు.

మరో మూడు డంపింగ్ యార్డులు

హైదరాబాద్‌కు దూరంగా ఏర్పాటు చేయాలి.. ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది లేకుండా చూడాలి

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

గౌలిగూడ-ఫలక్‌నుమా-ఎయిర్‌పోర్టు మార్గమే

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలోని చెత్తనంతా ఒకేచోట వేసే చర్యలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం నగరానికంతటికీ జవహర్‌నగర్‌లో ఒకే డంప్‌యార్డు ఉందని, రోజూ 8 వేల టన్నుల చెత్తను అక్కడికి చేరుస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్రమైన వాయు కాలుష్యం, చెడు వాసనతో అక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జవహర్‌నగర్‌లో చెత్త వేయడాన్ని తగ్గించాలని, కాలుష్యాన్ని తగ్గించే విధంగా నగరానికి దూరంగా మరిన్ని డంప్‌యార్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాగా, గతంలో శంషాబాద్, మెదక్ వైపు డంపింగ్ యార్డుల కోసం ప్రదేశాలను పరిశీలించిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దీంతో వాటిని పరిశీలించి.. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చెత్త నుంచి 15 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయవచ్చని, టీఎస్ఎస్పీడీసీఎల్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. చెత్తను సాధ్యమైనంత వరకు రీసైకిల్ చేయాలని, ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అయితే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) గతంలోనే జవహర్‌నగర్ డంప్‌యార్డు విషయంపై ఆదేశాలు జారీ చేసింది. దుండిగల్, ప్యారానగర్, యాచారం సమీపాల్లో మరో మూడు డంప్‌యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది.



ఆ మెట్రో మార్గంతో ఉపయోగంలేదు..

గచ్చిబౌలి నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ మార్గంతో సామాన్య ప్రజలకు ఉపయోగం ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సీఐఐ ప్రతినిధుల సమావేశంలో మెట్రో రైల్ రూట్ విస్తరణపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. గతంలో గచ్చిబౌలి నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు 32 కిలోమీటర్ల మేర ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేశారు. అయితే గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ధనవంతులు అధికంగా ఉన్నందున.. వారు సొంత వాహనాల్లో ఎక్కువగా ప్రయాణిస్తారని తెలిపారు. గతంలో సర్వే చేసిన గౌలిగూడ-ఫలక్‌నుమా-విమానాశ్రయం మార్గం, ఎల్బీనగర్ నుంచి విమానాశ్రయం మార్గాన్ని ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. ఈ ప్రాంతాల నుంచి అరబ్ దేశాలకు అధికంగా వెళుతుంటారని, విదేశాలకు వెళ్లే వారి కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి వీడ్కోలు పలుకుతుంటారని తెలిపారు. అందువల్ల ఈ మార్గం ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

ఆహ్లాదకరంగా మూసీ పరివాహకం..

మూసీనది పరివాహక ప్రాంతాన్ని తొలిదశలో 55 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు సీఎం రేవంత్ తెలిపారు. రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుక ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఐకానిక్ డిజైన్లతో అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్‌ఫాల్స్, చిల్డ్రన్స్ వాటర్ స్పోర్ట్స్ స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్‌మాల్స్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక కట్టడాలైన చార్మినార్, గోల్కొండ, సెవన్‌టూంబ్స్, తారామతి బారాదరి వంటి వాటిని అనుసంధానం చేస్తూ టూరిజం సర్క్యూట్‌ను రూపొందించాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పీపీపీ పద్ధతిలో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఫైవ్‌స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు.

20 మంది జిల్లా అధ్యక్షుల మార్పు!

» రాష్ట్ర పదాధికారులకు పదవీగండం
» లోక్‌సభ ఎన్నికల వేళ బీజేపీలో సంస్థాగత ప్రక్షాళనకు నిర్ణయం..

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర బీజేపీలో సంస్థాగత ప్రక్షాళనకు రంగం సిద్ధమవుతోంది. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాల్లో కొనసాగుతున్న పలువురికి పదవీ గండం పొంచి ఉంది. 20 మంది జిల్లా అధ్యక్షులను మార్చే అవకాశముంది. కొంతమంది రాష్ట్ర పదాధికారులనూ తప్పించనున్నారు. పార్టీ అనుబంధ విభాగాలైన మోర్చాలకు కూడా కొన్నింటికి కొత్త అధ్యక్షులను నియమించనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సీనియర్ నేతలతో సమావేశమై సంస్థాగత బలోపేతంపై సమీక్షించారు. కొత్త కమిటీలపై చర్చించారు. జిల్లాలు, నియోజకవర్గాల కన్వీనర్లు, రాష్ట్ర పదాధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా కొత్త టీమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొంత మంది జిల్లా పార్టీ అధ్యక్షులు అభ్యర్థులకు మద్దతుగా పనిచేయలేదని, మరికొందరు పార్టీకి వ్యతిరేకంగా పని చేశారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు రాష్ట్ర పార్టీకి వారిపై ఫిర్యాదు చేశారు. ఇందుకు అనుగుణంగా పార్టీ క్రమశిక్షణ కమిటీ ఇటీవల 2 సార్లు సమావేశమై ఆరోపణలు వచ్చిన నేతలపై సమీక్షించింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలకు సంబంధించి సుమారు 120 మంది నాయకులపై ఫిర్యాదులు వచ్చాయి. వీరిలో పలువురికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన మరికొందరు నేతలను ప్రాథమిక సభ్యత్వం నుంచి కూడా తొలగించారు. మరోవైపు, పార్టీలో పాత, కొత్త కలయికతో కమిటీలు ఏర్పాటు చేసి ఎన్నికలకు వెళ్లాలని కిషన్‌రెడ్డి భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా కీలక మార్పులు జరుగబోతున్నాయని పేర్కొన్నాయి. ఇటు, ఆది, సోమవారాల్లో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ సీనియర్ నేతలు, వివిధ విభాగాల ముఖ్యులతో సమావేశం కానున్నారు. పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతపై జాతీయ పార్టీ నిర్దేశించిన కార్యాచరణపై వివరించనున్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించనున్నారు.

బంగ్లాదేశ్‌లో దహనకాండ

» రైలుకు దుండగుల నిప్పు.. ఐదుగురి మృతి

ఢాకా, జనవరి 6: సార్వత్రిక ఎన్నికల ముంగిట పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో విధ్వంసం చెలరేగింది. ఆదివారం నాడు జరగనున్న పోలింగ్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా ఆందోళనకారులు దహనకాండకు పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి భారత్‌లోని పశ్చిమ బెంగాల్ సరిహద్దున ఉండే జస్సోర్ నుంచి రాజధాని ఢాకాకు వస్తున్న బెనాపోల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు గుర్తుతెలియని వ్యక్తులు గోపీబాగ్ వద్ద నిప్పంటించారు. నాలుగు బోగీలు మంటల్లో చిక్కుకోగా మూడు పూర్తిగా కాలిపోయాయి. ఐదుగురు మృతి చెందారు. కాగా, శుక్రవారం-శనివారం మధ్యన దేశంలో 15 చోట్ల ఆందోళనకారులు దహనాలకు పాల్పడ్డారు. బోగీల దహనం ఘటన, ఆందోళనలకు ఆర్థిక సాయం ఆరోపణలతో ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) ఢాకా నాయకుడితో పాటు 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బంగ్లాలో ప్రధాని షేక్ హసీనా(76) సారథ్యంలోని అవామీలీగ్ పార్టీ అధికారంలో ఉంది. వరుసగా మూడుసార్లు ఆ పార్టీనే గెలిచింది. ఆదివారం ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, హసీనా అధికారంలో ఉండగా.. ఎన్నికలు స్వేచ్ఛగా జరగవని, ఆపద్ధర్మ ప్రభుత్వంలో నిర్వహించాలని బేగం ఖలీదా జియా (78) నాయకత్వంలోని ప్రధాన ప్రతిపక్షం బీఎన్‌పీ సహా డజనుకు పైగా విపక్షాలు డిమాండ్ చేశాయి. దీనిని ప్రభుత్వం తిరస్కరించడంతో విపక్షాలు ఎన్నికలను బహిష్కరించాయి. దీంతో అవామీ లీగ్ నాలుగోసారి గెలవడం ఖాయమైంది.

బెట్టింగ్ యాప్ కేసులో బఘేల్ పేరు

న్యూఢిల్లీ, జనవరి 6: ఛత్తీస్‌గఢ్‌లో సంచలనం సృష్టించిన మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఆ రాష్ట్ర మాజీ సీఎం భూపేశ్ బఘేల్ పేరును ఈడీ చేర్చింది. ఈనెల ఒకటో తేదీన కోర్టుకు సమర్పించిన అదనపు చార్జిషీట్‌లో ఆయన పేరును ప్రస్తావించింది. ఆ యాప్ వ్యవస్థాపకుల నుంచి లంచాల రూపంలో రూ.508 కోట్లు తీసుకున్నారంటూ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అభియోగాలు మోపింది. చార్జిషీట్‌లో యాప్ వ్యవస్థాపకుడు శుభం సోనీతోపాటు నగదు అందజేతలో సంబంధం ఉందంటూ అనిల్ అగర్వాల్ అలియాస్ అతుల్ అగర్వాల్, రోహిత్ గులాటీ, భీంసింగ్ యాదవ్, అసీందాస్‌ల పేర్లను ప్రస్తావించింది. ఈడీ చార్జిషీట్ ప్రకారం.. బఘేల్‌కు సొమ్ము ఇచ్చినట్టు యాప్ వ్యవస్థాపకుడు శుభం సోనీ విచారణలో అంగీకరించారు.

అయోధ్యపై ఇంత చురుకుదనం ఎందుకు

» కేంద్రానికి జమాతే ఉలేమా ప్రశ్న


న్యూఢిల్లీ, జనవరి 6: అయోధ్య రామమందిరం కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం చురుగ్గా పాల్గొంటుండడంపై జమాతే ఉలేమా ఏ హింద్ (మహమ్మద్ మదానీ వర్గం) ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్నికల్లో ప్రభావం చూపడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇలా ప్రయత్నిస్తోందని అభిప్రాయపడింది. పక్షపాత విధానాలను అనుసరించకూడదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రామమందిర ప్రతిష్ఠ నేపథ్యంలో మైనార్టీలను వేధించే సంఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది.

ఆదిత్య మిషన్ సక్సెస్

ఇస్రో మొట్టమొదటి సౌర పరిశోధన ప్రాజెక్టు విజయవంతం.. ఎల్ 1 పాయింట్‌ను చేరిన వ్యోమనౌక

» ఏడు పేలోడ్లతో సూర్యుడిపై అధ్యయనం

బెంగళూరు, సూళ్లూరుపేట, జనవరి 6: నిరవధికంగా 127 రోజులపాటు.. 15 లక్షల కి.మీ.ల ప్రయాణం చేసిన తర్వాత భారతీయ తొలి సోలార్ మిషన్ ఆదిత్య ఎల్ 1 శనివారం తన గమ్యాన్ని చేరుకుంది. సూర్యుడు-భూమి మధ్యనున్న లాగ్రేంజ్ పాయింట్ (ఎల్ 1)ను విజయవంతంగా చేరింది. ఇక్కడి నుంచి ఆదిత్య సూర్యుడి అద్భుతాలను, రహస్యాలను అధ్యయనం చేయనుంది. ఎటువంటి గ్రహణాల అడ్డులేకుండా నిరాటంకంగా ఈ పని జరగనుంది. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సాధించిన ఈ ఘనవిజయాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్వయంగా ఎక్స్‌లో వెల్లడించారు. 'భారత్ మరో సంచలనం నమోదు చేసింది. మన తొలి సోలార్ అబ్జర్వేటరీ ఆదిత్య ఎల్ 1.. గమ్యాన్ని చేరుకుంది. అత్యంత క్లిష్టమైన అంతరిక్ష ప్రయోగాలను విజయవంతం చేయటంలో మన శాస్త్రవేత్తల నిర్విరామ కృషికి, అంకితభావానికి ఇది నిదర్శనం. ఈ అద్వితీయ విజయాన్ని యావత్‌దేశంతో కలిసి స్వాగతిస్తున్నా. మానవాళి ప్రయోజనాల కోసం సైన్స్ సరిహద్దులను చేరుకోవటాన్ని మనం కొనసాగిస్తూనే ఉందాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి జితేంద్రసింగ్ స్పందిస్తూ.. 'చంద్రుడిపై నడక నుంచి సూర్యుడి వద్ద డ్యాన్స్ వరకూ.. భారత్‌కు గొప్ప విజయాల్ని అందించిన సందర్భం' అంటూ హర్షం వ్యక్తం చేశారు. చంద్రుడిపై సాఫ్ట్‌ల్యాండింగ్ ద్వారా ఇస్రో చంద్రయాన్-3 గత ఏడాది చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే.



తదుపరి లక్ష్యం అంగారకుడు

ఇస్రో తదుపరి లక్ష్యం అంగారకుడేనని, 'మిషన్ టు మార్స్'ను చేపడతామని ఇస్రో చైర్మన్ ఎస్ సోమ్‌నాథ్ శనివారం వెల్లడించారు. ఆదిత్య ఎల్ 1 విజయం సాధించిన వెంటనే ఇస్రో తదుపరి లక్ష్యాన్ని నిర్దేశించుకోవటం విశేషం.

భూకక్ష్యలో 16 రోజులు పరిభ్రమణం

శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి గత ఏడాది సెప్టెంబరు 2వ తేదీన పీఎ్‌ఎల్వీ-సీ57 వాహక నౌక ద్వారా ఆదిత్య ఎల్ 1 ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ప్రయోగించిన 63 నిమిషాలకు భూకక్ష్యలోకి విజయవంతంగా చేర్చారు. దీంతో తొలి ఘట్టం విజయవంతంగా ముగిసింది. 16 రోజుల పాటు వ్యోమనౌక భూకక్ష్యలో భూమిచుట్టూ నాలుగుసార్లు తిరిగింది. అనంతరం భూమ్యాకర్షణశక్తిని దాటుకొని రోదసిలోకి వెళ్లి, సూర్యుడి దిశగా పయనించింది. అంతరిక్షంలో 127 రోజుల పాటు 15 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఎల్ 1 పాయింట్ వద్దకు చేరింది. సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇది. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్1 లక్ష్యం. ఐదేళ్లపాటు తన సేవలను అందించనుంది.

పలు అంశాలపై పరిశోధన

ఆదిత్య ఎల్ 1లో ఏడు పేలోడ్లు ఉన్నాయి. వీటిలోని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్, పార్టికల్, మ్యాగ్నెటిక్ ఫీల్డ్ డిటెక్టర్ల ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు సూర్యుడిని అధ్యయనం చేయనున్నారు. ముఖ్యంగా ఫొటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, కొరోనా (సూర్యుడి బాహ్య పొరలు)లపై దృష్టి పెడతారు. 'ఏడు పేలోడ్లలో నాలుగు సూర్యుడిని ప్రత్యక్షంగా పరిశీలిస్తాయి. మిగిలిన మూడు ఎల్-1 వద్ద ఉన్న కణాలు, క్షేత్రాలపై వివరాలు అందిస్తాయి. తద్వారా ఖగోళాంతర ప్రాంతాల్లో సోలార్ డైనమిక్స్ తాలూకు శాస్త్ర పరిశోధనలకు తోడ్పడతాయి' అని ఇస్రో వెల్లడించింది. కరోనల్ హీటింగ్, కరోనల్ మాస్ ఎజెక్షన్, సౌరజ్వాలల స్వభావం, రోదసి వాతావరణం, కణాలు, క్షేత్రాల కదలికల గురించి కూడా ఆదిత్య పేలోడ్స్ అత్యంత కీలకమైన సమాచారం అందిస్తాయని పేర్కొంది.

రాముడి విగ్రహం బరువు 1.5 టన్నులు!

» 51 అంగుళాల పొడవైన మూర్తి ఎంపిక
» ఏటా రామనవమి రోజు సూర్యకిరణ స్పర్శ
» 26 తర్వాతే భక్తులు అయోధ్యకు రావాలన్న ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాయ్

అయోధ్య, జనవరి 6: అయోధ్యలో నిర్మితమవుతున్న రామమందిరంలో ప్రతిష్ఠించనున్న రాముడి విగ్రహం 51 అంగుళాల పొడవు, 1.5 టన్నుల బరువు ఉంటుందని ఆలయ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. ఐదేళ్ల పసి బాలుడిలోని అమాయకత్వంతో, దైవత్వం ఉట్టిపడే విగ్రహాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఏటా చైత్ర మాసంలోని శుక్ల పక్షం తొమ్మిదో రోజైన శ్రీరామనవమి నాడు సూర్య భగవానుడే స్వయంగా శ్రీరాముడి విగ్రహాన్ని తన కిరణాలతో అభిషేకిస్తాడని, ఆ రోజున సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు ఆలయంలో కొలువైన విగ్రహం నుదిటిపై భానుడి కిరణాలు నేరుగా పడి ప్రకాశిస్తాయని పేర్కొన్నారు. దేశంలోని ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్తల సలహాలు, సూచనల మేరకు విగ్రహం ఎత్తును, దానిని ప్రతిష్ఠించే సింహాసనం ఎత్తును దీనికి అనుగుణంగా డిజైన్ చేసినట్లు వివరించారు. దక్షిణ భారతంలోని ఆలయాల స్ఫూర్తితో ఈ మందిర నిర్మాణం చేపట్టామని వివరించారు. 1947 ఆగస్టు 15 తనకు ఎంత ముఖ్యమో, 2024 జనవరి 22 కూడా అంతే ముఖ్యమని రాయ్ చెప్పారు. 22న దేశవ్యాప్తంగా ఉన్న 5లక్షలకు పైగా దేవాలయాల్లో పూజలు చేసి, ఘనంగా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జనవరి 26 తర్వాతే ఆలయ సందర్శనకు అయోధ్యకు రావాలని భక్తులకు సూచించారు. రామమందిర ప్రతిష్ఠా కార్యక్రమాన్ని జనవరి 22న దేశవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠను ప్రజలందరూ వీక్షించడమే లక్ష్యంగా బూత్ స్థాయిలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, రామమందిర ప్రతిష్ఠను పురస్కరించుకొని అయోధ్య నుంచి రామజ్యోతిని కాశీకి తెచ్చేందుకు వారాణసీకి చెందిన నజీన్ అన్సారీ, నజ్మా పర్వీన్ ముందుకొచ్చారు. ఆ జ్యోతిని చేతబట్టి ఊరూరా తిరుగుతూ శ్రీరాముడు తమ పూర్వీకుడని, ప్రతి భారతీయుడి డీఎన్ఏ ఒక్కటేననే సందేశాన్ని వ్యాప్తి చేయనున్నారు.

నీట్-పీజీ పరీక్షలు జూలై మొదటి వారంలో

» ఈసారి నేషనల్ ఎగ్జిట్ టెస్ట్ ఉండదు

న్యూఢిల్లీ, జనవరి 6: నీట్-పీజీ పరీక్షలు జులై మొదటి వారంలో నిర్వహించే అవకాశం ఉందని శనివారం విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆగస్టు మొదటి వారంలో కౌన్సెలింగ్ జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది నేషనల్ ఎగ్జిట్ టెస్ట్ (నెక్స్) నిర్వహించే అవకాశం లేదని వెల్లడించాయి. పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ (అమెండ్‌మెంట్) రెగ్యులేషన్స్-2018 బదులు పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ రెగ్యులేషన్స్-2023ను ఇటీవల ప్రభుత్వం నోటిఫై చేసింది. దీని ప్రకారం పీజీ కోర్సుల ప్రవేశాల కోసం నెక్స్ విధానం అమల్లోకి వచ్చే వరకు ప్రస్తుతమున్న నీట్-పీజీ పరీక్షలు కొనసాగుతాయి.

16వేల అడుగుల ఎత్తులో ఊడిన విమానం తలుపు

న్యూఢిల్లీ, జనవరి 6: అమెరికా గగనతలంలో పెను ప్రమాదం తప్పింది. సిబ్బందితో కలిసి 177 మందితో 16వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న ఓ విమానం తలుపు హఠాత్తుగా ఊడిపోయింది. దీంతో విమానంలోని వారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, పైలట్లు అప్రమత్తంగా వ్యవహరించి అత్యవసర ల్యాండింగ్ చేయడంతో విమానంలో ఉన్నవారంతా ప్రాణాలతో బయటపడ్డారు. అమెరికాలోని అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 737-9 విమానంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన జరిగింది. ఆరుగురు సిబ్బంది 171 మంది ప్రయాణికులతో పోర్ట్‌ల్యాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ఈ ఘటన జరిగింది. దీంతో విమానాన్ని హుటాహుటిన తిరిగి పోర్ట్‌ల్యాండ్‌కు సురక్షితంగా చేర్చడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో భారత విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ అప్రమత్తం అయ్యింది. తమ వద్ద ఉన్న అన్ని బోయింగ్ 737-8 శ్రేణి విమానాల తలుపులను తనిఖీలు చేయాలని భారత విమానయాన సంస్థలను ఆదేశించింది

టీఎంసీ నాయకుడు షాజహాన్ షేక్‌పై ఈడీ శనివారం లుకౌట్ నోటీస్ జారీ చేసింది. శుక్రవారం ఈడీ అధికారులు షాజహాన్ ఇంట్లో సోదాలు చేయడానికి వెళ్లినప్పుడు అతని మద్దతుదారులు దాడికి పాల్పడ్డారు. దీంతో షాజహాన్ దేశం విడిచి పారిపోతాడని అనుమానాలున్న నేపథ్యంలో లుకౌట్ నోటీస్ జారీ చేసి బీఎస్ఎఫ్‌ను అప్రమత్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యాన శాఖ
ఆసక్తి వ్యక్తీకరణ
22.01.2024 నుండి 30.01.2024 వరకు నిర్వహించబడే శివ గార్డెన్ ఫెస్టివల్‌లో పాల్గొనుట కొరకు GHMC & HMDA పరిధులలోని ఆరుబయ్యదనం మరియు పచ్చికబయళ్ల ఉద్యానవనాల అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నట్టి వ్యక్తులు మరియు సంస్థల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. రిజిస్ట్రేషన్ కొరకు ఆఖరి తేది: 16.01.2024. దర్శించగలరు: gardenfestivalts@gmail.com మరియు: horticulture.tg.nic.in
సం/- డైరెక్టర్ హార్టికల్చర్, సెరికల్చర్
DIPR R.O No. 2416-DP/CL/ADVT/1/2023-24, తేది: 06.01.2024

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ శాఖ
Rc No.484/Trg-7/2022-23, ప్రకటన తేది: 04.01.2024
తెలంగాణ రాష్ట్రం సుమారు 14,881 స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్‌ను నియమిస్తోంది. బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ కొరకు, CRPF/RPF/ఆర్మీ/APSP/TSSP/ ఆర్మ్‌డ్ రిజర్వ్ వగైరా ట్రైనింగ్ సెంటర్లలో ఔట్‌డోర్ ఇన్‌స్ట్రక్టర్లుగా ఇంతకు ముందు పని చేసినట్టి సీనియర్ నుండి ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ పదవీ విరమణ పొందిన అధికారులు మరియు PPs/APPs ర్యాంక్, లా ఆఫీసర్స్, ఇండోర్ ఇన్‌స్ట్రక్టర్స్ మరియు పదవీ విరమణ పొందినటువంటి సివిల్ పోలీస్ అధికారులుగా పని చేయాలనుకునేవారు మరియు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఇండోర్ ఇన్‌స్ట్రక్టర్/గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేయాలని భావిస్తున్నట్టి పదవీ విరమణ పొందిన ఫోరెన్సిక్ సైన్స్ ఆఫీసర్స్ వారి దరఖాస్తులను శ్రీ ఎం.పిచ్చయ్య, DSP/వైస్ ప్రిన్సిపాల్, పిటిసి, అంబర్‌పేట, హైదరాబాద్ (ఫోన్ 8712658518) ఈమెయిల్ : prlptcabpt@gmail.com కు 20.01.2024లోగా పంపవచ్చును.
సం/- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, టిఎస్, హైదరాబాద్ తరఫున
DIPR RO NO: 2409-DP/CL/ADVT/1/2023-24 తేది: 06.01.2024

GHMC
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన, నిర్వహణా పనులు
Nit No.30/EE-7(4B)/CRZ/GHMC/2023-24, పని పేరు: క్ర.సం. 1 నుండి 28 వరకు, అంచనావ్యయం (రూ.లక్షల్లో) రూ.410.11 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ఆఖరి తేది మరియు సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 09.01.2024న సా.4.00 గం.లకు, బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది: 12.01.2024న సా.4.00 గం.లకు, అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం.శ్రీ జి.ఏకాంబరం, EE (FAC), సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, ముస్లిం గ్రౌండ్, దారుల్ ఉలూం కాలనీ, సంతోష్ నగర్, హైదరాబాద్, ఫోన్: 7673951166 తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in ను చూడగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్ నగర్ సర్కిల్ -7, చార్మినార్ జోన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
DIPR Ro No. 9249-PP/CL/ADVT/1/2023-24 తేది:06.01.2024

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ రెండో పెళ్ళి / 62y & 60y & 58y & 56y & 54y & 53y & 51y & 50y & 48y & 47y & 46y & 44y & 43y & 42y & 40y & 39y & 37y & 35y & 33y & 31y & 30y & 28y & 26y & 25y / "మాధవ" (Since 1996) : PH/WA : 9291503949 AJH-3516

★ బ్రాహ్మణ /28y / 5'3" / Inter / Pvt. జాబ్ / అందమైన వధువుకు తగిన జాబ్ / బిజినెస్ / పురోహితం వరుడు కావలెను. ఫోన్ : 9701743336 AJH-13276

★ రెడ్డి /విడో, కుల, మత ఆస్తి ప్రసక్తి లేదు / 29y / Qly : డిగ్రీ / సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం ఒకే) ఫోన్ : 8143011223 AJH-13276

★ రజక /B.Sc. / C. Govt. / టాక్స్ ఆఫీసర్ / ఇన్‌కమ్‌టాక్స్ Dept./ మంచి జీతం / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8897389698 AJH-13277

★ 2వ పెళ్ళి /48y /Govt. ఎంప్లాయి, పిల్లలు లేని ప్రాపర్టీ గల వధువుకు తగిన వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్ : 8340059430 AJH-13277

★ గౌడ / CA / చార్టెడ్ అకౌంటెంట్ / మంచి జీతం / 5'4" ఎత్తు / 24 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7032058965 AJH-13277

★ కులం ప్రసక్తి లేదు / రెడ్డి / రెండవ సంబంధం / H: 5.4, ఎరుపు / బిజినెస్ కలిగిన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9121300377 AJH-13286

★ 60/ రెండవ పెళ్ళి / విడో / ఫెయిర్ / Govt. RTD / పిల్లలు లేరు / సొంత ఇల్లు రెంట్స్ / ప్రాపర్టీ / ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను.(కుల/ఆస్తి ప్రసక్తి లేదు) ఫోన్ : 7995376608 AJH-3516

★ కుల పట్టింపు లేదు / 48y / విడో / ఆంధ్ర / Govt. Teacher (VRS)/ Family Pensioner / Good Salary / 1 Girl Settled / Own House / Rents వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7286976721 AJH-002101

★ యాదవ్స్, విశ్వబ్రాహ్మన్స్, నాయిబ్రాహ్మన్స్ : (Age - 25 To 36) చదువు, (10 To డిగ్రీ) 1st మ్యారేజ్ రెండవ పెళ్లి వధువులకు వరులు కావలెను. సెల్ : 96188 50229 AJL_180077

★ కుల, ఆస్తి ప్రసక్తి లేదు / 58y / విడో / ఆంధ్ర / R.T.D. Employee / Pension / Own Houses / Rents / Good Salary / పిల్లలు – Settled / Agriculture Lands గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9652268405 AJH-002101

★ పద్మశాలి : 1st మ్యారేజ్, 25 సం॥రాలు, B.Tech., సాఫ్ట్‌వేర్, పద్మశాలి. రెండవ పెళ్లి : 32 సం॥రాలు, డిగ్రీ, టైలరింగ్ ఉన్న అమ్మాయిలకు వరులు కావలెను. సెల్ : 96188 50229 AJL_180077

★ కుల పట్టింపు లేదు / విడో / 45y / కడప / Govt. Welfare Officer / Good Salary / Own House / Rents / 20 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్స్ పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8374476725 AJH-002101

★ కుల పట్టింపు లేదు / 50y / విడో / ఆంధ్ర / MBBS Doctor / Good Salary / ఒక పాప సెటిల్డ్ ఇన్ కెనడ / వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7075948409 AJH-002102

★ కుల పట్టింపు లేదు / 42y / విడో / ఆంధ్ర / Govt. Teacher / Good Salary / Own House / పిల్లలు లేరు / చదువు ప్రసక్తి లేదు / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9989350417 AJH-002102

★ కుల ఆస్తి ప్రసక్తి లేదు / విడో /45y / Govt. Employee / Own House / Agriculture Land / పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9676896226 AJH-002102

★ బ్రాహ్మణ / 29y /5'5"/ 1st మ్యారేజ్ / Qua : Degree / Pvt. Job / Good Salary / Own House / 2nd మ్యారేజ్ also OK / పౌరోహితం also OK / వరుడు కావలెను. ఫోన్ : 7207552927 AJH-002102

★ రెడ్డి / రెండో పెళ్ళి / 48y /విడో / వెల్ సెటిల్డ్ / సింగిల్ వధువుకు గవర్నమెంట్ లేదా వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్ : 9381358331 AJH-002103

★ కుల ఆస్తి పట్టింపు లేదు / కమ్మ / 40y / 5'6"/ డైవర్సీ / MBBS డాక్టర్ / ఫెయిర్ / వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ / మంచి స్థిరాస్తులు కలిగిన అందమైన వధువుకు 1,2వ వరుడు కావలెను. వాట్సాప్ : 9160850446 AJH-002035

★ కాపు / 28y / కుల ఆస్తి పట్టింపు లేదు / MBA / ఓన్ షాపింగ్ కాంప్లెక్స్ / 7 ఎకరాల ల్యాండ్ / గల వధువుకు Any Business / Good Job ఉన్న 33 సం.లో పు వరుడు కావలెను. వాట్సాప్ : 9951237637 AJH-002035


★ బలిజ (నాయుడు) : 1st మ్యారేజ్, 26 సం॥రాలు, డిగ్రీ, టైలరింగ్, సొంత ఇల్లు, వ్యవసాయం ఉన్న వధువుకు వరుడు కావలెను. సెల్ : 96188 50229 AJL_180077

★ కుల పట్టింపు లేదు / విడో / 56 Y / గవర్నమెంట్ డాక్టర్ / 1 Lac PM / నో పిల్లన్ / ఓన్ అపార్ట్‌మెంట్ / రెంట్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. సంప్ర. 93819 77436 AJB-851

★ చౌదరి :మొదటి సంబంధం, 27, 5.4, డిగ్రీ, సొంత ఇల్లు. అలాగే 27 సం॥రాలు , సాఫ్ట్‌వేర్, మంచి జీతం, సొంత ఇల్లు ఉన్న వధువులకు వరులు కావలెను. సెల్ : 96188 50229 AJL_180077

★ యాదవ : 31/5.4"/ బి.టెక్ - స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగినికి తగిన వరుడు (గవర్నమెంట్ ఉద్యోగి / బాగా స్థిరపడినవారు) కావలెను. సెల్ : 7997486067 AJT - 10173

వధువు కావలెను



★ హిందూ సూర్యవంశీ / 45y / 5'5' / కుల పట్టింపు లేదు / 1st మ్యాచ్ అందమైన యువకుడికి 40 సం.లోపు 1st మ్యాచ్ వధువు కావలెను. ఓన్ బిల్డింగ్, ఓన్ మెడికల్ షాప్. మంచి ప్రాపర్టీ. వాట్సాప్ : 9491677332. (అర్జెంట్)(నో బ్రోకర్స్) AJH-002035

★ కమ్మ / భార్య లేదు / 53+ గల వరునికి సాంప్రదాయ కుటుంబమునకు చెందిన కమ్మ, రెడ్డి, చౌదరి వధువు కావలెను. HYD మాత్రమే. Only వీడియో కాల్ (Ph: 8686319898) నో బ్రోకర్స్, డైరెక్ట్. AJH-148049

★ దేవాంగ (Caste No Bar) / 40y / 5'5" ఫెయిర్ / M.Tech, MCA, IRPM వరుడికి చదువుకున్నా సాయి దైవ భక్తి గల వధువు కావలెను. (డైరెక్ట్) సంప్ర: 7036361292 AJH-13276

★ రెడ్డి /CNB / 30y / 5'6" / B.Tech / IBM / బిల్డర్ / స్థిరాస్తులు కలిగి, మంచి ఆదాయం గల వరుడికి అందము, స్థిరాస్తి కల వధువు కావలెను. ఫోన్ : 9247217621 AJH-13276

★ 2వ పెళ్ళి / 55y / Govt. ఆఫీసర్ / మంచి జీతం / సెటిల్డ్ వరునికి తగిన బాదర బందీలేని వధువు కావలెను. ఫోన్ : 9701605100 AJH-13277

★ యాదవ / M.Tech / C. Govt. / సైంటిఫిక్ ఆఫీసర్ / NPCIC / మంచి జీతం / 5'7" ఎత్తు / 30 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్ : 9963757612 AJH-13277

★ వడ్డెర / B.Tech / C. Govt. / ఇన్స్‌పెక్టర్ / కస్టమ్స్ Dept. / మంచి జీతం / 5'9" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్ : 9618579861 AJH-13277

★ కమ్మ / 34y / 5'10" / మొదటి పెళ్ళి / B.TECH / గవర్నమెంట్ ఎంప్లాయి వెల్ సెటిల్డ్ అందమైన వరునకు కమ్మ/రెడ్డి వధువు కావలెను. ఫోన్ : 8074119187 AJH-002103

★ కమ్మ / 45y/ రెండవ పెళ్ళి / 5.10 / ఫెయిర్ / MA / గవర్నమెంట్ జాబ్ / మంచి జీతం / ప్రాపర్టీ PLOT & FLAT గల వరునకు రెండవ మ్యారేజ్ వధువు కావలెను. సంప్ర: 9705016311/9985739202 AJH-002103

★ కమ్మ / 39y/5'8"/ M.Pharm. From UK / Working in Hyd. / మంచి జీతం గల వరునికి Any OC వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్. సంప్ర: 9866087170 / 7416468229 AJH-002103

★ డైరెక్ట్ / Caste No Bar / 33y/5'6"/ వెల్ ఎడ్యుకేటెడ్ / ప్రైవేట్ ఎంప్లాయి / మంచి జీతం / Handsome వరుడికి వధువు కావలెను. సంప్ర: 9553182182 AJH-3516

★ పద్మశాలి /కుల పట్టింపు లేదు / 39y/5'7"/ ప్రైవేట్ జాబ్ / మంచి జీతం / సొంత ఇల్లు కిరాయిలు / Hyd / వరుడికి కట్న ప్రసక్తి లేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువు కావలెను. తెలంగాణ వారికి ప్రాధాన్యత. సంప్ర: 9393695961 / 9959936409 AJH-3516

★ వాల్మీకి బోయ / గోత్రం (MANDLA) / PVT JOB / B.Tech / 1st Match / 33/5'6"/2nd Match / 31/5'7"/ స్థిరాస్తులు కలిగిన అందమైన వరులకు వధువు కావలెను. హైదరాబాద్ (నో బ్రోకర్స్). ఫోన్: 7893040033 AJH-002037

★ కాపు : 2nd మ్యారేజ్, 45 సం॥రాలు, ఎత్తు 5.5, సొంత ఇల్లు, ఇంటర్, బిజినెస్, ఉన్న వరుడుకు వధువు కావలెను. నో బ్రోకర్స్. సెల్ : 86392 25148. AJL_155598

★ Kaapu : (Caste No Bar SC, ST, Muslim తప్ప) అతి సంపన్నులు, 31, 5.9, M.Tech, 1 Cr / A, ఆదాయం కలిగిన ఉన్నతమైన Family కి చెందిన అందమైన వరుడికి Any PG Doctor లేదా Any Graduate (M.Tech, MBA, B.Tech, IIT) చదివిన మంచి సాంప్రదాయ కుటుంబం చెందిన అందమైన వధువు కావలెను. NO Brokers Direct : 91334 59739 AJB-181701

★ Age: 58/Govt. Family Pension / Single / కమ్మ వరునికి Govt. Employe (or) Govt.Pension వస్తున్న Widow (or) Diverce అందమైన వధువు కావలెను. No Broker Direct Cell No: 9441789176 AJG-184107

★ HIV పాజిటివ్ ఆరోగ్యంగా ఉన్న 49 సం॥, మంచి ప్రాపర్టీ కలిగిన వ్యక్తికి HIV పాజిటివ్ ఉన్న వధువు కావలెను. సంప్ర॥ 8019431389, 9949424577. AJG-1579

★ వైశ్య (డైవర్సీ): వయస్సు: 56, పిల్లలు లేరు, ఒంటరి, మంచి సంపాదన కలిగిన వరునికి తగిన వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, నో బ్రోకర్స్ డైరెక్ట్, Ph: 7386213167 AJG-186893

★ కుల పట్టింపు లేదు (2వ పెండ్లి), 55సం.లు/ 57 పీఐటీ ఐటీసీ (అంధ్రాలో) వరుడికి 45-50 మధ్య వయస్సు గల పిల్లలు లేని విడో/డైవర్సీ/ ఎంప్లాయీ/ నాన్ఎంప్లాయీ/ బిజినెస్/ బిల్డర్/ ఏ బాదరబందీలేని వధువు అర్జంటుగా కావలెను. నో బ్రోకర్స్ సంప్ర. సెల్ 89852 65986 AJK-158957

కళ్యాణ వేదిక

★ సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8688006130 / 6302543297 AJH-3516

★ Free Registration (బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్ర: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-3516

★ కమ్మ చౌదరి మ్యారేజెస్ / హైరేంజ్ / హై స్టేటస్ / Engineers & Doctors ఇండియా మరియు అబ్రాడ్, లేట్, Ist మరియు IInd. సంప్ర:9100189499 / Mail:amaravatimatri25@gmail.com AJH-3516

★ కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ (స్త్రీలకు ఫ్రీ) సంప్ర:7702526428 AJH-3516

★ కాపు, బలిజ, మున్నూరు కాపు / తూర్పు కాపు / డాక్టర్స్, ఇంజనీర్స్, హై ప్రొఫైల్స్ 1st & 2nd మ్యాచెస్, 23 Yrs Exp. Ph: 9346344474. www.sripriyadarshinimatrimony.com AJH-13277

★ కేవలం కమ్మ వారికి మాత్రమే దేశ, విదేశ, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్ & హై రిచ్ 1వ, 2వ, లేటు వధువు, వరుల కోసం సంప్ర. గడ్డిపాటి ప్రభాకర్ రావ్, BE, వాట్సాప్: 7893841849 AJH-13277

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు ఫోన్: 9182731506/9705588313 AJH-002101

★ "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో TM Estd: 1995 గౌడ, ఈడిగ, శెట్టిబలిజ 1st/2nd దేశ / విదేశీ సంబంధాలకై సం.లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. Late S.శారదగౌడ్, వ్యవస్థాపకురాలు. ఎస్.రాములుగౌడ్, ఫోన్ : 8790690309 AJH-002035

★ వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-01-24 వ తేది ఉ. 9 గం.లకు 64 వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం.లకు 19వ పునర్వివాహ పరిచయ వేదిక విజయవాడ K.B.N కాలేజిలో జరుగును. వివరములకు 99895 00130 AJB-1272

★ అన్ని కులముల వారికి మంచి నమ్మకమైన వివాహ సంబంధములు చూడబడును. సంప్ర॥ శ్రీవేద మ్యారేజ్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెంబర్ : 9676036234 AJG-1580

ధాత్రి జగద్ధాత్రి మ్యారేజి బ్యూరో
(అన్ని కులముల వారికి)
Head Office : Vijayawada, Contact : 96422 15777
B.O : HYD : 96429 57888

వధువు కావలెను

రెడ్డి : 31, 6, MCH (Surgical Oncology) 30Cr ★ 32, 5.10, MCH (Neuro Surgeon) 20Cr ★ 33, 5.11, DM (Cardio) 20Cr ★ 96422 15777

కాపు : 33, 5.11, DM (Cardiology) 25Cr ★ 32, 5.11, DM (Nephrology) CMC, 10Cr ★ 31, 5.10, DM (Neurology) 20Cr ★ 96429 57888

పద్మనాయక్ వెలమ : 33, 5.10, DM (Cardiology) 50Cr ★ 33, 6, DM (Gastro) 30Cr ★ 34, 5.11, DM (Cardiology) 30Cr ★ 96422 15777

కమ్మ : 33, 5.11, MCH (Neuro Surgeon) 50Cr ★ 31, 5.8, MS (GS) 20Cr ★ 32, 5.11, MS (GS) 15Cr ★ 96429 57888

కమ్మ : 32, 6, DM (Cardiology) 40Cr ★ 34, 5.11, DM (Cardiology) 30Cr ★ 31, 5.11, DM (Nephrology) CMC, 30Cr ★ 96422 15777

కాపు : 30, 5.8, MD (GM) 10Cr ★ 30, 5.10, MD (GM) 15Cr ★ 30, 5.10 MD (Radiology) 25Cr ★ 96429 57888

కొప్పుల వెలమ : 33, 5.8, MD (Internal Medicine) 300K$, 15Cr ★ 32, 5.11, MD (Internal Medicine) 350K$, 10Cr ★ 34, 5.9, MD (Internal medicine) 300K$, 15Cr ★ 96422 15777

కాపు : 32, 5.9, M.Tech, 1Cr/A, 200Cr ★ 33, 5.10, M.Tech, 25L/A, 10Cr ★ 32, 5.11, M.Tech, 20L/A, 10Cr ★ 96429 57888

కాపు : 29, 5.10, B.Tech, 18L/A, 10Cr ★ 32, 5.8, b.Tech, 18L/A, 15Cr ★ 32, 5.10, B.Tech, 25L/A, 20Cr ★ 96422 15777

పద్మశాలి : 30, 5.9, B.Tech (MBA) 20L/A, 10Cr ★ 31, 5.11, B.Tech (MBA) 30L/A, 5Cr ★ 32, 5.9, B.Tech (MBA) 18L/A, 10Cr ★ 96429 57888

కమ్మ : Divorce : 30, 5.11, IIT (KGP) MBA (IIM) COZ, 60L/A, 25Cr ★ 33, 5.10, IIT (Kanpoor) MBA (IIM) CAL, 1Cr/A, 50Cr ★ 96422 15777

వరుడు కావలెను

కాపు : 28, 5.6, MS (OBG) 50Cr ★ 28, 5.6, MS (OBG) 20Cr ★ 30, 5.2, MD (Pulmonology) 10Cr ★ 96422 15777

కాపు : 33, 5.2, MS (GS) 15Cr ★ 34, 5.3, MS (OBG) 15Cr ★ 30, 5.4, MS (OBG) 10Cr ★ 96429 57888

కాపు : 31, 5.4, MS (GS) 10Cr ★ 29, 5.5, MD (Emergency Medicine) 15Cr ★ 31, 5.7, MS (OBG) 10Cr ★ 96422 15777

కాపు : 29, 5.5, MD (Pediatrics) 12Cr ★ 30, 5.4, MD (Pediatrics) 15Cr ★ 30, 5.4, MD (Pediatrics) 10Cr ★ 96429 57888

రెడ్డి : 31, 5.7, MS (OBG) 18L/A, 10Cr ★ 32, 5.7, MS (ENT) 30Cr ★ 33, 5.6, MS (ENT) 25Cr ★ 96422 15777

విశ్వబ్రాహ్మణ : 30, 5.2, MD (Pediatrics) 15L/A, 10Cr ★ 27, 5.6, MS (OBG), 2Cr ★ 30, 5.5, MS (OBG) 10Cr ★ 96429 57888

దేవాంగ : 28, 5.2, MD (GM) 15Cr ★ 31, 5.2, MS (OBG) 10Cr ★ 32, 5.6, MD (Radiology) 10Cr ★ 96422 15777

మున్నూరు కాపు : 27, 5.5, NIT (Warangal) IES, 20L/A, 20Cr ★ 29, 5.6, Bits Pilani, 25L/A, 10Cr ★ 30, 5.5, IIT (Chennai) 30L/A, 10Cr ★ 96429 57888

పద్మనాయక్ వెలమ : 30, 5.7, MS, 180K$, 20Cr ★ 32, 5.5, MS, 150K$, 10Cr ★ 31, 5.4, MS, 120K$, 10Cr ★ 96422 15777

పద్మశాలి : 28, 5.7, B.Tech (MBA) 19L/A, 5Cr ★ 29, 5.4, B.Tech (MBA) 16L/A, 7Cr ★ 30, 5.3, B.Tech (MBA) 12L/A, 5Cr ★ 96429 57888

కమ్మ : 28, 5.5, IIT (Gowhathi) 40L/A, 20Cr ★ 30, 5.4, IIT (Khanpoor) 50L/A, 15Cr ★ 31, 5.6, IIT (Rurki) 30L/A, 15Cr ★ 96422 15777

కమ్మ : Divorce : 33, 5.6, MS (OBG) 36L/A, 20Cr ★ 34, 5.4, MS (OBG) 40L/A, 15Cr ★ 33, 5.7, MD (GM) 40L/A, 25Cr ★ 96429 57888

స్నేహ మ్యారేజ్ బ్యూరో (కమ్మవారికి మాత్రమే)
H.O: #11-160, గద్దం రత్తయ్యవీధి, Near Time హాస్పిటల్, అశోక్‌నగర్, VJA-7: VJA - 99481 29111, VSP - 99481 29222, KMM- 91339 94567, HYD- 879049 9799, RJY-95420 16659. www.snehamarriage.com.

వధువు కావలెను

కమ్మ : 30, 6, MCH, (Surgical Oncology), 100Cr ★ 30, 5.11, MCH (Surgical Oncology), 150Cr ★ 30, 5.10, MCH (Neurology) 100Cr ★ 95420 16659

కమ్మ : 31, 6, DM (Cardiology) 75Cr ★ 32 5.11, DM (Nephrology) CMC, 50Cr ★ 31, 5.10, DM (Neurology) 50Cr ★ 99510 32647

కమ్మ : 32, 5.11, MCH (Plastic Surgeon), 60Cr ★ 32, 5.9, DM (Cardiology) 50Cr ★ 33, 5.10, DM (Cardio) 60Cr ★ 99481 29111

కమ్మ : 28, 5.11, DM (GM), 30Cr ★ 29, 5.10, MD (GM), 25 Cr ★ 31, 5.11, MS (Orhto) 30Cr ★ 99481 29222

కమ్మ : 28, 5.8, MS (Ortho), 100Cr ★ 31, 6, MS (Ortho), 50Cr ★ 29, 5.11, MS (General Surgeon), 70Cr ★ 98487 54267

కమ్మ : 30, 6.1, MS (Harword), 300K$, 400Cr ★ 30, 6, MS (Phd), Stand ford, 280K$, 200Cr ★ 30, 5.11, MS (Harword), 350K$, 100Cr ★ 99481 29222

కమ్మ : 30, 6, MS, 180K$, 30Cr ★ 30, 5.11, MS, 150K$, 40Cr ★ 30, 5.9, MS, 145K$, 20Cr ★ 89782 17967

కమ్మ : US, Citizen's : 32, 6, MD (Internal Medicine) 350K$, 150Cr ★ 34, 5.11, DM (Neaurology), 400K$, 30Cr ★ 34, 5.10, DM (Cardiology), 400K$, 50Cr ★ 98488 97778

కమ్మ : 32, 6, IIT (KGP), MBA (IIM) AHM, 1 Cr / A, 50Cr ★ 33, 5.11, IIT (KGP), MBA (IIM) CAL, 70 L/A, 30Cr ★ 33, 5.11, IIT (Gowhathi), MBA (IIM) KOZ, 60 L/A, 30Cr ★ 96666 58789

కమ్మ : 30, 6, B.Tech, (MBA), 45 L/A, 100Cr ★ 31, 5.10, B.Tech, (MBA), 50 L/A, 20Cr ★ 31, 5.10, B.Tech, (MBA) 28 L/A, 30Cr ★ 95420 16659

కమ్మ : Diverce : 34, 5.11, DM (Cardio) 50 L/A, 200Cr ★ 34, 6, MCH (Surgical Oncology) 60 L/A, 150 Cr ★ 34, 5.10, MCH (Neuro Surgeon) 50L/A, 60Cr ★ 99481 29111

వరుడు కావలెను

కమ్మ : 28, 5.6, MS (OBG) IVF, 100Cr ★ 28, 5.5, MS (OBG), 50Cr ★ 27, 5.7, MS (OBG), 30Cr ★ 96666 58789

కమ్మ : 32, 5.6, DM (Cardio), 50Cr ★ 31, 5.8, DM (Neurology), 50Cr ★ 33, 5.6, DM (Nephrology) CMC, 50Cr ★ 98488 97778

కమ్మ : 30, 5.4, MD (Dermotology), 100Cr ★ 31, 5.5, MD (Dermotology), 50Cr ★ 31, 5.7, MD (Dermotology) 30Cr ★ 89782 17967

కమ్మ : 27, 5.6, MD (GM), 100Cr ★ 27, 5.5, MD (GM), 40Cr ★ 26, 5.4, MD (GM), 25 Cr ★ 83745 39819

కమ్మ : 31, 5.6, MCH (Vascular Surgeon) CMC, 50Cr ★ 33, 5.4, MCH (Vascular Surgeon) CMC, 50Cr ★ 31, 5.8, MS (GS) 50Cr ★ 99481 29222

కమ్మ : US - Citizne's : 28, 5.6, MD (Intarnal Medicine) 50Cr ★ 29, 5.5, MD (Intarnal Medicine) 70Cr ★ 30, 5.7, MD (Internal Medicine) 30 Cr ★ 98487 54267

కమ్మ : 30, 5.6, MDS, 40Cr ★ 31, 5.5, MDS, 50Cr ★ 31, 5.7, MDS, 50Cr ★ 29, 5.5, MDS, 15 Cr ★ 99481 29111

కమ్మ : 28, 5.6, MS (Harword), 280K$, 40Cr ★ 28, 5.5, MS (Standord) 250K$, 30Cr ★ 29, 5.4, MS (Stand Ford) 325 K$, 50Cr ★ 99510 32647

కమ్మ : 26, 5.5, MS, 150K$, 50Cr ★ 27, 5.6, MS, 140K$, 20Cr, ★ 29, 5.5, MS, 115K$, 15 Cr ★ 95420 16659

కమ్మ : 30, 5.7, IIT (KGP), MBA (IIM) CAL, 70 L/A, 25 Cr ★ 31, 5.6, IIT (Gowhathi), MBA (IIM) KOZ, 50 L/A, 20Cr ★ 31, 5.6, IIT (Chenai) 45 L/A, 15 Cr ★ 96666 58789

కమ్మ : Diverce :- 31, 5.6, MD (Radiology), 30L/A, 60Cr ★ 34, 5.4, MS (OBG) IVF, 60 L/A, 25 Cr ★ 34, 5.3, MD (GM), 50 L/A, 30Cr ★ 99481 29222

కమ్మ : Diverce :- 29, 5.5, B.Tech, 28 L/A, 10Cr ★ 28, 5.7, B.Tech, 24 L/A, 5 Cr ★ 27, 5.8, B.Tech, 20 L/A, 5Cr ★ 99481 29222

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9703618806, 9985921386

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆర్కే RK



కొత్తపలుకు

'కారు'కు దారేది?

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు రాష్ట్రాలలో రాజకీయ సమీకరణాలు ఎలా ఉండబోతున్నాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా చిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ముందుగా తెలంగాణ విషయం చర్చిద్దాం! తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి అధికారంలో కొనసాగిన భారత రాష్ట్ర సమితి తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయి ప్రతిపక్షంలో కూర్చుంది. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి రావడం ఒక రకంగా ఆ పార్టీకి కొత్త అని చెప్పవచ్చు. తెలంగాణ ఉద్యమ సమయంలో వివిధ వర్గాల నుంచి, ముఖ్యంగా తెలంగాణకు చెందిన అధికారులు, ఉద్యోగులు, ఇతరుల నుంచి అందిన సహకారంతో భారత రాష్ట్ర సమితి పరోక్షంగా అధికారం చెలాయించిందని చెప్పవచ్చు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులలో లోక్‌సభకు ఎన్నికలు జరగనుండడంతో బీఆర్‌ఎస్ ఇరకాటంలో పడింది. అసెంబ్లీ


> అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. లోక్‌సభ ఎన్నికల నాటికి గ్రేటర్ వాసులలో ఫీల్ గుడ్ భావన కల్పించాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై ఉంది. అదే సమయంలో రాజకీయంగా సుస్థిరత సాధించవలసి ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ మళ్లీ అధికారంలోకి వస్తారన్న అభిప్రాయం బలంగా ఉన్నందున లోక్‌సభ ఎన్నికల తర్వాత రేవంత్ ప్రభుత్వానికి కేంద్ర సహకారం ఏ మేరకు ఉంటుందో తెలియదు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు భిన్నంగా రేవంత్ రెడ్డి కేంద్రంతో సఖ్యతగా ఉండే ప్రయత్నం మొదలుపెట్టారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలుసుకొని రాష్ట్రానికి సహాయ సహకారాలను అర్థించారు. అయితే, కాంగ్రెస్ పొడ గిట్టని నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుదురుగా ఉండనిస్తారో లేదో తెలియదు.

ఎన్నికల్లో ఓడిపోయి నెలలు గడవకముందే ఈ ఎన్నికలు రావడం, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఈ రెండు పార్టీలను ఢీకొని నిలదొక్కుకోవడం బీఆర్‌ఎస్‌కు సంకటంగా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపలేని పరిస్థితి ఎదురైతే ఆ తర్వాత పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి బీఆర్‌ఎస్ తరఫున గెలిచిన ఎంఎల్‌ఏలలో ఎంతమంది మిగులుతారో తెలియదు. అనూహ్య ఓటమితో కుంగిపోయిన నేతలు లోక్‌సభకు పోటీ చేయడానికి సిద్ధపడతారా? వంటి ప్రశ్నలు కూడా బీఆర్‌ఎస్ నాయకులను వేధిస్తున్నాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితిని మింగేయడం ద్వారా తెలంగాణలో ప్రతిపక్షపాత్ర పోషించాలని భారతీయ జనతా పార్టీ అభిలషిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీని కాపాడుకోవడం ఎలా అన్న అంశంపై బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు పలు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నారు. ఇందులో ముఖ్యమైనది లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడం! ఈ ప్రతిపాదనను మాజీమంత్రి, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెరపైకి తెచ్చారు. బీజేపీతో పొత్తు అనివార్యతను పార్టీ పెద్దల వద్ద ప్రస్తావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఈ ఆలోచనలను వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణలోని పలు నియోజకవర్గాలలో ముస్లింలు గణనీయంగా ఉన్నందున బీజేపీతో చేతులు కలిపి వారిని శాశ్వతంగా దూరం చేసుకోవడం సరైంది కాదని కేసీఆర్ అభిప్రాయపడుతున్నారు. అధికారంలో ఉన్నంత వరకు మజ్లిస్ పార్టీతో మంచి దోస్తానా ఉండేది. ఇప్పుడు బీజేపీ వైపు చూస్తే మజ్లిస్ పార్టీ కూడా దూరమవుతుందని, దాని ప్రభావంతో ముస్లింలు పార్టీకి దూరమవుతారని కేసీఆర్ అభిప్రాయపడుతున్నారు. అయితే కేటీఆర్ ఆలోచనలు మరో విధంగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులలో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీని ఎదుర్కొని నిలదొక్కుకుంటూ పార్టీని బతికించుకోవడం కష్టమని కేటీఆర్ అభిప్రాయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తే దాని ప్రభావం పార్టీ మనుగడపై పడుతుందని, అదే జరిగితే పార్టీ నుంచి వలసలను నిరోధించలేమని కేటీఆర్ అభిప్రాయపడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గండాన్ని ఎదుర్కోవడం ఇప్పుడు తమ ముందున్న అతి పెద్ద సవాలనీ, ఈ కారణంగా తమ ఆలోచనలన్నీ ఆ దిశగానే సాగుతున్నాయని పార్టీ ముఖ్యుడొకరు చెప్పారు. నిజానికి బీజేపీతో పొత్తు పెట్టుకోవాలనుకోవడం ఇష్టపడి చేస్తున్న ఆలోచన కాదనీ, పార్టీ మనుగడ కోసం విధిలేని పరిస్థితులలో ఆ దిశగా ఆలోచిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.

ఇందులో వాస్తవం లేకపోలేదు. అంతులేని అధికారాన్ని చలాయించిన కేసీఆర్‌కు ప్రతిపక్ష రాజకీయాలు చేయడం అంత ఈజీ కాదు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు ఉన్నంత ఓర్పు, నేర్పు కూడా కేసీఆర్‌కు లేవు. గతంలోనూ, ఇప్పుడూ పదిహేను సంవత్సరాల పాటు ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చినప్పటికీ అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నిలబెట్టుకోగలిగారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఫాంహౌస్‌కు వెళ్లిపోయి, అక్కడ కాలు జారి పడి ఆస్పత్రిలో చేరి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న కేసీఆర్‌కు ఇప్పుడు పార్టీని నిలబెట్టుకోవడం కత్తి మీద సామే అవుతుంది. శాసనసభ సమావేశాలలో పాల్గొని... నిన్నటి వరకు తాను కూర్చున్న స్థానంలో తనకు ఏ మాత్రం గిట్టని రేవంత్ రెడ్డి కూర్చోడాన్ని చూడలేకనే తుంటి విరిగిందన్న నాటకాన్ని కేసీఆర్ రక్తి కట్టించారన్న ప్రచారం కూడా ఉంది. ఇందులో కొంత నిజం కూడా ఉంది. ఏది ఏమైనా బీఆర్‌ఎస్ నాయకులకు భవిష్యత్తు అగమ్య గోచరంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా బీజేపీతో పొత్తు పెట్టుకుంటే... అని ఆలోచన చేస్తున్నారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ద్వారా ఈ పొత్తు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. నిజానికి తెలంగాణలో భారత రాష్ట్ర సమితితో పొత్తు పెట్టుకోవడం బీజేపీకి కూడా ఇష్టం లేదని చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ లేచి నిలబడలేదు. ఈ పరిస్థితులలో ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని మళ్లీ జీవం పోసే బదులు... తెలంగాణ రాజకీయ రంగస్థలం నుంచి మాయమయ్యే పరిస్థితి బీఆర్‌ఎస్‌కు కల్పించగలిగితే తాము ప్రతిపక్షంగా నిలబడతామని కమలనాథులు ఆలోచిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కూడా బీఆర్‌ఎస్‌తో పొత్తుకు సుముఖంగా లేరు. అయితే, పొత్తు ప్రతిపాదన భారత రాష్ట్ర సమితి వైపు నుంచే వచ్చింది కనుక బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రస్తుతానికి తుది నిర్ణయం తీసుకోలేదు.

బీఆర్‌ఎస్ దారెటు...

బీజేపీతో పొత్తు అనేది బీఆర్‌ఎస్‌కు ఆత్మహత్యాసదృశం అవుతుందా? లేక బతికి బట్టకట్టడానికి ఉపయోగపడుతుందా? అంటే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. కేంద్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే ఏం చేయాలనుకుంటున్నారో కూడా చెప్పుకొన్నారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన వారిని ఆకర్షించడానికి డబ్బు పంచిపెట్టారు. ఢిల్లీలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. కేటీఆర్, హరీశ్ రావు వంటివారు మాత్రం అప్పుడు కూడా బీఆర్‌ఎస్ ఏర్పాటును, జాతీయ రాజకీయాల ఆలోచనను వ్యతిరేకించారు. అయితే కేసీఆర్‌ను ఎదిరించే సాహసం చేయలేక అప్పట్లో వారు కూడా వంత పాడారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. తెలంగాణ ప్రజల తిరస్కరణకు గురైన కేసీఆర్ ఇకపై జాతీయ రాజకీయాల గురించి ఆలోచించే సాహసం చేయకపోవచ్చు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీ నాయకుడు జాతీయ రాజకీయాలు అంటూ ఎగిరిపడితే ఏమవుతుందో నేను అప్పుడే చెప్పాను. తొమ్మిదిన్నరేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఇకపై కొత్తగా అందుకోబోయే పదవి కూడా ఏదీ లేదు. యూపీఏ హయాంలో ఆయన కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ నుంచి కేసీఆర్ పోటీ చేస్తారని కూడా తెలుస్తోంది. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురుపడటం కేసీఆర్‌కు ఏ మాత్రం ఇష్టం లేదట! అందుకే మెదక్ నుంచి లోక్‌సభకు పోటీచేసే ఆలోచన చేస్తున్నట్టు చెబుతున్నారు. మరోవైపు కేసీఆర్‌కు వయసు మీద పడుతోంది. పార్టీని ఎంతో కాలం ఆయన నడపలేరు. ఈ కారణంగా బీఆర్‌ఎస్‌ను నిలబెట్టుకోవలసిన బాధ్యత కేటీఆర్‌పై పడింది. అందుకే ఆయన ప్రస్తుతం పార్టీ పైనే దృష్టి కేంద్రీకరించారు. సమీక్షలు నిర్వహిస్తున్నారు. తనకు సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్నందున పార్టీని నిలబెట్టుకోవాల్సిన అవసరం కేటీఆర్‌కే ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగానే బీజేపీతో పొత్తుకోసం ఆయన పట్టుపడుతున్నారు. కేసీఆర్ అభిప్రాయపడుతున్నట్టుగా బీజేపీతో పొత్తు దీర్ఘకాలంలో బీఆర్‌ఎస్‌కు నష్టం చేసే అవకాశం లేకపోలేదు. పార్టీని బతికించుకోవాలంటే లాభనష్టాలతో నిమిత్తం లేకుండా ప్రస్తుతానికి బీజేపీతో చేతులు కలపడం అనివార్యం అన్న కేటీఆర్ అండ్ కో వాదనలోనూ హేతుబద్ధత లేకపోలేదు. అయితే బీజేపీ పెద్దలు ఈ పొత్తు ప్రతిపాదనను స్వాగతిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.



> తొమ్మిదిన్నరేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఇకపై కొత్తగా అందుకోబోయే పదవి కూడా ఏదీ లేదు. యూపీఏ హయాంలో ఆయన కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ నుంచి కేసీఆర్ పోటీ చేస్తారని కూడా తెలుస్తోంది. మరోవైపు ఆయనకు వయసు మీద పడుతోంది. పార్టీని ఎంతో కాలం ఆయన నడపలేరు. ఈ కారణంగా బీఆర్‌ఎస్‌ను నిలబెట్టుకోవలసిన బాధ్యత కేటీఆర్‌పై పడింది. అందుకే ఆయన ప్రస్తుతం పార్టీ పైనే దృష్టి కేంద్రీకరించారు. సమీక్షలు నిర్వహిస్తున్నారు. తనకు సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్నందున పార్టీని నిలబెట్టుకోవాల్సిన అవసరం కేటీఆర్‌కే ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగానే బీజేపీతో పొత్తుకోసం ఆయన పట్టుపడుతున్నారు. కేసీఆర్ అభిప్రాయపడుతున్నట్టుగా బీజేపీతో పొత్తు దీర్ఘకాలంలో బీఆర్‌ఎస్‌కు నష్టం చేసే అవకాశం లేకపోలేదు. పార్టీని బతికించుకోవాలంటే లాభనష్టాలతో నిమిత్తం లేకుండా ప్రస్తుతానికి బీజేపీతో చేతులు కలపడం అనివార్యం అన్న కేటీఆర్ అండ్ కో వాదనలోనూ హేతుబద్ధత లేకపోలేదు. అయితే బీజేపీ పెద్దలు ఈ పొత్తు ప్రతిపాదనను స్వాగతిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

ఏపీలో చిత్రం ఇలా...

తెలంగాణ రాజకీయం ఇలా ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా భారతీయ జనతా పార్టీని కాదనలేని పరిస్థితిలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ ఉంది. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ మంచి ఊపుమీదుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉంది. మరోవైపు జగన్ సోదరి షర్మిల కాంగ్రెస్‌లో చేరిపోయి పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్నారు. వైసీపీలో జగన్ తిరస్కరిస్తున్న పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధపడుతున్నారు. ఫలితంగా వైసీపీ ఓటు బ్యాంకుకు ఎంతో కొంత గండిపడుతుంది. ఇవన్నీ తెలుగుదేశం పార్టీకి కలసివచ్చే అంశాలే అయినా ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ పెద్దలు భావిస్తే నిరాకరించే పరిస్థితిలో టీడీపీ అధినేత చంద్రబాబు లేరు. దీంతో ఇటు తెలంగాణలో భారత రాష్ట్ర సమితికి, అటు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీతో కలవాల్సి రావడం బలవంతపు బ్రాహ్మణార్థంగా మారింది. బీజేపీతో చేతులు కలపడం వల్ల తెలంగాణలో భారత రాష్ట్ర సమితికి కొంత నష్టం, కొంత లాభం ఉంటుంది కానీ... ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం తెలుగుదేశం పార్టీకి నష్టమే ఉంటుంది. అయితే జగన్ అధికార దుర్వినియోగాన్ని ఎదుర్కొని ఎన్నికలు సజావుగా జరిగి ప్రజాభిప్రాయం ప్రతిబింబించాలంటే బీజేపీ సహకారం తెలుగుదేశం పార్టీకి అవసరం. అయితే, అదే సమయంలో బీజేపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. రాయలసీమలో ముస్లిం మైనారిటీలు అధికంగా ఉన్నారు. ఈ కారణంగా రాయలసీమకు చెందిన తెలుగుదేశం నాయకులు బీజేపీతో పొత్తు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే, ఇది వరకే పొత్తు ప్రకటన చేసిన జనసేనాని పవన్ కల్యాణ్ కూడా బీజేపీ విషయంలో సానుకూలంగా ఉన్నారు. దీంతో తెలుగుదేశం నాయకత్వం ఎటూ తేల్చుకోలేని స్థితిలో ఉంది. బీజేపీతో చేతులు కలిపితే జగన్‌కు మేలు చేసినట్టే అన్న అభిప్రాయం ఉన్నందున మొత్తం పరిస్థితిని బీజేపీ పెద్దలకు వివరించి పొత్తు కోసం ఒత్తిడి తేవొద్దని, ఎన్నికల అనంతరం ఎన్డీయేలో చేరతామని నచ్చజెప్పడానికి తెలుగుదేశం, జనసేన తరఫున ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణలో బీజేపీకి చెప్పుకోదగిన బలం ఉంది కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీకి ఏ మాత్రం బలం లేకపోగా ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకుంది. అయినా బీఆర్‌ఎస్, తెలుగుదేశం పార్టీలకు బీజేపీని కాదనుకోలేని అనివార్యత ఏర్పడిందంటే... ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండటమే కారణం. రాజకీయాలలో అవసరం కోసం పొత్తు పెట్టుకుంటారు. ఇప్పుడు మొదటిసారిగా తెలుగునాట ఇష్టం లేకపోయినా బీజేపీతో చేతులు కలపాల్సిన పరిస్థితి ఏర్పడటం సరికొత్త పరిణామం. రాజకీయాలలో కూడా బలవంతపు బ్రాహ్మణార్థం ఉంటుందని ఇప్పుడే తెలుస్తోంది.

ఈ విషయం అలా ఉంచితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రెండు రోజుల క్రితం హైదరాబాద్ వచ్చి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరువురూ రాజకీయాలు చర్చించుకున్నారని, జగన్‌కు కేసీఆర్ కొన్ని సలహాలు ఇచ్చారని వార్తలు వచ్చాయి. అదే నిజమైతే తన ఓటమికి కారణం తెలుసుకోలేకపోయిన కేసీఆర్ మరొకరికి సలహాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. నిజానికి కేసీఆర్‌ను పరామర్శించడానికి జగన్ రావడం పలువురు బీఆర్‌ఎస్ ముఖ్యులకు ఇష్టం లేదు. జగన్ వల్లే మెజారిటీ సీమాంధ్రులు తమ పార్టీకి దూరమయ్యారని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు మళ్లీ జగన్‌తో రాజకీయాలు చర్చించడం సీమాంధ్రులను శాశ్వతంగా దూరం చేసుకోవడమే అవుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

> ఉమ్మడి రాష్ట్రంలో జలగం వెంగళరావు, చెన్నారెడ్డి, ఎన్టీ రామారావు, చంద్రబాబు, రాజశేఖర రెడ్డి వంటివారు ముఖ్యమంత్రులుగా తమదైన ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కూడా బలమైన ముద్ర వేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి తనదైన ముద్ర వేయగలిగితేనే ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంటుంది.

నెలదాటిన పాలన...

ఈ విషయం అలా ఉంచితే తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెలరోజులైంది. ఒక ముఖ్యమంత్రి వ్యవహార శైలి గురించి తెలుసుకోవడానికిగానీ, ప్రభుత్వం ఎలా ఉండబోతున్నదన్న దానిపై అభిప్రాయానికి రావడానికిగానీ ఈ నెల రోజులు సరిపోవు. అయితే రేవంత్ రెడ్డిపై పలువురిలో భిన్నాభిప్రాయాలు ఉండేవి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన వ్యవహార శైలిని గమనించిన వారు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేవారు. నిజానికి చాలా మందికి రేవంత్ రెడ్డి గురించి సరైన అవగాహన లేదు. చాలా మంది ఆయనను తేలికగా తీసుకున్నారు. రేవంత్ రెడ్డిలో లోతైన మనిషి ఉన్నాడని, నిర్దిష్టమైన ప్రణాళికతోనే ఆయన అడుగులు వేస్తారని అతి కొద్ది మందికి మాత్రమే తెలుసు. నెల రోజులుగా ముఖ్యమంత్రిగా రేవంత్ వ్యవహార శైలిని గమనిస్తున్న వారు ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు. రేవంత్ రెడ్డిపై మా అభిప్రాయం సరైంది కాదని ఈ నెల రోజుల్లో తెలుసుకున్నామని ఇప్పుడు వారంతా వ్యాఖ్యానిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాలలో తొందరపాటు నిర్ణయాలు ప్రకటించడం మినహా మిగతా విషయాలలో ఆయన పరిణతి ప్రదర్శిస్తున్నారు. అధికారుల నియామకాల నుంచి ప్రభుత్వపరంగా సమీక్షల వరకు... రేవంత్ రెడ్డి అనుభవం ఉన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. నెల రోజులుగా ఆయన పనితీరును గమనించాక రేవంత్ రెడ్డిలో ఒక చంద్రబాబు, ఒక రాజశేఖర రెడ్డి ఉన్నారని చెప్పవచ్చు. చంద్రబాబు వలె కష్టపడుతున్నారు, రాజశేఖర రెడ్డిలా కలుపుగోలుగా ఉంటున్నారు. ప్రస్తుతానికి ఆయన ప్రభుత్వాన్ని సాఫీగా నడపగలుగుతున్నప్పటికీ ఇకపై అసలైన సవాళ్లు ఎదురు కానున్నాయి. బొటాబొటి మెజారిటీతో అధికారంలోకి వచ్చినందున రేవంత్ ప్రభుత్వానికి ఇంకా సుస్థిరత ఏర్పడలేదు. లోక్‌సభ ఎన్నికల గండం దాటితేగానీ ఆయన రాజకీయంగా కుదురుకోలేని పరిస్థితి! లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను సాధించలేని పక్షంలో రేవంత్ రెడ్డి ఇబ్బందుల్లో పడతారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సీనియర్లు ఇప్పటికీ ఆయనను ముఖ్యమంత్రిగా మనస్ఫూర్తిగా అంగీకరించలేకపోతున్నారు. రేవంత్ కింద పనిచేయడానికి ఒకరిద్దరు ఇప్పటికీ మానసికంగా సిద్ధపడలేకపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరవలసిందిగా ఒకరిద్దరు మాజీ ఎంపీల వద్ద కొందరు ప్రతిపాదించగా, రేవంత్ దగ్గర పనిచేయాలా? అని చులకనగా వ్యాఖ్యానించారు. అయితే ఇప్పుడు అదే రేవంత్ రెడ్డి అందరికీ తెలిసిన రేవంత్ రెడ్డిలా కాకుండా అందరినీ కలుపుకొనిపోయే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమైన సమావేశాలకు సీనియర్ మంత్రులను ఆహ్వానిస్తున్నారు. పార్టీలో, ప్రభుత్వంలో విభేదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 'ఫార్మాసిటీ రద్దు చేస్తాం' వంటి ఒకటీ రెండు తొందరపాటు ప్రకటనలు మినహా మిగతా వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నెల రోజులలో రేవంత్ రెడ్డి మంచి మార్కులే సాధించారు. ఆయనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన వారు కూడా ఇప్పుడు తమ అభిప్రాయం మార్చుకుంటున్నారు. అయితే భవిష్యత్తులో కూడా ఆయన పాలన ఇలాగే సాఫీగా సాగుతుందని చెప్పలేం. లోక్‌సభ ఎన్నికలే కాదు– ఆరు గ్యారంటీల అమలు వంటివి రేవంత్ సామర్థ్యానికి పరీక్షగా ఉండబోతున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఖజానా ఖాళీ చేశారని ముఖ్యమంత్రి ఇది వరకే ప్రకటించారు. అయితే, ప్రజలు ప్రభుత్వ ఆర్థిక కష్టాలను పట్టించుకోరు. ఎన్నికల హామీలను అమలు చేయకపోతే ఎదురు తిరుగుతారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయారు. లోక్‌సభ ఎన్నికల నాటికి గ్రేటర్ వాసులలో ఫీల్ గుడ్ భావన కల్పించాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై ఉంది. అదే సమయంలో రాజకీయంగా సుస్థిరత సాధించవలసి ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ మళ్లీ అధికారంలోకి వస్తారన్న అభిప్రాయం బలంగా ఉన్నందున లోక్‌సభ ఎన్నికల తర్వాత రేవంత్ ప్రభుత్వానికి కేంద్ర సహకారం ఏ మేరకు ఉంటుందో తెలియదు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు భిన్నంగా రేవంత్ రెడ్డి కేంద్రంతో సఖ్యతగా ఉండే ప్రయత్నం మొదలుపెట్టారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులను కలుసుకొని రాష్ట్రానికి సహాయ సహకారాలను అర్థించారు. అయితే, కాంగ్రెస్ పొడ గిట్టని నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుదురుగా ఉండనిస్తారో లేదో తెలియదు. సొంత పార్టీలో కూడా పట్టు సాధించవలసిన అవసరం ముఖ్యమంత్రికి ఉంది. ప్రస్తుతానికి 39 మంది సభ్యుల బలంతో శాసనసభలో బీఆర్‌ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్–బీజేపీ చేతులు కలిపితే కాంగ్రెస్‌కు మెజారిటీ సీట్లు సాధించిపెట్టడం రేవంత్ రెడ్డికి అతి పెద్ద సవాల్ అవుతుంది. ఈ సవాల్‌ను అధిగమించగలిగితేనే తానేమిటో రుజువు చేసుకొనే అవకాశం ఆయనకు లభిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో జలగం వెంగళరావు, చెన్నారెడ్డి, ఎన్టీ రామారావు, చంద్రబాబు, రాజశేఖర రెడ్డి వంటివారు ముఖ్యమంత్రులుగా తమదైన ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కూడా బలమైన ముద్ర వేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి తనదైన ముద్ర వేయగలిగితేనే ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. ఇటు ప్రజల్లో, అటు కాంగ్రెస్ కార్యకర్తల్లో తన నాయకత్వం పట్ల విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత కూడా ముఖ్యమంత్రిపై ఉంది. ముఖ్యమంత్రిగా కూడా రేవంత్ రెడ్డి ఆర్భాటాలకు పోకుండా సాదాసీదాగానే ఉంటున్నారు. ఆహార్యంలో కూడా ఎటువంటి మార్పు లేకుండా సింపుల్‌గా ఉండటానికే ఇష్టపడుతున్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అండదండలు పుష్కలంగా ఉన్నందున పార్టీపరంగా ఇబ్బందులు ఎదురు కాకపోవచ్చును గానీ ఎమ్మెల్యేలను సంతృప్తి పరుస్తూ ఉండటమే ప్రధాన సమస్యగా ఉంటుంది. ఫిరాయింపులను ప్రోత్సహించే పక్షంలో కాంగ్రెస్‌లో చేరడానికి బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి, ఆరు గ్యారంటీలను సజావుగా అమలు చేయగలిగితే రేవంత్ రెడ్డి నాయకుడిగా బలపడిపోతారు. అనూహ్యంగా ముఖ్యమంత్రి పదవిని అందుకోగలిగిన రేవంత్ ఈ లక్ష్యాలను సాధించలేకపోతారా? వేచి చూద్దాం!

> బీజేపీతో పొత్తు అనేది బీఆర్‌ఎస్‌కు ఆత్మహత్యాసదృశం అవుతుందా? లేక బతికి బట్టకట్టడానికి ఉపయోగపడుతుందా? అంటే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించడంకోసమే జాతీయ రాజకీయాలలోకి వెళుతున్నానని ప్రకటించిన కేసీఆర్... తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. కేంద్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే ఏం చేయాలనుకుంటున్నారో కూడా చెప్పుకొన్నారు. పొరుగు రాష్ట్రాలకు చెందిన వారిని ఆకర్షించడానికి డబ్బు పంచిపెట్టారు. ఢిల్లీలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించి కొంతమంది ప్రతిపక్ష నాయకులను ఆహ్వానించారు. దీంతో తెలంగాణకు చెందిన ఆ పార్టీ నాయకులు భ్రమల్లోకి వెళ్లారు. కేటీఆర్, హరీశ్ రావు వంటివారు మాత్రం అప్పుడు కూడా బీఆర్‌ఎస్ ఏర్పాటును, జాతీయ రాజకీయాల ఆలోచనను వ్యతిరేకించారు. అయితే కేసీఆర్‌ను ఎదిరించే సాహసం చేయలేక అప్పట్లో వారు కూడా వంత పాడారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు.

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

ఆదాయంలో పేద, ఎన్నికల ఖర్చులో సంపన్నం!

జార్ఖండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహుకు సంబంధించిన ఆస్తులపై ఇటీవల ఆదాయ పన్ను శాఖ చేసిన దాడుల్లో కళ్లు చెదిరే స్థాయిలో నోట్ల కట్టలు పట్టుబడ్డాయి. రూ.350కోట్లు దొరికినట్లు సమాచారం. టీవీ ఛానెళ్లలో యథావిధిగా పార్టీల మధ్య పరస్పర ఆరోపణల యుద్ధం జరిగింది. రాజకీయ ఎదురుదాడుల్ని అలా ఉంచితే, భారత దేశంలో ఎన్నికలకు, లెక్కచెప్పని వేల కోట్ల రూపాయల నగదుకు మధ్య విడదీయలేని బంధం ఉందనేది జగమెరిగిన సంగతి.

ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థుల్లో అత్యధికులు సగటున రూ.25–30 కోట్లు ఖర్చు పెట్టినట్లు అంచనా. బరిలో ఉన్న మూడు ప్రధాన పార్టీల ఖర్చునూ లెక్కేస్తే, మొత్తం నియోజకవర్గ స్థాయి ఎన్నికల ఖర్చు సుమారు రూ.10,000కోట్లు. 17 లోక్‌సభ స్థానాలున్న ఒక చిన్న రాష్ట్రంలో ఇది దిగ్భ్రాంతి కలిగించే మొత్తం. దీంతోపాటు, ప్రకటనలు, స్టార్ నేతల ప్రచారానికి ప్రధాన పార్టీలు బోలెడు డబ్బు వెచ్చించాయి.

చట్టబద్ధ కార్యకలాపాలకి పార్టీలకు డబ్బు అవసరం. కానీ నిజమైన సమస్య, ఎన్నికల ప్రచారాలకి, పార్టీని సంస్థాగతంగా నడపటానికయ్యే చట్టబద్ధ ఖర్చు కాదు. మన రాజకీయ ప్రక్రియలో చట్టవిరుద్ధ నిధుల సమీకరణకు అంతం లేదు. చాలా రాష్ట్రాల్లో ఎన్నికల్లో చేసే ఖర్చులో చాలా మేర డబ్బుతో, బహుమతులు, మద్యం వంటి ఇతర ప్రలోభాలతో ఓటరుకు లంచం ఇవ్వటానికే అవుతోంది. కేరళ మినహాయించి అన్ని దక్షిణాది రాష్ట్రాలలో చట్టవిరుద్ధమైన, లెక్కలు చెప్పని భారీస్థాయి వ్యయం నియమంలా మారింది. మిగిలిన చాలా రాష్ట్రాల్లోకి కూడా ఈ తీరు వ్యాపిస్తోంది. ఓటరును ప్రలోభపెట్టటం ఉన్నకొద్దీ సర్వసాధారణమవుతోంది. దీనర్థం, డబ్బుతో మీరు ఓటర్లని కొనగలరని కాదు; బరిలో ఉన్నట్లు, పోటీలో పరిగణనలోకి తీసుకోదగిన అభ్యర్థిగా అనిపించుకునేందుకు భరోసాకి మాత్రమే ఓటర్లకు డబ్బు పంపిణీ పనికొస్తుంది. ఇంకా చెప్పాలంటే, ఎన్నికల్లో పోటీకి డబ్బు పంపిణీ ప్రవేశ రుసుములా తయారైంది. ఓటర్లపై చేసే భారీ ఖర్చు గెలుపుకి గ్యారంటీ కాదు; కానీ ఖర్చు పెట్టకపోతే ఓటమి మాత్రం దాదాపు గ్యారంటీ. ఈశాన్య రాష్ట్రాల, జమ్మూ కశ్మీర్ ఓటర్లు కూడా ఎన్నికల సమయంలో పెద్ద మొత్తంలో డబ్బు ఆశిస్తున్నారు.

ఓట్ల కొనుగోలు చట్టవిరుద్ధం, ఓటర్లకు లంచమిచ్చే అభ్యర్థి, పార్టీ కార్యకర్తలు, ఆ డబ్బు తీసుకునే ఓటర్లు కూడా నేరానికి పాల్పడుతున్నట్లు లెక్క. కానీ పాతుకుపోయిన రాజకీయ సంస్కృతిలో అది భాగమైనప్పుడు చట్టం, ప్రాసిక్యూషన్ ద్వారా నియంత్రించటం అసాధ్యం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో, చాలా రాష్ట్రాల్లోని ప్రధాన పోటీదారులు సుమారు లక్ష మందిదాకా ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తారు. బరిలో ఉన్న బలమైన, గెలిచే అవకాశాలున్న ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థుల నుంచి ఓటర్లు డబ్బు తీసుకుంటారు. వారిలో తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేస్తారు. మిగిలిన అభ్యర్థులకు గెలిచే అవకాశమే లేదు, ఏవో కొన్ని అరుదైన సందర్భాలు మినహాయిస్తే. దీంతో, చట్టవిరుద్ధంగా ఎన్ని కోట్లు ఖర్చు పెట్టే సామర్థ్యం ఉంది అన్నదే ఎన్నికల్లో పోటీ కోసం వచ్చిన అభ్యర్థుల్లో పార్టీలు వెతికే మొదటి అర్హత అవుతోంది. ఆ ఖర్చుకు సిద్ధపడితేనే టికెట్లిస్తున్నాయి. అందుకే టికెట్ అనగానే చాలా సందర్భాల్లో వెంటనే అడిగే ప్రశ్న, 'ఎంత ఖర్చు పెట్టగలరు?'. మన తలసరి ఆదాయం పేద దేశాల స్థాయిలో ఉంటే, ఓట్ల కొనుగోలు ఖర్చు మాత్రం చాలా రాష్ట్రాల్లో సంపన్న దేశాలను మించి ఉంటోంది. ఆ ఖర్చంతా అనివార్యంగా లెక్కలుచూపని నగదు రూపంలోనే జరుగుతుంటుంది, నల్లధనాన్ని, అవినీతిని పెంచుతుంటుంది. ఎన్నికవటానికి రూ.25–30 కోట్లు ఖర్చు చేసే అభ్యర్థి ఆ ఎన్నిక ఖర్చుతో పాటు, రాజకీయంగా ఒక స్థాయికి రావటానికి అంతకు ముందు చేసిన ఖర్చుని, గతంలో ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోతే అప్పుడైన ఖర్చుని కూడా తిరిగి రాబట్టుకోవాలి, వచ్చే ఎన్నికలో అవసరమైన నిధుల్ని కూడబెట్టాలి. మరి వ్యక్తిగతంగా కూడా వెనకేసుకోవాలి కదా. అందుకోసం అదనంగా కాస్త పెద్ద మొత్తంలోనే సంపాదన. వెరసి, చట్టవిరుద్ధమైన, లెక్కలు చూపెట్టని ఎన్నికల వ్యయం మన ఎన్నికల రాజకీయ వ్యవస్థలో మనుగడకి సర్వసాధారణంగా మారి, అవినీతిని అయిదు నుంచి పది రెట్లు పెంచుతోంది. ఎన్నికవటానికి ఒక పేద దేశంలో అంత భారీ మొత్తాల్ని ఖర్చు చేయటం పిచ్చి తప్ప మరోటి కాదు. అదే సమయంలో అధికారం పట్ల లాలసతో ఎన్నికల బరిలో ఎంతైనా ఖర్చు పెట్టి, ఎంత రిస్కయినా తీసుకోవటానికి సిద్ధపడుతున్న అభ్యర్థులు కావలసినంతమంది ఉన్నారు. ఫలితంగా, నిజాయతీ, ప్రజాసేవ పట్ల మమకారం ఉన్న పౌరులు మన ఎన్నికల ప్రక్రియలో ఉన్నకొద్దీ ప్రాధాన్యతను కోల్పోతున్నారు. ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు, లేదంటే రాజకీయాల నుంచి గెంటివేయబడుతున్నారు, లేదూ, కాలక్రమంలో రాజీపడుతున్నారు, మనుగడ కోసం ఆటలో భాగమవుతున్నారు. నిజాయితీ, అధికారంలో మనుగడ కలిసిసాగటం ఉన్నకొద్దీ అసాధ్యమవుతున్నాయి.

> మన తలసరి ఆదాయం పేద దేశాల స్థాయిలో ఉంటే, ఓట్ల కొనుగోలు ఖర్చు మాత్రం సంపన్న దేశాలను మించి ఉంటోంది. ఆ ఖర్చంతా అనివార్యంగా లెక్కలుచూపని నగదు రూపంలోనే జరుగుతోంది. మన ఎన్నికల రాజకీయ వ్యవస్థలో మనుగడకి చట్టవిరుద్ధమైన ఈ వ్యయం సర్వసాధారణ వ్యవహారంగా మారింది. తత్ఫలితంగా ప్రభుత్వ వ్యవస్థలోనూ, విశాల సమాజంలోనూ అవినీతి పెరిగిపోతోంది.



ఒక పౌరుడు వ్యక్తిగతంగా నిజాయతీపరుడు కావచ్చు, మన రాజకీయాల్లో ఇప్పుడు కూడా వ్యక్తిగతంగా నిఖార్సయినవాళ్లు చాలా మంది ఉన్నారు, కానీ ఎన్నికల్లో చట్టవిరుద్ధ ఖర్చు భరించటం కోసం, ఎన్నికల్లో తమ మనుగడని కాపాడుకోవటం కోసం వ్యవస్థీకృత అవినీతిలో వారూ భాగంకాక తప్పదు.

ఓటరుకిచ్చే ప్రలోభాలు, విపరీత ఎన్నికల వ్యయం ఈవేళ ఏ స్థాయికి చేరాయంటే నైతిక విజ్ఞప్తులు, వ్యక్తిగత విలువలతో వాటిని ఎదుర్కోవటం ఇక ఎంత మాత్రం సాధ్యం కాదు. ఇప్పుడది వ్యవస్థీకృత సమస్య. ఓటరుకు ప్రలోభాల్నిచ్చే ధోరణికి పూర్తిగా స్వస్తి చెప్పేందుకు పార్టీలన్నీ నిజాయతీగా ఏకాభిప్రాయానికి రావటం అవసరం. కానీ అది పైకి కనిపిస్తున్నంత తేలిక కాదు. పార్టీలు పరస్పర అపనమ్మకంతో ఉన్నాయి. రాజకీయాల్లో గుర్తింపు కోసం భారీ మొత్తాల్ని వెచ్చించటానికి చాలామంది అభ్యర్థులు సిద్ధంగా ఉన్నప్పుడు, పార్టీల స్వీయనియంత్రణ ఆచరణలో సులభం కాదు. ఇక మిగిలిన పరిష్కారం, ఓట్ల కొనుగోలు వల్ల పెద్ద ఉపయోగంలేదనే రీతిలోకి ఎన్నికల వ్యవస్థను మార్చటం. ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా గెలిచినట్లే, మిగిలిన అభ్యర్థుల ఓట్లన్నీ వృథాయే అనే ఫస్ట్–పాస్ట్–ది–పోస్ట్ ఎన్నికల వ్యవస్థ మనలాంటి పేద దేశంలో, అధికార కేంద్రీకరణ, బలహీన చట్టబద్ధపాలన ఉన్న దేశంలో ఓట్ల కొనుగోలుకు పెద్ద ప్రోత్సాహకంగా మారుతుంది. మనం సమష్టిగా ఆత్మావలోకనం చేసుకోవాలి, ప్రోత్సాహకాన్ని మార్చాలి. ధనస్వామ్యం, దోపిడీస్వామ్యం నుంచి మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటానికి నిజమైన ఎన్నికల సంస్కరణ పద్ధతులపై మనం దృష్టి సారించటం తక్షణావసరం.

• డాక్టర్ జయప్రకాష్ నారాయణ్
ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్.డి.ఆర్), లోక్‌సత్తా వ్యవస్థాపకులు

నేడు 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలు

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న కెనరాబ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్ట్‌నర్ స్వర్గసీమ సుకేతన' ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గ్రేటర్ పరిధిలో ముత్యాల ముగ్గుల పోటీలు జరుగనున్నాయి. పదకొండు జోన్ల పరిధుల్లో నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనే మహిళలు ఉదయం 9గంటల వరకు కేంద్రాల వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది.

చందానగర్	పీజేఆర్ స్టేడియం
కేపీహెచ్‌బీ కాలనీ	రమ్యగ్రౌండ్
సనత్‌నగర్	జీహెచ్ఎంసీ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్
సీతాఫల్‌మండి	బీదల బస్తీ ప్లే గ్రౌండ్
ముషీరాబాద్	మెట్రో స్టేషన్ వద్ద ప్రభుత్వ పాఠశాల ప్లే గ్రౌండ్
నేరెడ్‌మెట్	మధురానగర్ గ్రౌండ్ దగ్గర రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణం
ఈసీఐఎల్ చౌరస్తా	రౌండ్ బిల్డింగ్ దగ్గర టీఎస్ఐఐసీ కాలనీ గ్రౌండ్
వనస్థలిపురం ఎన్జీఓ కాలనీ	ఛత్రపతి శివాజీ క్రికెట్ స్టేడియం
గౌలిగూడ ఉస్మాన్‌షాహీ	శ్రీజంగల్ విఠోబా ఆలయ ప్రాంగణం
గౌలిపురా	ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మిత్రక్లబ్)
నార్సింగ్ హైట్స్‌కాలనీ	అరుణోదయ పార్క్



జెడ్సీ మమతకు చెక్..!

- ఎట్టకేలకు బదిలీ వేటు
- ఆమె పదోన్నతులపై పలు ఆరోపణలు
- శేరిలింగంపల్లి, కూకట్‌పల్లికి ఐఏఎస్‌ల నియామకం

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌పై ఎట్టకేలకు బదిలీ వేటు పడింది. నాలుగున్నరేళ్లుగా ఆ పదవిని అంటిపెట్టుకుని ఉన్న ఆమెపై పలు ఆరోపణలు వచ్చినా గత ప్రభుత్వం స్థాన చలనం కల్పించలేదు. ఓ మంత్రి అండదండలతోనే ఆమె పదోన్నతి పొందడమేకాక కీలక ప్రాంతంలో ఇన్నేళ్లపాటు నిరాటంకంగా విధుల్లో ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి

8

24,74,325 దరఖాస్తులు

- ముగిసిన ప్రజాపాలన

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగిసింది. గత డిసెంబర్ 28న ప్రారంభించిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈనెల 6తో ముగిసింది. గ్రేటర్ వ్యాప్తంగా 24,74,325 దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ రాయితీ, చేయూత పథకాలతోపాటు కొత్త రేషన్ కార్డులు, ఇప్పటికే రేషన్‌కార్డు ఉన్న వారు పిల్లలు, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమాన్ని అధికారులు, ఉద్యోగులు విజయవంతం చేశారని, స్వీకరించిన దరఖాస్తులను సర్కిల్ వారీగా కంప్యూటరైజ్ చేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు.

గ్రేటర్‌లో జోన్ల వారీగా వచ్చిన దరఖాస్తులు

జోన్	మొత్తం
ఎల్‌బీనగర్	3,16,919
చార్మినార్	6,53,795
ఖైరతాబాద్	4,27,950
కూకట్‌పల్లి	4,04,746
శేరిలింగంపల్లి	2,29,355
సికింద్రాబాద్	3,91,160
కంటోన్మెంట్	50,400
మొత్తం	24,74,325



జీహెచ్ఎంసీకి జాతీయ అవార్డు

పారిశుధ్య నిర్వహణ ఫైవ్ స్టార్ రేటింగ్

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో జీహెచ్ఎంసీ జాతీయ అవార్డును అందుకోనుంది. పారిశుధ్య నిర్వహణలో ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌లు తెలిపారు. ఈ మేరకు కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి ఆహ్వానం అందింది. ఈ నెల 11న న్యూఢిల్లీలో జరిగే అవార్డుల ప్రదాన కార్యక్రమానికి హాజరు కావాలని మంత్రిత్వ శాఖ ఆహ్వానం పంపింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో పారిశుధ్య నిర్వహణ విభాగంలో లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను (నేషనల్ ర్యాంకింగ్), లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న నగరాలను (స్టేట్ అండ్ జోనల్ ర్యాంకింగ్)లో ఎంపిక చేస్తారు. ఈ మేరకు 2023 డిసెంబర్ 23 నుంచి పది రోజులపాటు స్వచ్ఛ సరేక్షణ్ బృందాలు ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీని జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసినట్లు మేయర్, కమిషనర్ తెలిపారు. ఇప్పటి వరకు త్రీస్టార్ ర్యాంకింగ్ ఉండగా, తాజా అవార్డుతో నగరానికి ఫైవ్ స్టార్ ర్యాంకింగ్ రానుందని తెలిపారు.

యువతతో 'గేమ్స్'

- 52 డెబిట్ కార్డులు, రూ.1.40 కోట్లు స్వాధీనం
- ఢిల్లీలోని సైబర్ నిందితుడి అరెస్ట్

దుబాయ్, హాంకాంగ్, చైనా కేంద్రంగా మోసం

సైబర్ నేరగాళ్లు రోజుకో ఎత్తు వేస్తూ ప్రజలను నిలువునా దోచేస్తున్నారు. డఫాబెట్ ఆన్‌లైన్ గేమ్‌తో లక్షలు సంపాదించొచ్చని ఆశచూపి కోట్లు కొల్లగొడుతున్నారు. ఇందుకుగాను ఆన్‌లైన్‌లో, సోషల్ మీడియాలలో లింక్‌లను విస్తృతంగా ప్రచారం చేసి, యువతను ఆకర్షిస్తున్నారు. వారి ద్వారా అధిక మొత్తంలో బెట్టింగ్‌లను పెట్టిస్తూ మోసగిస్తున్నారు. వీరి ఎత్తులకు సిటీ సైబర్ పోలీసులు చెక్ పెట్టారు.



వివరాలు వెల్లడిస్తున్న నగర సీపీ కె.శ్రీనివాస్‌రెడ్డి
చిత్రంలో స్వాధీనం చేసుకున్న డబ్బు

హైదరాబాద్ సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): యువతను లక్ష్యంగా చేసుకొని ఆన్‌లైన్‌గేమ్స్‌లో అధికంగా సంపాదించ వచ్చు అంటూ.. కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్ల ముఠాను సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దుబాయ్, హాంకాంగ్ చైనా, ఫిలిప్పీన్స్ కేంద్రాలుగా డఫాబెట్ గేమ్‌ను నిర్వహిస్తున్న నిందితులకు సహకరిస్తున్న ఢిల్లీలోని సైబర్ నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతని కార్యాలయంలో రూ. 1.40కోట్లు, 52 డెబిట్ కార్డులు, 36 చెక్ బుక్స్, 2 ల్యాప్‌టాప్‌లు, 23 మొబైల్స్ స్వాధీనం

మిగతా 8వ పేజీలో..

నగర యువతికి రూ. 3.16 కోట్లు టోకరా

- అధిక లాభాలు వస్తాయని నమ్మించి..
- స్టాక్ మార్కెట్లో రూ. కోట్లు పెట్టించి..
- మహారాష్ట్ర సైబర్ ముఠా అరెస్టు

హైదరాబాద్ సిటీ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): స్టాక్ మార్కెట్లో పెట్టుబడిపెడితే.. అధిక లాభాలు వస్తాయని నగర యువతిని నమ్మించి రూ. 3.16 కోట్లను సైబర్ కేటుగాళ్లు కొల్లగొట్టారు. బాధిత యువతి ఫిర్యాదు మేరకు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్రకు చెందిన ముఠా ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. మరో ఇద్దరు మహిళా సైబర్ నేరగాళ్లు పరారీలో ఉన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ అండ్ సిట్ జాయింట్ సీపీ రంగనాథ్, డీసీపీ కవిత, ఏసీపీ శివమారుతితో కలిసి హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నగరానికి చెందిన యువతి వ్యాపారం చేస్తుంది. తన వద్ద ఉన్న డబ్బులో కొంత స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టిమెంట్ చేస్తుండేది. ఈ క్రమంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి ఆమెకు ఫోన్ చేశాడు. యూనిటీ స్టాక్స్ అనే స్టాక్ మార్కెట్ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే ఆరు నెలల్లో అత్యధిక లాభాలు

మిగతా 8వ పేజీలో..

ఆంధ్రజ్యోతి Daily CLASSIFIEDS

TOURS & TRAVELS

★ ఇండియన్ రైల్వే అయోధ్య రామ మందిరం ప్రత్యేక రైలు. కాశీ, ప్రయాగ్‌రాజ్ లతో పాటుగా, ఫిబ్రవరి 8న. 7రోజులు భోజనం వసతి, టూర్ మేనేజర్ మొత్తము రూ. 16,400/-. ఫోన్‌నంబరు : 7876101010. www.RAILTOURISM.COM AJH-1265

FLAT FOR SALE

★ HAYATHNAGAR : Walkable Distance Vijayawada Highway Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to Move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477 AJH-3442

★ Malkajgiri, Venkatesh Ngr cly 2BHK 922 Sft @ 55L & 844 Sft @45L, E/W/F 1st sale, Fall Ceiling, Color, Cell: 9908638040 AJH-96007

PLOT FOR SALE

★ 300 sq.yds Plot For Sale at Narapally To Kurrumala 100 Ft Road, 2nd Bit Nearby SBI Bank, S/F, LRS Full Paid. Ph: 9010733301 AJH-941

★ HMDA & RERA కొంగరకలాన్ - ఫాక్స్‌కాన్, కార్పొరేట్ TCS, ఆదిభట్ల ORR, దగ్గర కమర్షియల్, విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు & ఏజెంట్స్ కావలెను. ఫోన్: 8008299988. AJH-1063

★ Premium Farm Plots For Sale 5 Guntas (605 Sq.yards) and above @ Pharma City 200 Feet Road - Kandukur - Srisailam Highway. Ph: 9849692493 AJH-295

★ యాచారం ఫార్మాసిటీ అమెజాన్ డేటా సెంటర్‌కి అతి దగ్గరలో మా యొక్క నూతన DTCP వెంచర్లో ప్లాట్లు చ.గ.10500/-. లోన్స్ కలవు. సెల్ : 9542949959 AJH-002036

★ Nandigama Village, Peram's Vindya HMDA Layout, 244 Sqyds (40x55) East Facing, 40' Feet Road. For Sale. Ph: 8985385753, 9502082380 AJH-312

TOURS & TRAVELS

★ SRI MAANYA HOLIDAYS & STUDY ABROAD PVT. LTD., Upto 50,000-70,000/- Discount on for UK, EUROPE, USA, Australia, Newzealand Holiday Packages. Ph : 9705555837/836/877 AJH-30906

WANTED

★ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్‌టైమ్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 AJH-12991

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు 10 సం.ల అనుభవం గల లీగల్ అడ్వైజర్ (లాయర్) లీకస్టేషన్ స్టేషన్ (అవసరమైనప్పుడు) వెళ్ళగలవారు కావలెను. వయస్సు 35-60 సంవత్సరాలు. జీతం : 30-50,000/- మరియు బ్యాంకింగ్, ఎల్ఐసి, చిట్‌ఫండ్ కంపెనీలో అనుభవం గల క్లర్క్ కావలెను. వయస్సు 25-55 సం.లు. లోపు. జీతం : 20-30,000/- ఫోన్: 8977062687 AJH3006

★ Required Supervisers 2 Nos. House keeping Boys 3 Nos & Receptionist 2 Nos For Reputed Hotel, At Secunderabad, Resume send by WhatsApp Ph : 9000077499 AJH-1059

★ Hiring Urgently Heidelberg SM74/6 Col Offset Operator - 2, Feeder Man - 2, Boiler-1, Lamination Operator-2, Paper Cutter-2, Urmila Packtech Pvt. Ltd. Jejuri, Pune. Maharashtra. Akshay-7888018686 AJH-13266

★ లేడీ ఆఫీస్ ఇంచార్జ్ కావలెను. డిగ్రీ & కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చి ఉండి, బాగా మాట్లాడగలిగే వారికి ప్రాధాన్యత. RTC 'X' రోడ్, అశోక్‌నగర్ దగ్గర వారికి ప్రాధాన్యత. ఫోన్: 8977524474 AJH-13279

★ మా ఫార్మాకి అనుభవం / డ్రైవ్ టూరింగ్ చేయగల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం TA+DA లతో & క్లర్క్ విత్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్: 7989823219 AJH-13278

CHANGE OF NAME

★ I, KARUNA REDDY, W/o LATE VAIDYANATHAN, R/o.H.No.1-10-251/255, Brahmanwadi, Begumpet, Hyd-016. TS, Changed my name from KARUNA TO KARUNA REDDY AJH-002033

INSURANCE

★ కోటి రూ.లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ.ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతి రోజు 300/- రూ.లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీ బ్యాక్ LIC పాలసీల కొరకు కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657, WWW.LICSAMRAT.COM AJH-12992

VILLA PLOTS FOR SALE

★ New Year Offer : Mumbai Highway Facing, DTCP & RERA Approved, Residential Villa Plots @ Sadashivpet Clear Title. Resale Assurance, Agents Welcome. 9959089972 AJH-1069

LOST OF DOCUMENTS

★ నేను, గంగవరం రామ్ మనోహర్ రెడ్డి అనే నేను నా ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.199/1999తో తప్పుగా/ పోగొట్టుకున్నాని, ఎస్ఆర్ఓ రాజేంద్రనగర్, హైదరాబాద్‌లో నమోదు చేసుకున్న దాని లింక్ డాక్యుమెంట్‌లతో పాటు నెం.11690/1990 మరియు నెం. 3043/1990, రెండూ ఎస్ఆర్ఓ, రంగారెడ్డిలో నమోదు చేయబడ్డాయి. ఎవరైనా దీన్ని కనుగొంటే లేదా స్వాధీనంలో ఉంటే, దయచేసి ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 15 రోజులలోపు ఫోన్: 6304683877 ని సంప్రదించండి. AJH-002036

సినిమా ఛాన్స్

★ నటనలో సులభమైన పద్ధతిలో 3 నెలల శిక్షణ. తక్కువ ఫీజు. సినిమాల్లో షార్ట్ ఫిలిమ్స్‌లో అవకాశం. NEHA FILM INSTITUTE, Ameerpet, Hyderabad-500016. call: 9347401194 & 9100099700 AJH-002034

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ADVT

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
99859 21380, 99859 21386
97036 18806

కెనరా బ్యాంక్ केनरा बैंक Canara Bank A Government of India Undertaking Together We Can

కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ

ఆంధ్రజ్యోతి ABN

గ్రేటర్ హైదరాబాద్

శేరిలింగంపల్లి జోన్
పీజేఆర్ స్టేడియం, చందానగర్
9246394121/8498809082

కూకట్‌పల్లి జోన్
రమ్య గ్రౌండ్, కేపీహెచ్‌బీ కాలనీ
9985411022/9700637537

అమీర్‌పేట జోన్
జీహెచ్ఎంసీ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్, సనత్‌నగర్
919848320091/919866305718

చిక్కడపల్లి జోన్
ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్లే గ్రౌండ్
ముషీరాబాద్ మెయిన్ రోడ్డు, మెట్రోసమీపంలో..
9393004039/9985411018

అబిడ్స్ జోన్
శ్రీ జంగల్ విఠోభా ఆలయ ప్రాంగణం, ఉస్మాన్‌షాహీ, గౌలిగూడ
9490616961/9010746999/9010035801

సికింద్రాబాద్ జోన్
బీదల బస్తీ ప్లే గ్రౌండ్, సీతాఫల్‌మండి
9985411024/9000044454

ఎల్బీనగర్ జోన్
ఛత్రపతి శివాజీ క్రికెట్ స్టేడియం, ఎన్జీఓస్ కాలనీ, వనస్థలిపురం
9885672583/9985411064

తార్నాక జోన్
టీఎస్ఐఐసీ కాలనీ గ్రౌండ్, వసుంధర కాలేజీ. రౌండ్ బిల్డింగ్ దగ్గర ఈసీఐఎల్ చౌరస్తా
9705347200/9848266193

చార్మినార్ జోన్
ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మిత్ర క్లబ్) గౌలిపురా
9985411065/8008495517

మెహిదీపట్నం జోన్
అరుణోదయ పార్క్, నార్సింగ్ హైట్స్ కాలనీ
9985411067/8801141414

మల్కాజిగిరి జోన్
మధురానగర్ గ్రౌండ్, రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణం నేరెడ్‌మెట్- 9989548837, 9177377393, 7801004123

నిబంధనలు

* మహిళలు మాత్రమే పాల్గొనాలి.
* ముగ్గు, రంగులు, పూలు వగైరా సామగ్రి ఎవరివి వారే తెచ్చుకోవాలి.
* చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
* ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి.
* ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు.
* ముగ్గు ఐడియా లేదా డిజైన్‌కు (ఆలోచనకు) 5 మార్కులు, లుక్‌కు (అందానికి) 15 మార్కులు.. మొత్తం 20 మార్కులు ఉంటాయి.
* ముగ్గును చేతితోనే వేయాలి. గొట్టాలు, బద్దలు వంటివి ఉపయోగించి వేస్తే వచ్చిన మార్కుల్లో నుంచి మూడు మార్కులు కట్ చేస్తారు. అయితే జల్లెడ ఉపయోగించవచ్చు.
* ముగ్గుల్లో గొబ్బెమ్మలను, బతుకమ్మలను అమర్చవచ్చు. అవి తప్ప ఇతరత్రా వస్తువులను ఎక్కువగా అమర్చకూడదు. ముగ్గుకు అదనపు అందం ఇవ్వడానికి ఇతర వస్తువులను వాడాలి తప్పితే ఆ వస్తువులనే ప్రధానాంశంగా చేసుకోకూడదు.

తేదీ : 07.01.2024 (ఆదివారం)
ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు

మొదటి బహుమతి	రూ.6000/-
రెండో బహుమతి	రూ.4000/-
మూడో బహుమతి	రూ.3000/-



Powered By



AIMS INSTITUTES Peenya, Bangalore

PROGRAMMES OFFERED

MBA | MBA In France | PGDM | BBA | BBA (Aviation)
BCOM | MCOM | MFA (Financial Analysis) | DIPLOMA Swiss Professional Diplomas in Hospitality (Culinary / Food & Beverage / Rooms service)
BCA | MCA | BHM
MSW | PUC (PCMB/PCMC/CEBA)

AIMS Institutes: 1st Cross, 1st Stage, Peenya, Bangalore
AIMS Admissions Centre +91 81500 01994
www.theaims.ac.in/apply admission@theaims.ac.in

Real Partner



SWARGASEEMA SUKETANA
KONDURG @SHADNAGAR (HYDERABAD)
TS RERA P014000006315
DTCP & RERA APPROVED PLOTS
Ph: 9849012500
CALL US FOR FREE SITE VISIT

పబ్జీకి బానిసగా మారి.. డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

- 'మమ్మీ లవ్ యూ.. జాగ్రత్త' అంటూ వాట్సాప్‌లో మెసేజ్

పంజాగుట్ట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పబ్జీకి బానిసైన ఓ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మమ్మీ.. లవ్ యూ.. జాగ్రతా అని తల్లికి వాట్సాప్‌లో మెసేజ్ పెట్టి ఉరేసుకున్నాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిగూడ గుమ్మడి అపార్ట్‌మెంట్‌లో పి.జయ.. కుమారుడు అఖిల్(21)తో కలిసి ఉంటోంది. ఆమె భర్త కొంతకాలం క్రితం మృతి చెందారు. అఖిల్ అమీర్‌పేట సిద్ధార్థ కళాశాలలో బీకామ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. కొంతకాలంగా పబ్జీ ఆటకు బానిసయ్యాడు. మూడు నెలలుగా కాలేజీకి వెళ్లకుండా పబ్జీ ఆడుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 3న అఖిల్ తల్లి జయ తన స్నేహితురాలిని కలవడానికి వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న అఖిల్ తల్లి ఫోన్‌కు 'బై మమ్మీ.. లవ్ యూ.. జాగ్రతా అని వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాడు. దీంతో ఆందోళన చెందిన ఆమె అఖిల్ సెల్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. వెంటనే ఆమె ఇంటికి వెళ్లి చూడగా మెయిన్ డోర్ లోపలి నుంచి లాక్ చేసి ఉంది. వాచ్‌మన్, ఇతరుల సహాయంతో తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా అతను బెడ్‌రూమ్‌లో ఉరేసుకుని కనిపించాడు. వెంటనే నిమ్స్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని ప్రకటించారు. జయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లు అమ్ముకోనివ్వట్లేదని అమ్మ ఊపిరి తీశాడు


- భార్య, స్నేహితుడితో కలిసి ఓ కొడుకు కిరాతకం
- సహజమరణంగా చిత్రీకరించేందుకు విఫలయత్నం
- రామంతాపూర్‌లో ఘటన

ఇంటిని అమ్ముకుందామనుకుంటే అడ్డుపడుతుందనే కోపంతో ఓ వ్యక్తి తన కన్నతల్లినే కడతేర్చాడు. భార్య, ఓ స్నేహితుడి సాయంతో కన్నతల్లి గొంతునులిమి ప్రాణం తీశాడు. హత్యను సహజ మరణంగా చిత్రీకరించేందుకు యత్నించి పోలీసులకు పట్టుబడ్డాడు.

8

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)

శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

విశ్వనాథ్ - కూకట్‌పల్లి	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

మూసీపై అధ్యయన టూర్

● సబర్మతి, యమున రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల సందర్శన


హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మూసీనది అభివృద్ధిపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష జరపడంతో సంబంధిత అధికారులు అధ్యయనానికి గుజరాత్, ఢిల్లీలకు వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎంఆర్‌డీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) ఆమ్రపాలి ఆధ్వర్యంలో అధికారుల బృందం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును, యమునా రివర్‌ను సందర్శించి అక్కడి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఆయా ప్రాజెక్టులకు అనుసంధానంగా ఉన్న సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)లను, వాటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ నమామి గంగా ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్(డీజీ) అశోక్ కుమార్ ఐఏఎస్ (తెలంగాణ క్యాడర్)తో కలిసి చర్చించారు.

పంజాగుట్టలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖ ప్రారంభం


పంజాగుట్ట కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణారావు, అశీష్ పాండే తదితరులు

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నూతన కార్యాలయం పరిసర ప్రాంతాల ప్రజల ఆర్థిక అవసరాలు తీర్చడంలో తమ వంతు పాత్ర పోషిస్తోందని రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు అన్నారు. పంజాగుట్ట రాజ్‌భవన్‌రోడ్డులో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నూతన శాఖకార్యాలయాన్ని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశీష్‌పాండేతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంజాగుట్ట శాఖలో ఆర్ఏఎం, రీటైల్, ఎంఎస్ఎంఈ, మిడ్ కార్పొరేట్ యూనిట్లపై దృష్టిపెట్టాలని సూచించారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశీష్‌పాండే మాట్లాడుతూ నగరవాసులకు బ్యాంకింగ్ సేవలందించేందుకు నగరంలో మరో రెండు కొత్త శాఖలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు దేశవ్యాప్తంగా 2,200 శాఖలున్నాయని, ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కొత్త శాఖలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్‌లు ఏఎఫ్ ఖాబ్డే, చిత్రాదాతర్, జోనల్ మేనేజర్ శుశాంత్‌కుమార్ గుప్తా, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ మేనేజర్ పి.మనోహర్, బ్రాంచ్ మేనేజర్ జి.రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.


తెలంగాణ పవర్‌లిఫ్టింగ్ అధ్యక్షుడిగా రమేష్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ పవర్ లిఫ్టింగ్ సంఘం కొత్త అధ్యక్షుడిగా కొత్తపల్లి రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవన్‌లో జరిగిన రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ సంఘం ఎన్నికల్లో రమేష్ గౌడ్ అధ్యక్షుడిగా, చైర్మన్‌గా బుచ్చిదాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జోసఫ్ జేమ్స్, కోశాధికారిగా రవిసింగ్ నూతన కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు. ఈ ఎన్నికలకు జాతీయ పవర్ లిఫ్టింగ్ సంఘం నుంచి కోటేశ్వరరావు, శాట్స్ నుంచి రవి కుమార్, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ నుంచి శోభన్ పరిశీలకులుగా హాజరయ్యారు.


సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సీబీఎస్ఈ క్లస్టర్ వార్షిక క్రీడా పోటీల్లో 'సేజ్' స్కూల్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. జాతీయ వాలీబాల్ మాజీ ప్లేయర్ జి.కిరణ్‌రెడ్డి విజేత జట్టుకు ట్రోఫీ బహూకరించారు.

కంచ ఐలయ్యకు 'మా జాతి సూర్యుడు' పురస్కారం



జవహర్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ తత్వవేత్త, ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్‌కు కర్ణాటకకు చెందిన కలబురగిలోని కురుబ సమాజానికి చెందిన కనక గురుపీఠం 'మా జాతి సూర్యుడు' పురస్కారాన్ని ప్రకటించింది. ఈనెల 13న కర్ణాటకలో జరిగే కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా కంచ ఐలయ్య ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. పురస్కారంతో పాటు రూ.50 వేల నగదును ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కనక గురుపీఠాధిపతి నిరంజనానంద మహాస్వామి, మంత్రులు సతీష్ జర్కిహోళి, ప్రియాంక్ ఖర్గే పాల్గొననున్నారు.

నిజాంపేట్‌లో రెచ్చిపోయిన వీధికుక్క

తండ్రి, కూతురికి గాయాలు

నిజాంపేట్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌లో వీధికుక్క రెచ్చిపోయింది. నిజాంపేట్ మెయిన్‌రోడ్‌లోని డీమార్ట్‌కు స్కూటీపై వెళ్తున్న తండ్రి, కుమార్తెలను వెంబడించి కరిసింది. ఈ సంఘటనలో తండ్రి కాలికి తీవ్రమైన గాయమైంది. కుమార్తెకు స్వల్పగాయాలయ్యాయి. నిజాంపేట్ బండారీ అవుట్‌కు చెందిన నరేష్‌కుమార్(40) కుమార్తె(05)తో కలిసి స్కూటీపై డీమార్ట్‌కు వెళ్తున్నాడు. ఓ వీధికుక్క వెంబడించి కరిచింది. తండ్రి, కూతుళ్లను ఆస్పత్రికి తరలించారు. వీధికుక్కలు రెచ్చిపోతున్నా సంబంధిత అధికారుల వ్యవహారంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాయదుర్గం కిడ్నాప్ కేసులో ట్విస్ట్

ఫిర్యాదురాలే ప్రధాన నిందితురాలు?

రాయదుర్గం/ఆత్మకూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సినిమా ట్విస్టులను తలపించిన రాయదుర్గం కిడ్నాప్ కేసులో ఫిర్యాదురాలే ప్రధాన నిందితురాలిగా పోలీసులు గుర్తించారు. కిడ్నాపైన సురేందర్‌ను పోలీసులు కాపాడారు. ఈ కేసులో పాతనేరస్తుడు సురేష్‌తోపాటు ఆ యువతిని, మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో మొదలైన ఈ కిడ్నాప్‌నకు ఏపీలోని నంద్యాల జిల్లా ఆత్మకూరు ప్రాంతంలో చెక్ పడింది.

● అడిషనల్ డీసీపీ ప్లాన్‌తో మలుపు: శుక్రవారం ఉదయం మాదాపూర్ అడిషనల్ డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి రాయదుర్గం కిడ్నాప్ కేసును పరిశీలించారు. ఈ కేసులో నిందితులు సెల్‌ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. బాధితుడు అప్పటికే తన భార్యకు ఫోన్‌చేసి 'పోలీసులకు ఫిర్యాదు చేయవద్దు. అలా చేస్తే తన పరువు పోతుంది. తాను ఆత్మహత్య చేసుకుంటాను' అని చెప్పినట్లు సమాచారం. దీంతో కిడ్నాప్‌లో ఫిర్యాదురాలి పాత్రపై దృష్టి పెట్టాలని సిబ్బందిని అడిషనల్ డీసీపీ ఆదేశించారు. దీంతో ఒకవైపు కిడ్నాపర్ల ఆచూకీ తోపాటు ఫిర్యాదురాలిపై అంతర్గతంగా దర్యాప్తు ప్రారంభించారు.

● టైర్ పంక్చర్ క్లూ.. : కిడ్నాపర్లు సురేందర్‌ను తీసుకెళ్తున్న కారు కడ్తాల్ ప్రాంతానికి చేరుకోగానే కారు టైర్ పంక్చర్ అయ్యింది. దీంతో ఫిర్యాదురాలైన యువతి కొలిగ్స్‌లో కారు డ్రైవ్ చేస్తున్న యువకుడు ఆ యువతికి ఫోన్ చేశాడు. 'కారు పంక్చర్ అయింది. మరో కారు పంపించాలి' అని కోరాడు. అప్పటికే నిఘాపెట్టిన పోలీసులు ఈ ఫోన్‌కాల్ రాగానే యువతిని అదుపులోకి తీసుకొని విచారించగా వివరాలు వెల్లడించింది. దీంతో ఏపీలోని అటవీశాఖ చెక్‌పోస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు.

● చిక్కిందిలా.. : రెండు రోజులు బాధితుడిని వాహనంలో చాలా చోట్ల తిప్పారు. ఏపీలోకి ప్రవేశించిన దుండగులు ఏపీలోని ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని భైర్లూటి ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద డబ్బులు చెల్లించకుండా వెళ్లేందుకు ప్రయత్నించారు. అటవీ సిబ్బంది అడ్డుకుని, కిడ్నాపర్ల వాహనం నిలిపివేశారు. అందులో ఉన్న సురేంద్ర కేకలు వేయడంతో, కిడ్నాపర్లు.. బాధితుడిని వదిలి పరారయ్యారు. రోహిత్ అనే యువకుడు పట్టుబడ్డాడు. ముగ్గురు కారులో, మరో వ్యక్తి అటవీ ప్రాంతంలోకి పరారాయ్యారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో రాత్రికి రాత్రి వారు ఆత్మకూరుకు చేరుకుని సురేంద్ర, రోహిత్‌లను తీసుకెళ్లారు. కేసు పూర్తి వివరాలను పోలీసులు ఆదివారం మీడియాకు వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

నేడు 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలు

చార్మినార్ / నార్సింగ్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రతియేటా సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గులు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగళూరు.. రియల్ పార్ట్‌నర్ స్వర్గసీమ సుకేతన' వారి ఆధ్వర్యంలో అరుణోదయ పార్కు నార్సింగ్ హైట్స్ కాలనీలో, గౌలిపురాలోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మిత్రా క్లబ్) ఆవరణలో, గౌలిగూడ ఉస్మాన్‌షాహీలోని శ్రీజంగల్ విఠోభా దేవాలయం ప్రాంగణంలో ఈ నెల 7న ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొని చుక్కల ముగ్గులు వేయాలి. ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలి. మొదటి బహుమతి రూ. 6 వేలు, రెండో బహుమతి రూ. 4 వేలు, మూడో బహుమతి రూ. 3 వేలు ప్రదానం చేయనున్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు కూడా ఉంటాయి. అరుణోదయ పార్కు నార్సింగ్ హైట్స్ కాలనీలో పాల్గొనేవారు 9985411067, 8801141414లను, ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మిత్ర క్లబ్) గౌలిపురాలో పాల్గొనేవారు 9985411065, 8008495517లను, గౌలిగూడ ఉస్మాన్‌షాహీలోని శ్రీజంగల్ విఠోభా దేవాలయం ప్రాంగణంలో పాల్గొనేవారు 9490516961, 9010035801, 9010746999లను సంప్రదించగలరు.

ఉద్యాన వర్సిటీకీ 100 ఎకరాలు కేటాయించాలి


డాక్టర్ చీనా నాయక్

రాజేంద్రనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం రాజేంద్రనగర్‌లో కేటాయించిన 100 ఎకరాలలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి సంబంధించిన 57.5 ఎకరాల భూమి ఉందని, ఉద్యాన వర్సిటీకి కూడా 100 ఎకరాలను కేటాయించాలని వర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చీనానాయక్ కోరారు. ఉద్యాన రైతుల మేలు కోసం 1982లో స్థాపించిన కూరగాయలు, సుగంధ ఔషధ మొక్కల పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ పరిశోధనా కేంద్రంలో విభిన్న రకాలైన మొక్కల బీజ ద్రవ్యం(జర్మ ప్లాజం) ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యాన విద్యార్థులకు బోధనకు అవసరమైన జ్ఞానాన్ని పరిశోధన కేంద్రం అందిస్తోందన్నారు. రాష్ట్ర నలుమూలల ఉన్న ఉద్యాన రైతుల కోసం ఉద్యాన యూనివర్సిటీ ఉద్యాన పంటలపై నిర్వహించే అవగాహన సదస్సులకు ఈ పరిశోధనా కేంద్రం ముఖ్య భూమిక వహిస్తోందన్నారు. అలాంటి ఉపయోగకరమైన ఉద్యాన విశ్వవిద్యాలయం భూములు హైకోర్టుకు ఇస్తున్న ప్రభుత్వం, ఉద్యాన విశ్వవిద్యాలయానికి కూడా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనైనా లేదా రంగారెడ్డి జిల్లాలో నగరానికి దగ్గరగా 100 ఎకరాలను కేటాయించి, పరిశోధనా కేంద్రం నిర్మించడానికి నిధులు కేటాయించాలన్నారు. త్వరలో తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(తూటా) ప్రతినిధుల బృందం సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలసి వినతిపత్రం అందజేస్తామని తుటా కన్వీనర్ డాక్టర్ సురేశ్ కుమార్‌తో కలసి డాక్టర్ చీనా నాయక్ వెల్లడించారు.

సిటీ టు హంపీ కార్ల ర్యాలీ

- 'రోటరీ' ఆధ్వర్యంలో..


ర్యాలీ సందర్భంగా కారుపై గిటార్ వాయిస్తూ నాట్యం చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

రాజేంద్రనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వర్‌రావు(సీఆర్) ఫౌండేషన్‌లో డయగ్నోసిస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు నిధుల సేకరణ కోసం రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ ఆధ్వర్యంలో శనివారం కార్ ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఉప్పర్‌పల్లి సోలిటర్ ఇంటర్నేషనల్ హైస్కూల్ నుంచి కర్ణాటకలోని హంపీ వరకు 364 కిలోమీటర్లు ఈ ర్యాలీ సాగనుంది. 20 కార్లలో వంద మంది సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో కార్ల వేగం 45 కిలోమీటర్లు మించకుండా ఉంటుంది. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, వాట్సాప్ చాటింగ్ చేస్తు కార్లు నడపవద్దని, అతివేగంతో కార్లు నడపవద్దని, మద్యం సేవించి కార్లు నడపవద్దనే సందేశాలు ఇస్తూ ర్యాలీ సాగుతుందని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ అధ్యక్షుడు అనిల్ రాంచందానీ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మీర్ ముర్తుజా అలీ పాల్గొన్నారు.

మజ్లిస్ మెగా జాబ్‌మేళా విజయవంతం

- అభ్యర్థులను అభినందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ


మెగా జాబ్‌మేళాలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మజ్లిస్ ఆధ్వర్యంలో మల్లెపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో శనివారం నిరుద్యోగ యువత కోసం ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచే కాకుండా పొరుగు జిల్లాలకు చెందిన సుమారు నాలుగువేలమందికి పైగా నిరుద్యోగ యువతీ-యువకులు ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులకు ఆయా సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించి 150 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్టు ప్రకటించి, నియామక పత్రాలు అందించాయి. మరో 550 మంది అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన ఆయా సంస్థల ప్రతినిధులు వారం రోజుల్లో ఇంటర్వ్యూలకు రావాలని సూచించినట్టు మేళా నిర్వాహకులు తెలిపారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ నేతృత్వంలో జరిగిన ఈ మేళాలో హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్‌పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్‌ఒవైసీ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులను అభినందించారు.

హుండీ ఆదాయం లెక్కింపు


వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

పహాడిషరీఫ్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు శనివారం నాలుగు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నాలుగు నెలల పాటు హుండీలో రూ.1,18,354 ఆదాయం వచ్చినట్టు తెలిపారు. దేవాదాయ శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, ఈవో మురళి కృష్ణ, ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకటేష్, సభ్యులు పద్మ శంకర్ గౌడ్, సహదేవ్, కృష్ణ, అశోక్ ముదిరాజ్, నిమ్మల నరేందర్ గౌడ్, తదితరుల పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు.

శ్రీవారి సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి



జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ నగేష్

తిరుమల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ బిందాల్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కిన తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపానికి చేరుకోగా.. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. తర్వాత అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

1,13,524 దరఖాస్తులు


సులేమాన్‌నగర్ డివిజన్‌లో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ రాధారాణి


కార్యక్రమంలో మాజీ మంత్రి పుష్పలీల, నిర్మల్ కుమార్ యాదవ్

రాజేంద్రనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్‌లో జరిగిన ప్రజా పాలనలో శనివారం నాటికి మొత్తం 1,13,524 దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ తెలిపారు. వాటిలో ఆరు గ్యారెంటీలకు సంబంధించి 81,686 దరఖాస్తులు, ఇతర అవసరాల కోసం 31,838 దరఖాస్తులు వచ్చాయన్నారు. సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లలో 20 కేంద్రాల ద్వారా అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించినట్టు తెలిపారు. అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా పాలనలో డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ రాధారాణి కూడా ఎంతో శ్రమించారు. ప్రజా పాలనలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కస్తూరి నరేందర్ ముదిరాజ్, కార్పొరేటర్లు మొంద్ర సంగీత, పి.అర్చన జయప్రకాశ్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు ఎ.సదాలక్ష్మీ, వై.శ్రీధర్, ఎన్.దనుంజయ, కోరని బాల్‌రాజ్, దేశాల భూపాల్, కరణం నారాయణ ముదిరాజ్, అక్కిరాజు రాధేశ్యామ్, దుంబాల ఝాన్సీ ఉమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్: గోషామహల్ నియోజకవర్గంలోని ప్రజా పాలన కార్యక్రమానికి మాజీ మంత్రి పుష్పలీల శనివారం హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారుంటే తహసీల్దార్, జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయవచ్చన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఎం.నిర్మల్ కుమార్ యాదవ్, నాయకులు శ్యామ్ సింగ్, బద్రినాథ్, కిషన్, జయదీప్ యాదవ్, రఘునందన్ యాదవ్ పాల్గొన్నారు.

ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య ఘర్షణ

కార్వాన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎంఐఎం నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఘర్షణకు దిగిన సంఘటన టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సాబెర్‌నగర్‌లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో డబ్బులు తీసుకొని దరఖాస్తులు నింపుతున్నట్టు సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఫిరోజ్‌ఖాన్ ప్రజాపాలన సెంటర్‌కు వెళ్లి ఎంఐఎం నాయకులను నిలదీశారు. తాము ఎవ్వరి వద్ద డబ్బులు తీసుకోలేదని ఎంఐఎం నాయకులు ఘర్షణకు దిగారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.

సెక్షన్ 104(2)ను రద్దు చేయాలి


రాజేంద్రనగర్ డిపో ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు

రాజేంద్రనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): డ్రైవర్లకు ప్రమాదకరమైన భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 104(2) ను రద్దు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో ఎదుట శనివారం కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి ఎస్.కృష్ణ, రాజేంద్రనగర్ బస్సు డిపో కార్యదర్శి వి.చంద్రయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ విషయంలో చేసిన చట్టం డ్రైవర్లకు ఉరితాడు లాంటిదన్నారు. ఈ చట్టంతో డ్రైవర్ల ప్రాణాలకు రక్షణ లేకుండ పోతుందన్నారు. ప్రమాదం జరిగినప్పుడు డ్రైవర్ వాహనాన్ని వదిలివెళ్తే ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 10లక్షల జరిమానా ఏదైతే చట్టంలో ఉందో డ్రైవర్లకు అసంతృప్తిని, ఆవేదనను, అభద్రతా భావాన్ని కలిగించేలా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలోచించి భారత న్యాయ సంహిత సెక్షన్ 104(2)ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హెల్మెట్లు


విద్యార్థులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న ఫహమీద అఫ్జల్

పహాడిషరీఫ్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): స్కూలుకు వెళ్లే చిన్నారుల సౌకర్యార్థం హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని జల్‌పల్లి మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ షేక్ ఫమీద అఫ్జల్ అన్నారు. శనివారం వాదే ముస్తఫా బస్తీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్ ఇండియాస్ హెడ్ ఇంజ్యూరీస్ ఫౌండేషన్, సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను వాహనాలపై తీసుకెళ్లే సమయంలో కిందపడుతూ చిన్నారులకు గాయాలు అవుతుండడం చూస్తుంటామని, ఇలాంటి వారి కోసం సంస్థలు హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అప్పర్ ప్రైమరీ పాఠశాల హెచ్‌ఎం రామానుజన్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మస్రత్, టీచర్లు అర్షియా, చైతన్య, అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి బీఆర్‌ఎస్‌లో అసమ్మతి సెగ


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

పహాడిషరీఫ్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ జల్‌పల్లి మున్సిపాలిటీలో అసమ్మతి సెగ రాజుకుంది. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల సమాచారం ఇవ్వకుండా పక్షపాతం చూపుతున్నారని గతంలో కూడా ఇలాగే వ్యవహరించారని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హామెద్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అంజాద్ ఖాన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో నిర్వహించిన నియోజకవర్గాల నాయకుల సమావేశానికి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హమేద్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అంజాద్ ఖాన్ కొంతకాలంగా తమ పట్ల పక్షపాతం చూపుతున్నారని, ఇదే కొనసాగితే పార్టీలో కొనసాగాలా.. వద్దా అనేది ఆలోచిస్తామన్నారు. కొన్ని సార్లు సమాచారం ఇచ్చినా.. వేదికపై ప్రసంగించే అవకాశం ఇవ్వకుండా అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని గతంలోనూ సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందన్నారు. తాము రెండు దశబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్నామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

శాంతిభద్రతలపై దృష్టి


డీసీపీ సీహెచ్ శ్రీనివాస్

రాజేంద్రనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు. రాజేంద్రనగర్ డీసీపీగా బాధ్యతలు చేపట్టాక ఆయన మొదటి సారిగా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సందర్శించారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ దేశంలోనే టాప్ పోలీస్ స్టేషన్‌గా నిలిచినందున పోలీసు అధికారులు, సిబ్బందిపై బాధ్యత పెరిగిందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి పట్ల చూపెట్టాల్సిన ప్రేమ, సిబ్బంది వ్యవహరించాల్సిన తీరు గురించి ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.

బస్తీలు, కాలనీలు, పాన్ డబ్బాల వద్ద గంజాయి, డ్రగ్స్ తీసుకుంటున్నట్టు తెలిస్తే సెల్: 8712663029కు ఫోన్ వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్‌కు ఏసీపీ బి.గంగాధర్ దగ్గరుండి పోలీస్ స్టేషన్ పరిసరాలను చూపించారు.

డీసీపీకి శుభాకాంక్షలు

రాజేంద్రనగర్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సీహెచ్ శ్రీనివాస్ మళ్లీ డీసీపీగా రావడంతో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పాలిటెక్నిక్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి


విద్యామండలి ఎడిటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఎస్‌ఎస్‌సీ, ఏబీడీఎస్‌వో విద్యార్థి నాయకులు

కార్వాన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ సప్లమెంటరీ పరీక్షలు యధాతథంగా నిర్వహించాలని పీఎస్‌ఎస్‌సీ, ఏబీడీఎస్‌వో విద్యార్థి సంఘాల నాయకులు ఎన్.నాగరాజు, ఎమ్. వెంకటేశ్ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఒక్కసారి మాత్రమే సప్లమెంటరీ నిర్వహించడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి ఎడిటర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలతో మోసం చేసింది బీఆర్‌ఎస్సే..


మాట్లాడుతున్న టీపీసీసీ అధికారి ప్రతినిధి గౌరీ సతీష్

అఫ్జల్‌గంజ్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నెల రోజుల పాలనను కూడా పూర్తి చేసుకోని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని టీపీసీసీ అధికారి ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. శనివారం గోషామహల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలను అబద్దపు హామీలతో మోసం చేశారని అన్నారు. రెండు రోజుల్లో రెండు పథకాలు అమలు చేసి తెలంగాణ ప్రజల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ పార్టీ దిగజారుడు ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 12-13 పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రం నుంచి బహుమానంగా ఇవ్వడానికి నాయకులు కలిసి కట్టుగా పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి లక్ష్మణ్

చాంద్రాయణగుట్ట, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పాతనగర మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను శనివారం రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ ఆవిష్కరించారు. 25 సంవత్సరాలుగా సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను క్యాలెండర్‌లో వివరించారు. కార్యక్రమంలో పాతనగర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బిట్ల హంసరాజ్, మహాసభ ధర్మకర్త మందా సూర్యప్రకాశ్, కె.చంద్రకుమార్, దేవరశెట్టి ప్రభాకర్, అల్లం భానుమూర్తి, శ్రావణ్, కృష్ణ పాల్గొన్నారు.



- యూపీ మాజీ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ జయంతిని పురస్కరించుకొని లతమా ఫౌండేషన్ చైర్మన్ కొంపల మాధవీలత ఆధ్వర్యంలో దారుల్ షిఫాలో పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ మైనార్టీ మోర్చా నాయకుడు ఫిరాసత్ అలీబాకరి తదితరులు

- చార్మినార్, జనవరి 6(ఆంధ్రజ్యోతి)



- గౌలిపురా డివిజన్ అంబికానగర్‌లో సివరేజ్ పైపులైన్ పనులను కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీవాసులు ఆర్.లక్ష్మణ్, శివాజీ, బీజేపీ నాయకులు ఇ.సుమన్‌కుమార్, జి.రఘుకాంత్, బి.రమేశ్ యాదవ్, జమాల్‌పూర్ అశోక్, డి.విక్కీ తదితరులు పాల్గొన్నారు.

- చాంద్రాయణగుట్ట, జనవరి 6(ఆంధ్రజ్యోతి)



- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌ను కొంపల్లిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పాత బస్తీ లాల్‌దర్వాజా మేకల్‌బండకు చెందిన బీజేపీ నేత చెన్నబోయిన కృష్ణయాదవ్, నాయకుడు దినేష్ అంబారే

- బహదుర్‌పురా, జనవరి 6(ఆంధ్రజ్యోతి)

జంగమ్మెట్‌లో శ్రీరాముడి అక్షింతలు


జంగమ్మెట్‌లో శ్రీరాముడి అక్షింతల అందజేస్తున్న భక్తులు

బహదుర్‌పురా, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అయోధ్య శ్రీరాముడి అక్షింతలు శనివారం జంగమ్మెట్ హనుమాన్, అయ్యప్ప ఆలయానికి చేరుకున్నాయి. బీజేపీ నాయకుడు కాటపల్లి గండి స్వామి ఆధ్వర్యంలో భక్తులు శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు కాటపల్లి సర్వేశ్వర్, కడెంరాజు, కాటపల్లి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.



- అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన దివ్య అక్షింతలు జంగమ్మెట్‌లో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు వై.విజయ్‌కుమార్, రాంరెడ్డి, అంబాదాస్ తదితరులు

- బహదుర్‌పురా, జనవరి 6(ఆంధ్రజ్యోతి)

జర్నలిస్టుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం


మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మామిడి సోమయ్య తదితరులు

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, దీర్ఘకాలంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కోరారని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్యను గత ప్రభుత్వం పరిష్కరించకుండా పదేళ్లుగా జాప్యం చేసిందని తెలిపారన్నారు. శనివారం జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, తన్నీరు శ్రీనివాస్, కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, నాయకులు కె.పాండురంగారావు, జె.ఉదయభాస్కర్‌రెడ్డి, యర్రమిల్లి రామారావు తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు. జర్నలిస్టులకు గతంలో మూడు సార్లు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందన్న నమ్మకం ఉందని వారు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో అనేక మంది జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల పెట్టారని, అలాంటి జరగకుండా నిరోధించాలని, రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలు వేయాలని కోరారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయం వాస్తవమేనని, వారి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/3uuOKEL లో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy.comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ, ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ ఇండస్ట్రియల్, మధుభన్ కాలనీ, పద్మశాలిపురం, అప్కోకాలనీ, రామ్‌రామ్ స్కూల్, శివాజీనగర్ ఇండస్ట్రియల్, జల్‌పల్లి ఇండస్ట్రియల్, వెంకటేశ్వర కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

'కాంగ్రెస్ హయాంలో ప్రజల వద్దకే పాలన'

పహాడీషరీఫ్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఎర్రకుంట చౌరస్తాలో గోతుల మయంగా ఉన్న రోడ్డు కారణంగా ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి శనివారం ఆ రహదారిని పరిశీలించారు. సమీపంలోని బస్తీల్లో డ్రైనేజీ సమస్యలను తెలుసుకున్నారు. రోడ్డు సమస్యపై రెండు సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బీ, మున్సిపాలిటీ, అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జల్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ షేక్ జహంగీర్, సాదిక్, అహ్మద్ బామ్,అబ్దుల్ బారీ, అబ్దుల్లా బిన్, అవద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వెళ్లొచ్చే సరికి ఆభరణాలు మాయం

రాజేంద్రనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఆలయానికి వెళ్లొచ్చే సరికి ఆభరణాలు మాయమయ్యాయి. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... అశోక్ బిరాదర్ కుటుంబం రాజేంద్రనగర్ సర్కిల్ పాండురంగానగర్‌లో నివాసముంటోంది. అశోక్ శుక్రవారం డ్యూటీకి వెళ్లగా ఆయన భార్య రేష్మా ఇంటికి తాళం వెసి పక్కింటి వాళ్లకు ఇచ్చి ఆలయానికి వెళ్లింది. తమ పిల్లలు స్కూల్ నుంచి వస్తారని, వారికి తాళాలు ఇవ్వమని చెప్పి వెళ్లింది. శనివారం రేష్మా ఇంట్లోని బీరువాను తెరిచి చూడగా అందులో ఉన్న 20 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. వెంటనే అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ లింగం కేసు నమోదు చేసుకొని క్లూస్ టీమ్ ద్వారా వేలిముద్రలను సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ స్పా సెంటర్లపై పోలీసుల దాడి

కార్వాన్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నానాల్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో జన్నత్, గోల్డెన్ అనే రెండు స్పా సెంటర్లపై సౌత్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్, గుడిమల్కాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడి చేశారు. క్రాస్ మసాజ్ చేస్తున్న ఐదుగురి యువతులతో పాటు ఒక వ్యక్తిని, సెంటర్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ముజీబ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పై నుంచి దూకిన వ్యక్తి..

చాంద్రాయణగుట్ట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తి ఫ్లైఓవర్ పైనుంచి దూకాడు. ఈ సంఘటన శనివారం ఛత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం సాయంత్రం మణికంఠ(40) కందికల్‌గేట్ ఫ్లైఓవర్ పైనుంచి కిందకు దూకాడు. రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతడి పేరు మాత్రమే చెబుతున్నాడు.. ఇతర వివరాలు చెప్పలేకపోయాడు. పోలీసులు మణికంఠను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నాడు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389
కె. అనిల్ కుమార్: 99854 03628


జోస్ అలుక్కాస్ షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

జోస్ అలుక్కాస్ 13వ వార్షికోత్సవ వేడుకలు

బేగంపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బంగారు ఆభరణాల తయారీలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తున్న జోస్ అలుక్కాస్ 13వ వార్షికోత్సవ వేడుకలు గ్రీన్‌ల్యాండ్‌లోని బేగంపేటలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం షోరూంలోని నగలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ బంగారు ఆభరణాల తయారీలో జోస్ అలుక్కాస్‌కు మంచి పేరుందన్నారు. నాణ్యత, స్వచ్ఛత కలిగిన ఆభరణాలను కస్టమర్లకు అందించడం, సరికొత్త డిజైన్లు అందుబాటులోకి తేవడం చాలా సంతోషదాయకమన్నారు. బేగంపేట జోస్ అలుక్కాస్ స్టోర్ మేనేజర్ సనోజ్ మాట్లాడుతూ వేడుకలతో భాగంగా సరికొత్త డిజైన్లను పరిచయం చేస్తున్నామన్నారు. కస్టమర్లకు ప్రతి రూ.50వేల కొనుగోలుపై ఒక గోల్డ్ కాయిన ఉచితమని, డైమండ్స్ కొనుగోలుపై 20శాతం ప్రత్యేక డిస్కౌంట్, వీటితో పాటు ప్లాటినం ఆభరణాల తరుగుపై 7శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలుపై ఒక గిఫ్ట్ ఉచితంగా ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని కస్టమర్లు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

జెడ్సీ మమతకు చెక్..!

కూకట్‌పల్లి, గచ్చిబౌలి జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వంకాయలపాటి మమతకు చెక్ పెట్టారు. ఆమెను ఎన్ఐయూఎం విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు. ఇంత కాలం కూకట్‌పల్లి జోన్‌లో తిరుగులేని అధికారిగా వ్యవహరిస్తూ.. గత ప్రభుత్వ అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆమెపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ప్రజాప్రతినిధుల అండతో సీనియర్లను పక్కన పెట్టి మరీ ఆమెకు పదోన్నతులు కల్పించినట్లు జోరుగా ప్రచారం జరిగింది. 2013 వరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో పని చేసిన మమతను 2013 మే 23న కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్‌గా పదోన్నతి ఇచ్చారు. మూడేళ్లు అక్కడే పని చేసిన ఆమెను శేరిలింగంపల్లి సర్కిల్‌కు బదిలీ చేశారు. 2018లో మూసాపేట సర్కిల్‌కు పంపారు. అక్కడ ఏడాది కూడా పని చేయకుండానే 2019 జులై 31న పదోన్నతి ఇచ్చి.. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నియమించారు.

సీనియర్లను పక్కన పెట్టి..

మమతకు పదోన్నతి ఇచ్చే నాటికి జీహెచ్ఎంసీలో 23 మంది ఆమెకంటే సీనియర్లు పదోన్నతి కోసం వేచి చూస్తున్నారు. వారందరినీ పక్కనపెట్టి మరీ మమతకు పదోన్నతి కల్పించడంతో పాటు ఆమె పని చేసే జోన్‌కే జెడ్సీగా నియమించడంతో అప్పట్లో వివాదం రగిలింది. సీనియర్లు కోర్టుకు వెళ్లేందుకు సిద్ధం కాగా, అప్పటి ప్రభుత్వంలోని ముఖ్య నాయకులు రంగంలోకి దిగి వివాదం రచ్చకెక్కకుండా చక్రం తిప్పినట్లు ప్రచారం జరిగింది. కొంత కాలం క్రితం మమతను ఎల్‌బీనగర్ జోన్‌కు బదిలీ చేస్తూ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను సైతం అదే రోజు రాత్రికి రాత్రే మార్పించుకొని కూకట్‌పల్లి జోన్‌లోనే తిష్ట వేశారని ఆరోపణలు ఉన్నాయి.

అప్పటి ఓ మంత్రి అండదండలు..

మమత డీసీగా శివారులోని మూడు సర్కిళ్లలోనే పని చేశారు. జెడ్సీగా కూడా కూకట్‌పల్లి ప్రాంతానికే వచ్చారు. ఈ మూడు సర్కిళ్లు జీహెచ్ఎంసీకి గుండెకాయ లాంటివి. ఇక్కడి నుంచే భారీ ఆదాయం సమకూరడంతో పాటు, అధికారులకూ పెద్ద ఎత్తున మామూళ్లు అందుతాయని ప్రచారం ఉంది. అయితే, మమత సీనియర్లను కాదని పదోన్నతులు సాధించడం, కీలక పోస్టులో కొనసాగడం వెనుక అప్పటి ప్రభుత్వంలోని ఓ మంత్రి అండదండలే కారణమని అంటుంటారు. ఆమెకు సంబంధించి అన్ని అంశాలనూ సదరు మంత్రి దగ్గరుండి మరీ చూసుకుంటారని చెబుతుంటారు. ఉద్యోగ సంఘాల నాయకురాలిగా గుర్తింపు పొందిన ఆమెకు మంత్రి అండ కొండంత బలంగా పని చేసిందని ప్రచారంలో ఉంది. ఇదే అదునుగా ఆమె పలు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏ ఫైల్ వచ్చినా ఐదు శాతం కమిషన్ ఇస్తేనే సంతకం పెట్టేవారని జీహెచ్ఎంసీలోని ఉద్యోగులే చెప్పారు. అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు అనుకూలంగా వ్యవహరించారని, ఎన్నికల్లోనూ వారికి పూర్తి సహకారం అందించారన్న ప్రతిపక్షాల ఆరోపణలను సైతం లెక్క చేయలేదని అంటుంటారు.

> **మేయర్ సీటుపై కన్ను..!**
>
> కూకట్‌పల్లి జెడ్సీగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఆమె నగర మేయర్ సీటుపై కన్నేసినట్లు ప్రచారం జరిగింది. 2020 ఎన్నికల్లో బాలాజీనగర్ డివిజన్ నుంచి అప్పటి అధికార పార్టీ తరఫున పోటీలోకి దిగనున్నట్లు ప్రచారం జరిగింది. మేయర్ సీటు జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో మమతను కార్పొరేటర్‌గా గెలిపించి.. మేయర్ చేయాలనుకున్న వ్యూహం బెడిసికొట్టిందని బహిరంగంగానే వ్యాఖ్యానించుకున్నారు. దీనిపై ఆమెను సంప్రదించగా, 'అలాంటిదేమీ లేదు. నాపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారు' అంటూ అప్పట్లో కొట్టి పడేశారు.

జెడ్సీలుగా ఐఏఎస్‌లు..

జీహెచ్ఎంసీ పరిధిలో హాట్‌పోస్టులుగా భావించే శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్లుగా ఐఏఎస్‌లను నియమించారు. కూకట్‌పల్లి జోనల్‌కమిషనర్ మమతను ఎన్ఐయూఎంకు బదిలీ చేసి, ఆమె స్థానంలో ఐఏఎస్ అధికారి అభిలాష్ అభినవ్‌ను నియమించింది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని సొంత శాఖ అయిన హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ విభాగానికి పంపించి, ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి స్నేహ షబరీస్‌కు పోస్టింగ్ ఇచ్చింది. వారు సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. జీహెచ్ఎంసీలో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఉన్న వెంకటరమణను మూసీ రీవర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఎస్ఈగా బదిలీ చేశారు. ఎంఆర్‌డీసీఎల్ ఎస్ఈగా ఉన్న మల్లికార్జునుడును ఈఎన్‌సీ విభాగానికి అటాచ్ చేశారు.


కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా 2019 ఆగస్టు 2న బాధ్యతలు స్వీకరిస్తున్న వంకాయలపాటి మమత (ఫైల్)

యువతతో 'గేమ్స్'

(5వ పేజీ తరువాయి)

చేసుకున్నారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం సిటీ సీపీ కొత్త కోట శ్రీనివాస్‌రెడ్డి వివరాలు వెల్లడించారు.

మోసం ఇలా..

డఫాబెట్ ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్ లింక్‌ను సోషల్‌మీడియాలో పంపిస్తారు. తక్కువ సమయంలోనే అధిక లాభాలు పొందొచ్చని, రూ. లక్షల్లో సంపాదించొచ్చని ఆ లింక్ సారాంశం. లింక్‌ను క్లిక్ చేసి జాయిన్ కాగానే గేమింగ్ నిర్వాహకులమంటూ గుర్తుతెలియని వ్యక్తులు లైన్‌లోకి వచ్చి బాధితుడు పెట్టిన బెట్టింగ్ గెలుపొందినట్లుగా చూపించి రెట్టింపు డబ్బులు చెల్లిస్తారు. వాటిని విత్‌డ్రా చేసుకునే అవకాశం సైతం కల్పిస్తారు. అలా బాధితులను ఊబిలోకి దింపి, ఎక్కువ మొత్తం బెట్టింగ్‌లో పెట్టేలా ప్రోత్సహించారు. ఆ తర్వాత డబ్బు గెలిచినట్లు చూపించి విత్‌డ్రా ఆప్షన్ క్లోజ్ చేస్తారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. మరికొన్ని టాస్కులు పూర్తి చేస్తే మొత్తం డబ్బును ఒక్కసారిగా విత్ డ్రా చేసుకోవచ్చని కండీషన్ పెడ్తారు. అలా రూ.లక్షల్లో డబ్బు పెట్టిన తర్వాత మీరు ఓడిపోయారు. మీరు గెలిచిన డబ్బంతా పోగొట్టుకున్నారని చెప్పి స్పందించడం మానేస్తారు.

రూ.70లక్షలు హాం ఫట్

నగరంలోని సోమాజిగూడకు చెందిన బాధితుడు ఈ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి రూ.70లక్షలు కోల్పోయాడు. ఆ తర్వాత మోసపోయానని గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాడు. క్రైమ్స్ జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు డీసీపీ కవిత ధార, ఏసీపీ శివమారుతి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ హరిభూషన్ టీమ్ రంగంలోకి దిగింది. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించగా.. ఆన్‌లైన్ గేమ్ వెబ్‌సైట్‌ను నడిపిస్తూ ఆటగాళ్లను అత్యాశకు లోనుచేస్తున్న టీమ్ వివిధ దేశాల్లో ఉంటున్నట్లు గుర్తించారు. కాగా.. హితేష్ గోయల్ అనే వ్యక్తి ఢిల్లీలో ఉంటూ ఆటలో వచ్చిన డబ్బును వివిధ బ్యాంకు ఖాతాల ద్వారా కొల్లగొట్టి విదేశాల్లో ఉంటున్న సైబర్ నేరగాళ్లకు చేరవేస్తున్నట్లు తేలింది. దాంతో పోలీసులు హితేష్ గోయల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని కార్యాలయంలో ఉన్న రూ.1.40 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. విదేశాల్లో ఉన్నట్లు చెబుతున్న మిగిలిన నిందితులు నిజంగానే విదేశాల్లో ఉన్నారా..? లేక అలా టెక్నికల్ సెట్టింగ్ చేసి పోలీసులను తప్పుదోవ పట్టించారా అనేది తేల్చి వారినీ పట్టుకుంటామని సీపీ తెలిపారు. గేమింగ్ మోసాన్ని వెలుగులోకి తెచ్చిన ఇన్‌స్పెక్టర్ హరిభూషణ్ టీమ్‌ను సీపీ అభినందించారు.

ఇల్లు అమ్ముకోనివ్వట్లేదని
అమ్మ ఊపిరి తీశాడు

ఉప్పల్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ తల్లిని కన్న కొడుకే హతమార్చాడు. పోలీసు కథనం ప్రకారం.. ఉమ్మడి వరంగల్ జిల్లా బురహాన్‌పల్లికి చెందిన కాసవేణి సుగుణమ్మ(65) కొడుకు అనిల్, కోడలు తిరుమలతో కలిసి రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. అక్కడే ఓ ఇంటిని కొనుగోలు చేసి దానిని సుగుణమ్మ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కొడుకు, కోడలు చేసిన ఒత్తిడి మేరకు సుగుణమ్మ ఆ ఇంటిని ఐదేళ్ల క్రితం తిరుమల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. అయితే, ఆ ఇంటిని అమ్ముకుందామని అనిల్, తిరుమల ప్రయత్నిస్తుండగా సుగుణమ్మ అడ్డుకుంటుంది. తాను బతికి ఉన్నంత వరకు ఇంటిని అమ్మేది లేదని తేల్చిచెప్పింది. దీంతో తల్లి అడ్డు తొలగించుకోవాలని భావించిన అనిల్, భార్య తిరుమల, శివ అనే స్నేహితుడితో కలిసి హత్యకు పథకం వేశాడు. ఈ మేరకు శుక్రవారం ఉదయం తిరుమల, శివ కలిసి సుగుణమ్మ నోట్లో చేతి రుమాలు కుక్కి పట్టుకోగా అనిల్ తువ్వాలుతో ఉరి వేసి హత్య చేశాడు. ఆపై, ఏమీ తెలియనట్టుగా.. అమ్మ మరణించిందని బంధువులకు కబురు పంపాడు. అయితే, మృతదేహాన్ని అంత్యక్రియలకు సిద్ధం చేస్తుండగా సుగుణమ్మ శరీరంపై గాయాలను చూసిన ఆమె తల్లి దాసరి ఐలమ్మ(85) మనవడు అనిల్‌ను నిలదీసింది. సరైన సమాధానం రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.. భార్య, స్నేహితుడితో కలిసి తన తల్లిని తానే హత్య చేశానని అనిల్ పోలీసు విచారణలో అంగీకరించాడు.

అనుమానాస్పద స్థితిలో
గృహిణి అదృశ్యం

గుర్తుతెలియని వ్యక్తులకు డబ్బులు ట్రాన్స్‌ఫర్

భర్త ప్రశ్నించడంతో కనిపించకుండా పోయిన వైనం

జీడిమెట్ల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో ఓ గృహిణి అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైంది. జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం ప్రాంతంలోని నెహ్రూనగర్‌కు చెందిన సి.ప్రశాంత్, శ్యామల(31) భార్యాభర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రశాంత్ ఊరెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు శ్యామలకు ఫోన్ చేసి డబ్బులు పంపిస్తే రూ. 40లక్షల విలువ చేసే బంగారం ఇస్తామని మాయమాటలు చెప్పారు. దీంతో తన భర్త ఇంటి నిర్మాణం కోసం దాచిన రూ. 6.5లక్షలు, ఆర్టీజీఎస్ ద్వారా మరో రూ. 85వేలు సైబర్ నేరగాళ్లు చెప్పిన ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేసింది. ప్రశాంత్ ఊరు నుంచి వచ్చిన తర్వాత డబ్బుల విషయం అడగగా జరిగిన విషయం చెప్పింది. ఆమె చెప్పిన నెంబర్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ప్రశాంత్ ఈ నెల 3న మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసేందుకు బయటకు వెళ్లి ఇంటికి రాగా శ్యామలతోపాటు బంగారం కూడా కనిపించలేదు. ఎక్కడ వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. తన భార్య ఆచూకీ కనిపెట్టాలని ప్రశాంత్ జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అయితే, మహిళ ఆచూకీ తెలిసినట్లు కాలనీవాసులు రాత్రి తెలిపారు.

నగర యువతికి రూ. 3.16 కోట్లు టోకరా

(5వ పేజీ తరువాయి)

వస్తాయని నమ్మించాడు. దీంతో ఆమె మొదట కొద్ది మొత్తంలో పెట్టుబడి పెట్టింది. 30 శాతం లాభాలతో రిటర్న్ వచ్చేలా చేశాడు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే రూ. కోట్లు సంపాదించొచ్చు అని ఆమెను నమ్మించాడు. దాంతో ఆమె విడతలవారీగా రూ. 3.16కోట్లు నిందితుడు చూపించిన ఖాతాల్లో వేసింది. ఆ తర్వాత అపరిచితుడు స్పందించడం మానేశాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఇన్‌స్పెక్టర్ గంగాధర్ టీమ్ రంగంలోకి దిగి టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించారు. మహారాష్ట్ర నాగపూర్‌కు చెందిన రోనాక్ తన్నా ముఠా గోవాలో ఉంటూ.. ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. అనంతరం గోవాకు వెళ్లి నిందితున్ని అరెస్టు చేశారు. అతనికి ముంబైకి చెందిన జుడిత్ గోనాసాల్వేస్, సనా మహ్మద్ ఖురేషి సహకరించినట్లు తేల్చారు. ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారు. నిందితుని నుంచి రెండు ల్యాప్‌టాప్‌లు, ఆరు మొబైల్స్, బ్యాంకు ఖాతాల్లో రూ. 20లక్షలు, 15 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాపై దేశవ్యాప్తంగా 83 కేసులు ఉన్నట్లు తేలింది. కాగా, 95 బ్యాంకు ఖాతాల ద్వారా డబ్బులు కొల్లగొట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఆ ఖాతాలన్నీ సాధారణ ప్రజలకు సంబంధించినవని, వాటిని నయానో బయానో సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్నట్లు పోలీసులు తేల్చారు.


సైబర్ క్రైమ్ టీమ్‌ను అభినందిస్తున్న సీపీ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్, డీసీపీ కవిత ధార

ఆస్తులు అమ్మిన డబ్బుతో ఆన్‌లైన్ ట్రేడింగ్..

బాధిత యువతి తల్లిదండ్రులకు కొడుకులు లేకపోవడంతో కూతుళ్లను సెటిల్ చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకు వారు సంపాదించిన ఆస్తులన్నీ అమ్మేశారు. బాధితురాలు వాటాకు వచ్చిన డబ్బును ఆమెకు ఇచ్చారు. హైదరాబాద్‌లో మంచి ఇల్లు కొనుక్కొని సెటిల్ అవ్వాలని సూచించారు. కానీ, అప్పటికే సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కిన బాధితురాలు స్టాక్ మార్కెట్‌లో మంచి లాభాలు వస్తుండటంతో తన వాటాకు వచ్చిన రూ. 3,16,34,764లు సైబర్ కేటుగాడు సూచించిన ఖాతాలో జమ చేసి మోసపోయింది. చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన ఇన్‌స్పెక్టర్ గంగాధర్, సిబ్బంది ఉమ, సునిల్‌కుమార్, సుదర్శన్, నరేష్, అశోక్‌కుమార్, సాయినాథ్‌లను సీపీ అభినందించారు.

కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ప్రమాదం

గ్రానెట్ లోడు దింపుతుండగా.. ● లారీ ఒరిగి బండలు మీదపడి ఇద్దరు కార్మికులు మృతి

పేట్‌బషీరాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఆర్.ఆర్.ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో గ్రానైట్‌లోడ్ దింపుతుండగా.. ఒక్కసారిగా లారీ పక్కకు ఒరిగి గ్రానైట్ బండలు మీదపడటంతో ఇద్దరు కార్మికులు మృతిచెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్.ఆర్.ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ యాజమాన్యం మధ్యప్రదేశ్, జార్ఖండ్‌కు చెందిన కార్మికులను ఇక్కడికి రప్పించి భవన నిర్మాణ పనులు చేయిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గుజరాత్ నుంచి లారీ (ఎంహెచ్ 24ఎబి8157) గ్రానెట్ లోడ్‌తో కొంపల్లి మున్సిపల్‌లో ఆర్ఆర్ఆర్ భవన నిర్మాణాల వద్దకు వచ్చింది. అయితే, శనివారం తెల్లవారుజామున మధ్యప్రదేశ్‌కు చెందిన సీతాశరణ్ బాసోర్(45), జార్ఖండ్‌కు చెందిన లకెన్‌బంక్(25) మరి కొంతమంది కార్మికులను లారీలో నుంచి గ్రానెట్స్ బండలను దింపాలని సంస్థ యాజమాన్యం ఆదేశించింది. ఇద్దరు కార్మికులు బండలను దించేందుకు లారీపైకి ఎక్కారు. బండలు మధ్యలో సపోర్టుగా ఉన్న రెండు కర్రలను తీసి వేయడంతో బండలన్నీ ఒకవైపు జరిగాయి. ఆ బరువుకు లారీ ఒక్కసారిగా ఒక వైపునకు ఒరిగింది. దీంతో లారీలో ఉన్న ఇద్దరు కార్మికులు బండల మధ్యలో ఇరుక్కున్నారు. బండలు మీద పడడంతో మెడ, ఛాతిపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన తోటి కార్మికులు, యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు కార్మికుల సాయంతో కార్మికులపై పడ్డ బండలను తొలగించి వారిని బయటకు తీశారు.

అనంతరం ఇద్దరినీ సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ వారు మృతి చెందారు. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తెలిపారు.


మృతి చెందిన కార్మికులు

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 6.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 2.30PM
LIGHT HOUSE CINE MAGIC 9989776611

విజయవంతమైన 2వ వారం
తగ్గించిన టికెట్ రేట్లతో డెవిల్ చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

RE-RELEASE BLOCKBUSTER




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విజయవంతమైన 6వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
HINDI VERSION

విజయవంతమైన 5వ వారం



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - అత్తాపూర్ 11.15,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30

సండే సెలబ్రిటీ



సంక్రాంతి వచ్చేస్తోంది. పల్లెలు, పట్టణాలు పండగ వాతావరణాన్ని సంతరించుకొంటుంటే.. కొత్త చిత్రాల విడుదలకు థియేటర్లు సిద్ధమవుతున్నాయి. ఎప్పటిలానే ఈసారి కూడా మహేష్, వెంకటేష్, నాగార్జున తదితర పెద్ద హీరోల సినిమాలు సంక్రాంతి బరిలో పోటీపడుతున్నాయి. అదే సమయంలో చిన్న చిన్న వివాదాలూ చెలరేగుతున్నాయి. ఈ నేపథ్యంలో 'సితార ఎంటర్‌టైన్‌మెంట్స్' అధినేత... **నాగవంశీని** 'నవ్య' పలుకరించింది.

మాకు తెలియందేదో ప్రేక్షకులకు తెలుసు

ఈమధ్య సోషల్ మీడియాలో 'గుంటూరు కారం'పై రకరకాల వివాదాలు చెలరేగుతున్నాయి. కారణమేదైనా ఉందా?

మాకు సోషల్ మీడియాతో ఎటువంటి సమస్య లేదు. అభిమానులు, ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తున్నారు. అయితే కొందరు పనిగట్టుకొని ఫేక్ న్యూస్‌ను క్రియేట్ చేస్తున్నారు. మహేష్, త్రివిక్రమ్ సినిమా అనే సరికి అంచనాలు భారీగా ఉంటాయి. ఎక్కువమంది చదువుతారు. వ్యూస్ పెరుగుతాయి. ఈ వార్తలకు స్పందిస్తే.. అవి నిజమనుకుంటారు. లేకపోతే హంగామా చెలరేగుతుంది. ఉదాహరణకు పూజా హెగ్డేకు తేదీలు కుదరలేదు. దాంతో ప్రాజెక్టు నుంచి వైదొలగారు. అదే విధంగా సినిమాటోగ్రాఫర్ వినోద్‌గారు కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల పని చేయలేకపోయారు. ఇవి తప్ప మిగిలినవన్నీ అబద్ధాలే! కొందరు 'హీరోకు... డైరెక్టర్‌కు పడలేదని'.. 'కథ కాపీ' అని రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. ఈ సినిమా పాటలు చూస్తే... మహేష్ గారు ఈ ప్రాజెక్టులో ఎంత ఇన్వాల్వ్ అయ్యారో తెలుస్తుంది.

మీరు, దిల్‌రాజుగారు సోషల్ మీడియాలో వచ్చే సినిమా రివ్యూలపై ఇటీవల స్పందించారు కదా!

రివ్యూలపై గొడవ ఎప్పటి నుంచో ఉంది. కానీ ఈమధ్య మేమిద్దరం మాట్లాడటానికి ఒక కారణముంది. నా ఉద్దేశంలో తెలుగు సినిమా పరిశ్రమ ప్రస్తుతం ఒక కఠినమైన ప్రయాణం మొదలు పెట్టింది. ఇంతకు ముందులా ఓటీటీ కంపెనీలు అన్ని సినిమాలూ కొనటంలేదు. చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాయి. హిందీ మార్కెట్, శాటిలైట్ మార్కెట్‌ల ద్వారా వచ్చే ఆదాయం దాదాపు జీరో అయిపోయింది. థియేటర్ల ద్వారా వచ్చే ఆదాయంపైనే సినిమాలు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇలాంటి సమయాల్లో నెగెటివ్ రివ్యూలవల్ల తెలియని హాని జరుగుతోంది. అందువల్ల రివ్యూలను విడుదలైన రోజు ఉదయం కాకుండా... మూడు షోల తర్వాత సాయంత్రం ఇవ్వమని అడుగుతున్నాం.

సోషల్ మీడియాలో వచ్చే రివ్యూలకు ప్రేక్షకులు ప్రభావితమయిపోతారా?

రివ్యూలు చదివి సినిమాలు చూస్తారనే విషయాన్ని నేను కూడా పూర్తిగా అంగీకరించను. అయితే ప్రేక్షకులు ఒక అభిప్రాయానికి రాకముందే జడ్జిమెంట్ ఇచ్చేయటంవల్ల సినిమాకు హాని కలుగుతుంది కదా. ప్రేక్షకులకు కూడా ఒక అవకాశం ఇవ్వాలి కదా! ఒక ఉదాహరణ చెబుతాను... 2023లో బ్లాక్‌బస్టర్ సినిమాలకు ఎక్కువమంది మంచి రివ్యూలు ఇవ్వలేదు. అయినా ఆ సినిమాలు పెద్ద హిట్ అయ్యాయి కదా! నా ఉద్దేశంలో ఒక సినిమా హిట్ అవ్వాలన్నా... ఫట్ అయినా ప్రేక్షకులదే ప్రధాన పాత్ర. సినిమాను జడ్జ్ చేయటం ప్రేక్షకులకు తెలిసినంతగా ఎవ్వరికీ తెలియదు. మొదటి పోస్టర్, ట్రైలర్ రిలీజ్ అయిన వెంటనే 'చూడాలా? వద్దా?' అనేది ప్రేక్షకులు నిర్ణయించుకుంటున్నారు. మాకు తెలియంది ఏదో ప్రేక్షకులకు తెలుసు. అందుకే వారు మంచి ఓపెనింగ్స్ ఇచ్చిన సినిమాలు హిట్ అవుతున్నాయి. ఇవ్వనివి పోతున్నాయి.

సినిమా బిజినెస్ ఇంత రిస్కీగా ఉన్నప్పుడు కొన్ని నిర్మాణ సంస్థలు ఎక్కువ సినిమాలు ఎలా చేయగలుగుతున్నాయి?

కొవిడ్ సమయంలో, ఆ తర్వాత... ఓటీటీలో సినిమాలు చూసేవారి సంఖ్య బాగా పెరిగింది. కొవిడ్ సమయంలో ఓటీటీ కంపెనీలు ఎక్కువగా సినిమాలు కొనటం మొదలుపెట్టాయి. దీంతో ఎక్కువ సినిమాలు తీయటం మొదలుపెట్టారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఓటీటీ కంపెనీలు ఆచితూచి సినిమాలు కొంటున్నాయి. కొన్ని సినిమాలే ఎందుకు కొంటున్నారనే విషయం మనకు తెలియదు. మనకు వాళ్లు చెప్పరు. అంతే కాకుండా హిందీ మార్కెట్, శాటిలైట్ రైట్స్‌వల్ల ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. దీనివల్ల నా ఉద్దేశంలో ఈ ఏడాది సినిమాల సంఖ్య తగ్గుతుంది. కథాబలం ఉండి... ఓటీటీకి ఎంత వస్తుంది? హిందీకి ఎంత వస్తుంది? శాటిలైట్‌కు ఎంత? అనే విషయాలు చూసుకొనే సెట్స్ మీదకు వెళ్తారు. కంటెంట్ మీద నమ్మకం ఉంటేనే ప్రేక్షకులకు నచ్చుతుందనే ఆలోచనతో సినిమా తీయాల్సిన పరిస్థితులు వచ్చేశాయి. థియేటర్స్ నుంచి వచ్చే ఆదాయమే సినిమాకు ప్రధానమైన వనరుగా మారుతోంది. అంతే కాదు... భవిష్యత్తులో ప్రేక్షకులను మాత్రమే దృష్టిలో పెట్టుకొని సినిమాలు తీస్తే సరిపోదు. ఓటీటీ కంపెనీలను కూడా దృష్టిలో పెట్టుకొని తీయాలి.



ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు బరిలో ఉన్నాయి. ఒకటి (ఈగల్) వెనకడుగు వేసింది. 'హనుమ' సినిమా థియేటర్లకు సంబంధించి వివాదాలు చెలరేగుతున్నాయి. వీటిని ఎలా అర్థం చేసుకోవచ్చు?

'ఈగల్' వెనకడుగు అనే మాట నేను అంగీకరించను. పండుగకు ఐదు సినిమాలు ఉన్నాయి కాబట్టి వేరే డేట్స్ చూసుకుంటే బావుంటుందని ఛాంబర్... నిర్మాతలు అందరినీ కోరింది. విశ్వప్రసాద్‌గారు, రవితేజగారు అంగీకరించి 'ఈగల్'ను పోస్ట్‌పోన్ చేశారు. ఇది పరిశ్రమకు మంచి పరిణామం. ఇక థియేటర్లకు సంబంధించిన విషయాలపై నేను మాట్లాడను.

ఈ సంక్రాంతికి 4 సినిమాలు బరిలో ఉన్నాయి. ఒకటి(ఈగల్) వెనకడుగు వేసింది. 'హనుమాన్' సినిమా థియేటర్లకు సంబంధించి వివాదాలు చెలరేగుతున్నాయి.. వీటిని ఎలా అర్థం చేసుకోవచ్చు?

'ఈగల్' వెనకడుగు వేసిందనే అనే మాట నేను అంగీకరించను. పండుగకు ఐదు సినిమాలు ఉన్నాయి కాబట్టి వేరే డేట్స్ చూసుకుంటే బావుంటుందని ఛాంబర్.. అందరు నిర్మాతలనూ రిక్వెస్ట్ చేసింది. విశ్వప్రసాద్‌గారు, రవితేజగారు అంగీకరించి ఈగల్‌ను పోస్ట్‌పోన్ చేశారు. ఇది పరిశ్రమకు మంచి పరిణామం. ఇక థియేటర్లకు సంబంధించిన విషయాలపై నేను మాట్లాడను. కానీ విఎమ్మల్ని ఒక ప్రశ్న వేస్తాను. "మీరు పండగకు సినిమాకు వెళ్లాలంటే దేనికి వెళ్తారు?". కచ్చితంగా పెద్ద హీరో సినిమాకే వెళ్దామనుకుంటారు. ఈ సారి ఎక్కువ మంది మహేష్‌బాబు సినిమాకే వెళ్లాలనుకుంటారు. ఆయనను చూసిన తర్వాతే మిగిలిన వాళ్లను చూడాలనుకుంటారు. అలాంటప్పుడు ఎవరికి ఎక్కువ థియేటర్లు ఇవ్వాలి? ఇదంతా డిమాండ్ అండ్ సప్లై. దీనిలో ఎవరినీ మోసం చేసింది లేదు.. తొక్కేసిందీ లేదు. ఎక్కువ మంది చూడాలనుకుంటారు కాబట్టే వాళ్లను పెద్ద హీరోలంటారు.. వారికి ఎక్కువ క్రేజ్ ఉంటుంది.

> త్రివిక్రమ్-మహేష్ కాంబినేషన్‌లో 12 సంవత్సరాల తర్వాత సినిమా వస్తోందని ప్రేక్షకులు ఎంతో ఎదురుచూస్తున్నారు. మాది అచ్చమైన తెలుగు సినిమా. మహేష్ గారిని చూడటానికి రెండు కళ్లూ చాలవు. త్రివిక్రమ్ గారి పెన్ అద్భుతం. ఈ సంక్రాంతికి ప్రేక్షకులకు అన్ని రుచులూ ఉన్న పెద్ద విందును అందిస్తున్నాం. ఇక ఈ సినిమా నిర్మాణంలో మహేష్‌గారు అందించిన సహకారం అద్భుతం. ఆయనతో అన్ని విషయాలూ స్వేచ్ఛగా చెప్పగలుగుతాం.

సంబంధం లేదు...

కొందరు మాపై కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అలాంటిదే 'కీర్తికిరీటాలు' నవలతో పోలిక. నేను ఆ నవల చదవలేదు. నేను ఈ వార్తలు సోషల్ మీడియాలో రావటం మొదలుపెట్టిన తర్వాత బాబాయ్ ('హారిక-హాసిని క్రియేషన్స్' రాధాకృష్ణ)ను అడిగాను. "దానికి... దీనికి అసలు సంబంధం లేదురా" అన్నాడు బాబాయ్.

> **2024లో...**
> గుంటూరు కారంతో ఈ ఏడాది మొదలవుతోంది. 'డీజే టిల్లు స్క్వేర్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి', బాలకృష్ణ గారు, రవితేజ గారి సినిమాలు... ఇలా ఒక దాని తర్వాత మరొకటి ఉన్నాయి. వీటితో పాటుగా ఒక హైస్కూల్ రొమాన్స్ స్టోరీ కూడా ప్లాన్ చేశాం.

● సీవీఎల్ఎన్ ప్రసాద్

భరద్వాజీయం



ఇది సెన్సార్‌బోర్డు 'వ్యూహ'మా?

ఈ మధ్య సినిమాలు చూస్తుంటే సెన్సార్ బోర్డు... నిబంధనల్ని మార్చిందేమో అనిపిస్తోంది. ఒకవేళ కొత్త నిబంధనలు ఏమన్నా తీసుకువచ్చిందేమో... నాకైతే తెలియదు. ఎందుకంటే ఈ మధ్య సినిమాల్లో వయొలెన్స్ బూతులు 'కట్స్' లేకుండా అలాగే వచ్చేస్తున్నాయి. ఇవన్నీ సమాజం మార్పుతో ఏర్పడిన పరిస్థితులు అయ్యుండవచ్చు. కానీ మా రోజుల్లో సెన్సార్ బోర్డు చాలా కఠినంగా వ్యవహరించేది. మనిషిని పోలిన మనిషిని పెట్టినా... ఎవరైనా జీవించివున్న ప్రముఖుల పేరు వాడినా అనుమతించేవారు కాదు. అప్పట్లో ఒక సినిమాలో ఎన్టీఆర్ గారు... సత్యనారాయణకు సత్యసాయిలా గెటప్ వేశారు. దానికి సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలిపింది. నాలుగైదు నెలలు పోరాడి, చివరకు మార్పులు చేసి దాన్ని వదిలారు. అలాగే ఫ్యామిలీ ప్లానింగ్, ఎమర్జెన్సీ మీద, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మీద విమర్శనాత్మకంగా రామారావు గారు చాలా చిత్రాలు తీశారు. మాదాల రంగారావు గారు ఓ సినిమా విడుదల కోసం ఏడాదికి పైగా కోర్టుల చుట్టూ తిరిగారు. ఆర్ నారాయణమూర్తి గారు కూడా తన రెండు మూడు చిత్రాలకు అలానే కోర్టుకు వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకున్నారు. నా 'మన్మథ సామ్రాజ్యం'లో 'పీఎం, ఎఫ్ఎం' అనే రెండు పదాలు వాడామని సెన్సార్ బోర్డువాళ్లు నన్ను ఆరు నెలలు తిప్పారు. చివరకు ఆ పదాలు తీసేదాకా ఒప్పుకోలేదు. 'మినిస్టర్' అనచ్చు కానీ, ఫైనాన్స్, ప్రైమ్ మినిస్టర్ అని వాడకూడదన్నారు. తరువాత 'స్వర్ణక్క'లో 'రాస్కెల్' అంటే... ముఖ్యమంత్రి అలాంటి భాష వాడకూడదని ఆ పదం కట్ చేయమన్నారు. అప్పట్లో అంత కఠినంగా వ్యవహరించేవారు సెన్సార్ బోర్డువారు. ఇప్పుడైతే 'రాస్కెల్' కాదు... అసలు ఆ 'నాలుగు అక్షరాల ఆంగ్ల పదం' లేకుండా సినిమాలో మగవాళ్లు, ఆడవాళ్లు మాట్లాడుకోవడం లేదు. ఆ పదం లేకపోతే మోడ్రన్‌గా అనిపించుకోదని భావిస్తున్నట్టున్నారు.

ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే... ఇటీవల కొన్ని చిత్రాలు వస్తున్నాయి. జీవించివున్న రాజకీయ నాయకుల వేషధారణలో, వాళ్ల పేర్లనే పెట్టి, వాళ్ల మీదే సినిమాలు తీస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయం. గతంలో మేం ఫిలిమ్ చాంబర్‌లో ఉన్నప్పుడు 'చిరంజీవి' అని ఒక టైటిల్ రిజిస్ట్రేషన్‌కు వచ్చింది. 'చిరంజీవి గారు ఒక సెలబ్రిటీ. మీ సినిమాలో ఏం చూపిస్తారో మాకు తెలియదు కాబట్టి ఆయన నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకురండి. అప్పుడు టైటిల్ రిజిస్టర్ చేస్తాం' అని చెప్పాం. సెన్సార్ బోర్డు కూడా వారికి అదే సూచించింది.

కానీ ఇప్పుడు ఏంచేస్తున్నారు? ఆ మధ్య 'యాక్సిడెంటల్ ప్రైమ్‌మినిస్టర్' అని మాజీ ప్రధాని మన్‌మోహన్‌సింగ్ గారి మీద ఎవరో సినిమా తీశారు... అచ్చం ఆయనలానే గెటప్ వేసి. అలానే 'లక్ష్మీస్ ఎన్టీఆర్' కూడా. ఇప్పుడు 'వ్యూహం'. కోర్టు కేసులతో ఆగినట్టుంది.

భావప్రకటనా స్వేచ్ఛ అనేది వంద శాతం అందరికీ ఉంటుంది. ఏది కావాలనుకొంటే అది చెప్పచ్చు. ఏది కావాలనుకొంటే అది తీయచ్చు. అయితే ఎదుటివాడికి కూడా అదే హక్కు ఉంటుంది కదా. మన హక్కులను మనం పరిరక్షించుకోవాలని ఎలా అనుకొంటున్నామో... ఎదుటివారి హక్కులకు మనవల్ల భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కదా. రాజకీయ నాయకుల విషయమే తీసుకొందాం... ఒక నాయకుడు నాకు నచ్చవచ్చు. మీకు నచ్చకపోవచ్చు. నేను అనుకున్న నాయకుడు మంచివాడు అయ్యుండచ్చు... మీరు అనుకున్న నాయకుడు దుర్మార్గుడై ఉండవచ్చు... నా దృష్టిలో. అలాగే మీ కోణంలో అది రివర్స్ అవ్వచ్చు. మన దృక్కోణాన్ని తెలియజేయడానికి వేదిక సినిమా కాదు. విడిగా బహిరంగ సభల్లోనే, మరెక్కడో ఆ పార్టీల తరుఫున వెళ్లి, మన అభిప్రాయాన్ని చెప్పవచ్చు. ఎవరినైనా విమర్శించవచ్చు. కానీ... దాన్ని తీసుకువచ్చి సినిమాల్లో పెట్టడంవల్ల కలిగే ప్రయోజనం ఏంటి? గతంలో ఎన్టీఆర్ గారి మీద చాలా చిత్రాలు తీశారు. ఒక సంవత్సరంలో నాలుగైదు సినిమాలు ఆయనపై వచ్చాయి. అయినా ఆ ఏడాది ఎన్టీఆర్ ఎన్నికల్లో గెలిచారు. వాటివల్ల ఆయనకు నష్టమేం జరగలేదు. మొన్న 'యాత్ర', 'కథానాయకుడు' తదితర బయోపిక్స్ తీశారు. మరి వీటిల్లో వాళ్ల గెటప్‌లతోనే చేశారు కదా అని మీరు అడగవచ్చు. బయోపిక్స్ అనుకున్నప్పుడు సంబంధిత కుటుంబ సభ్యుల అనుమతి తీసుకొంటారు. ఇప్పుడు కూడా ఎవరి కథైతే చెబుదామనుకున్నారో... వాళ్ల కుటుంబాల



సమ్మతితో చేసుకోవచ్చు. ఆ తరువాత మీకు నచ్చింది తీసుకోవచ్చు. అలాకాకుండా వాళ్ల అనుమతి లేకుండా... వాళ్లను పోలిన మనుషులనే పెట్టి, వాళ్ల పేర్లే పాత్రలకు పెట్టి, వాళ్లను మనం కించపరచడం ఎంతవరకు సబబు? ఆ హక్కు మనకు ఉందా? అలాంటి చిత్రాల విడుదలకు సెన్సార్ అనుమతించవచ్చా? నాకు తెలిసినంతవరకు ఆ అవకాశం లేదు. కానీ సెన్సార్‌వారు ఓకే చెబుతున్నారు.

సినిమా అనేది అందరూ చూసేలా ఉండాలి. అప్పుడైతేకానీ సినిమాకు డబ్బు రాదు. మనం ఒక పార్టీకో, ఒక వర్గానికో చెందినవారం కాదు. అలాంటప్పుడు ఒక వర్గాన్ని ఆకాశానికెత్తుతూ... రెండో వర్గానికి దూరంగా ఉండడం అవసరమా? దానివల్ల మనకు వచ్చేదేమైనా ఉంటుందా? బహుశా ఒక పార్టీ నాకు... మరో పార్టీ మీకు డబ్బు ఇచ్చివుండవచ్చు... సినిమా చేయమని. అలా తీసినందువల్ల డబ్బు పోవడం తప్పిస్తే ఏ ప్రయోజనమూ ఒనగూరదు. ఎందుకంటే మనం మన చిత్రం ద్వారా ఏదైతే చెప్పదలుచుకున్నామో అవన్నీ యూట్యూబ్‌ల్లో కనిపిస్తాయి. మనం తీసుకొనేది కూడా అక్కడి నుంచే కదా. కొత్తగా కథలైతే రాసేది ఉండదు. ఒకవేళ తీసినా వాళ్ల పేర్లు పెట్టకుండా సెటైరికల్‌గా చేసుకోవచ్చు. కానీ ఒకరిని కించపరిచే సినిమాలవల్ల పరిశ్రమపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిజానికి ఇలాంటి చిత్రాలతో పరిశ్రమకు ఎలాంటి సంబంధం ఉండదు. కానీ బయటివారికి అవేవీ తెలియవు కదా. ఎవరో వచ్చి మీరెందుకు ఆపలేదని అడుగుతాడు. ఇంకొకొరు ఇంకోటేదో అంటారు.

కనుక ఈ తరహా ముద్ర పరిశ్రమపై పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఒక సినిమా తీస్తున్నామంటే... అది ప్రజల్లోకి వెళ్లాలి. బాగా ఆడాలి. అప్పుడే డబ్బులు వస్తాయి. అదే సమయంలో సామాజిక బాధ్యత కూడా మనపై ఉంటుందని గ్రహించాలి. లేదు... 'నా డబ్బు... నా ఇష్టం. నాకు సామాజిక బాధ్యత లేదు. దానికోసం నేను ఇక్కడికి రాలేదు. నా ఇష్టం వచ్చింది నేను చేస్తాను' అనుకొంటే చేసుకోవచ్చు. అయితే దానివల్ల ఏ రకంగానూ లాభం ఉండదు... నష్టమే తప్ప.


సాధారణంగా ఇక్కడకు ఒక ప్యాషన్‌తో వస్తాం. ఒక ప్యాషన్‌తో సినిమాలు తీస్తాం. ఆ ప్యాషన్ చచ్చిపోయి... ద్వేషాన్ని పెంచుకొంటూ... ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం అనేది ఎవరికీ ఆమోదయోగ్యం కాదు. అదే సమయంలో ఎన్టీ రామారావు గారు చెప్పినట్టు... ఇటువంటి సినిమాలను అసలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఎక్కడో విన్నాను... అప్పట్లో రామారావు గారి మీద ఏదో సినిమా చేసినందుకు కోట శ్రీనివాసరావును జనం కొట్టారని. ఆ తరువాత రామారావు గారికి ఎక్కడో కోట ఎదురుపడి మన్నించమని అడిగితే... 'ఏం పర్లేదు బ్రదర్' అంటూ స్పోర్టివ్‌గా తీసుకున్నారట. అలాగే ఎక్కడో కృష్ణగారు కలిస్తే... 'నా మీద ఇంకా ఎన్ని సినిమాలు తీస్తావ్' అని అడిగారట. అలా క్రీడాస్ఫూర్తితో ఉండాలి కానీ... కోర్టులకు వెళ్లి, కేసులు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే... ప్రచార ఆర్భాటమే కానీ ఆ సినిమాలవల్ల కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. తీసేవాళ్లకు తీయడం దండగ. వాటి మీద కోర్టుల చుట్టూ తిరగడం అంతకంటే దండగ. ఇరువురికీ సమయం వృథా తప్ప మిగిలేదేమీ ఉండదనేది నా అభిప్రాయం.

విడాకుల వేడుక

తొంభైల్లో వచ్చిన 'ఆహ్వానం' సినిమా గుర్తుందిగా! అందులో కథానాయిక... తన విడాకులను వేడుకగా జరిపేందుకు అతిథులను ఆహ్వానిస్తుంది. అప్పట్లో ఆ కొత్త కాన్సెప్ట్ కాస్త వింతగా అనిపించినా... అది 'రీల్ లైఫ్' అని సరిపెట్టేసుకున్నాం. కానీ ఇప్పుడు... చైనాలో సరిగ్గా అలాంటి 'సన్నివేశ'మే ఒకటి చోటు చేసుకుంది. చైనా గ్వాంగ్‌డంగ్ ప్రావిన్స్‌కు చెందిన 34 సంవత్సరాల సంగ్... తన నాలుగేళ్ల వైవాహిక జీవితానికి విడాకులతో ఘనంగా వీడ్కోలు పలికింది. ఊరంత పందిరి వేసి... ఊరూవాడను పిలిచి... మేళతాళాలతో పెళ్లి చేసుకోవడం చూస్తూనే ఉంటాం. కానీ భర్తతో బంధాన్ని తెంచుకున్న సందర్భాన్ని కూడా అంతే వైభవంగా, ఉత్సవంలా చేసుకుంది సంగ్. బడా బ్యానర్లు కట్టి, బంధువులు, సన్నిహితులను పిలిచి, భారీ స్థాయిలో ఖరీదైన పార్టీ ఒకటి ఏర్పాటు చేసింది. 'ఇక్కడితో ఈ వివాహ బంధం ముగిసింది' అంటూ తాటికాయంత అక్షరాలతో రాయించి... అతిథులతో తన ఆనందాన్ని పంచుకుంది.

అంతటితో అయిపోలేదు... పెళ్లికే కాదు విడాకుల వేడుకకూ కొన్ని ఆచారాలు

వైరల్



ఉంటాయంటూ... కొత్త సంప్రదాయానికి తెర తీసింది. మండుతున్న తొట్టిలో నుంచి అడుగు బయటకు పెట్టడం... తలపై ఆకులు పెట్టి స్నానం ఆచరించడం... ఇలా ఎన్నో ఉన్నాయి ఆ వేడుకలో. చివరకు అందరూ కలిసి 'బ్రేకప్ హ్యాపీ' అంటూ పాట పాడి... పంచభక్ష పరమాన్నాలతో విందు ఆరగించి... సంబరాలు జరుపుకున్నారు. అతిథులు బహుమతులతో సంగ్‌ను ఆశీర్వదించి వెళ్లారు. ఈ 'రియల్ లైఫ్' రీల్‌ను సంగ్ ఇటీవల తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. ఇక అక్కడి నుంచి లక్షల షేర్లు... లెక్కకు మించి లైక్‌లతో ఆమె ఇన్‌స్టా సూపర్ హిట్ అయింది. రాత్రికి రాత్రే ఒక సెలబ్రిటీ హోదా రావడంతో సంగ్ సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది.



మాధ్యమం కాదు.. ప్రతిభే ముఖ్యం!

సీరియల్ నటిగా ఆమె హిందీలో పాపులర్. అక్షర, కొమాలికా.. అనే పాత్రల పేర్లు.. సీరియల్స్ వీక్షించే వారికి నోటెడ్. ఇండియన్ ఐడల్, బిగ్‌బాస్ లాంటి రియాలిటీ షోలో పేరు తెచ్చుకున్న ఈ ప్రతిభాశాలి పేరు హినా ఖాన్. కశ్మీర్‌లో పుట్టి పెరిగిన హినా ఖాన్ గురించి కొన్ని విశేషాలివే..

హినాఖాన్ ఇన్‌స్టాలో 19 మిలియన్ల ఫాలోవర్లున్నారు. ఆమెకు బుల్లితెర ప్రేక్షకుల ఫాలోయింగే.. ఇంతలా సోషల్ మీడియాలో పేరు తెచ్చిపెట్టింది. సినిమా కథానాయికగా ఏమాత్రం తీసిపోని క్రేజ్ ఆమెది.

బుల్లితెర అవకాశం..

'ఢిల్లీలో చదివేదాన్ని. నా స్నేహితురాలు వెళ్లమంటే.. ఒక ప్రొడక్షన్ హౌస్ వాళ్లను వెళ్లి కలిశా. టీవీ వాళ్లు 'ఇండియన్ ఐడల్' అవకాశం ఇచ్చారు. ఆ వెంటనే ఓ సీరియల్ ఆడిషన్‌లో పాల్గొన్నా. నా పని చేసుకుంటుంటే.. 'ఎంపికయ్యావు' అని కబురొచ్చింది. అలా ఆ సీరియల్ షూటింగ్ కోసం ముంబై వెళ్లా. ఆ సీరియల్ పేరు.. 'ఏ రిషితా క్యా కేల్‌తా హై'. ఆ పాత్ర పేరు అక్షర. షూటింగ్ జరుగుతూనే ఉంది. నా పాత్రకు మంచి పేరొచ్చింది. ప్రతిరోజూ కొత్త విషయం తెలుసుకునే దాన్ని. రోజురోజుకూ పాపులారిటీ పెరిగింది. అలా ఆ సీరియల్ ఎనిమిదేళ్లు నడిచింది. ఆ తర్వాత వెనక్కి చూసుకుంటే నేనేనా? అనిపించిందంటుంది హినా.



అలా.. లక్ష్యం కోసం!

హినాఖాన్‌కు ఎలాంటి సినిమా నేపథ్యం లేదు. ఈ ఫీల్డ్‌లో ఎవరూ లేరు. ఆమె ప్రతిభనే ముందుకు తీసుకెళ్లింది. 'మాధ్యమం ఏదన్నది కాదు.. ప్రతిభే ముఖ్యం' అంటుంది. ఖత్రోంకీ కిలాడీ, బిగ్‌బాస్ 11 లాంటి షోలతో యూత్‌లో క్రేజ్ సంపాదించింది. ఆ తర్వాత 'కసౌతి జిందగీ కే' సీరియల్‌లో కొమలిక పాత్ర జనాలకు దగ్గరైంది. ఆ తర్వాత బిగ్‌బాస్ 14 రియాలిటీషోలో కనిపించింది. 'అసలు ఇతర అవకాశాలు తీసుకునేంత ఖాళీగా లేను. తెలీకుండానే పదిహేనేళ్ల పాటు గడిచిపోయాయి' అంటుంది హినా. బాగా నటించాలనే లక్ష్యంతోనే పని చేసిందామె. 'టెలివిజన్ తర్వాత ఓటీటీ డిఫరెంట్. స్టీరియోటైప్‌ను మార్చేసింది. ఇప్పుడు ఓటీటీలో మంచి కథలొస్తున్నాయి. పైగా ప్రేక్షకులకు ఆప్షన్స్ పెరిగాయి. అందువల్లనే కంటెంట్ ఉండేవే నిలబడతాయి' అంటుంది హినా.


అలా ఒత్తిడి చిత్తు..

సీరియల్స్‌తో పాటు 'హ్యాక్డ్', 'అన్‌లాక్' చిత్రాల్లో నటించింది. రెండు చిత్రాలను నిర్మించింది. 'ఎక్కడైనా, ఏ వృత్తిలో అయినా ఒత్తిడి ఉంటుంది. ఇక్కడ కూడా అంతే. అయితే ఒత్తిడిని తగ్గించుకోవటానికి కుటుంబంతో కలిసి విహారయాత్రలు వెళ్తా. కుటుంబానికే నా ఓటు. కొత్త ప్రాంతాలకు వెళ్లి తెలీని వ్యక్తులతో పాటు అక్కడి సంప్రదాయాలను తెలుసుకోవటం ఎంతో ఇష్టం' అంటుంది. ఆమె ప్రతిరోజూ జిమ్‌కు వెళ్తుంది. వ్యాయామం అనేది జీవనవిధానమంటూ చెబుతుంది. అవుట్‌డోర్ షూటింగ్‌లో జాగింగ్‌కు సమయం కేటాయిస్తానంటుంది. 'వ్యాయామం చేస్తేనే శారీరక, మానసిక ఆరోగ్యం ఉంటుంది. ఆశావహదృక్పథం కలుగుతుంది' అంటూ హినా చెప్పుకొస్తుంది. ఆమె ప్రస్తుతం రెండు ఓటీటీల్లో నటిస్తోంది. దీంతో పాటు రెండు చిత్రాలను అంగీకరించింది. 'ఎక్కడ ఉన్నా.. ప్రేక్షకుల అభిమానాలు. ఏ ప్లాట్‌ఫాం మీదున్నా.. ప్రతిభ ఉంటేనే నిలబడతాం' అంటుందామె.

నవ్య 'దృశ్యం పేజీ' లో ఆసక్తికర కథనాల కోసం... ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/YMyPoqn లో చదవండి.

దిక్సూచి
DIKSUCHI

విదేశాల్లో చదవాలా.. ఈ పరీక్షలు రాయండి



విదేశాల్లో చదువుకోవాలంటే కేవలం అకడమిక్ అర్హతలు ఉంటే సరిపోదు. చదివే కోర్సును బట్టి కొన్ని, కామన్‌గా మరికొన్ని ఎంట్రెన్స్ టెస్టులు ఉంటాయి. ఆ టెస్టులతో అవసరం లేదని చెప్పే విదేశీ వర్సిటీలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ వీటిని రాయడమే మేలు. వీటిలో సాధించిన స్కోర్‌తో పెట్టుకునే దరఖాస్తు పటిష్ఠంగా ఉంటుంది. అంతేకాదు, కాలేజీ క్రెడిట్స్ లభిస్తాయి. స్కాలర్‌షిప్‌లకు అర్హత సాధించేందుకు కూడా దోహదపడతాయి. అవేంటంటే....

భారత దేశానికి వెలుపల అంటే మొదట రాయాల్సింది ఇంగ్లీష్ టెస్ట్. ఈ టెస్టులో సాధారణంగా నాలుగు మాడ్యూల్స్ - లిజనింగ్, రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ ఉంటాయి. ఈ టెస్టులు అభ్యర్థికి ఇంగ్లీష్‌లో ఉన్న ప్రావీణ్యాన్ని పరీక్షిస్తాయి. ఇంగ్లీష్ మాట్లాడే దేశాల్లో చదివేందుకు ఈ టెస్టులు ఉపయోగపడతాయి. ఐఈఎల్‌టీఎస్ అకడమిక్, ఐఈఎల్‌టీఎస్ యూకేవీఐ, టీఓఈఎఫ్ఎల్ ఐబీటీ, డీయూఓ ఎల్ఐఎన్‌జీఓ, పియర్సన్ ఈ ఇంగ్లీష్ టెస్టుల్లో ముఖ్యమైనవని చెప్పవచ్చు.చాలా దేశాలు ఈ టెస్టుల్లో సాధించిన స్కోర్‌ను ఆమోదిస్తాయి. అయితే బ్రిటన్‌లో మాత్రం ఐఈఎల్‌టీఎస్‌లో సాధించిన మార్కులకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్

- **ఎల్ఎన్ఏటి:** యూకేలో లా కోర్సు చేసేందుకు www.lnat.ac.uk ఈ టెస్ట్ రాయాలి. యూకె వర్సిటీల కన్సార్టియం దీన్ని డెవలప్ చేసింది. యూజీ స్థాయిలో లా చదివేందుకు అభ్యర్థికి ఉన్న సామర్థ్యాలను పరీక్షిస్తుంది. అభ్యర్థి ఆప్టిట్యూడ్, వెర్బల్ రీజనింగ్, కాంప్రహెన్షన్, ఇంట్రప్రెటేషన్, అనాలిసిస్, సింథసిస్, ఇండక్షన్, డిడక్ష న్ టెస్టులో భాగం.
- **ఎల్ఎస్ఏటీ:** అమెరికా, కెనడా దేశాల్లో లా చేసేందుకు ఈ టెస్ట్ www.lsac.org/lsat అవసరం. ఇదో ప్రామాణికమైన లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్. అభ్యర్థి లాజికల్, వెర్బల్ రీజనింగ్ నైపుణ్యాలను పరీక్షిస్తుంది.
- **ఎస్ఏటీ, ఎస్ఏటీ సబ్జెక్టు టెస్టులు:** అమెరికా, కెనడా, సింగపూర్‌లో చదువులకు www.collegeboard. ఎస్ఏటీ ఉపయోగపడుతుంది. వెర్బల్, మేథమెటికల్, రైటింగ్ నైపుణ్యాలను ఈ టెస్ట్‌లో పరీక్షిస్తారు. ప్రత్యేకించి ఒక సబ్జెక్ట్ ఏరియాలో ప్రావీణ్యాన్ని తెలియజెప్పేవి ఎస్ఏటీ సబ్జెక్టు టెస్టులు.
- **ఏపీ టెస్ట్స్ ఫర్ యుఎస్:** కాలేజీ క్రెడిట్స్ సాధించేందుకు దారితీసే అడ్వాన్స్‌డ్ ప్లేస్‌మెంట్స్ ఎగ్జామ్స్ www.collegeboard.com ఇవి.
- ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జికి కూడా సొంతంగా ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ www.admissiontesting.org ఉన్నాయి. యూక్యాట్(గతంలో యుకెక్యాట్ అనేవారు) ప్రత్యేకించి యూకేలో మెడికల్ స్కూల్స్‌లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష. యూకేలో బయో మెడికల్ సైన్సెస్‌లో చేరేందుకు బీఎంఏటీ, మేథమెటిక్స్ అలాగే ఎకనామిక్స్‌లో చేరేందుకు టీఎంయూఏ ఇప్పటి వరకు అవసరం. ఈ ఏడాది వీటిని తీసేయవచ్చు.

టెస్ట్స్ ఫర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్

- అమెరికా, కెనడా, యూరప్, సింగపూర్‌లో ఇంజనీరింగ్, సైన్స్ ప్రోగ్రామ్స్‌లో చేరేందుకు ఉద్దేశించిన టెస్ట్ జీఆర్ఈ. గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామినేషన్‌గా దీనికి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. వెర్బల్, క్వాంటిటేటివ్, అనలిటికల్ రైటింగ్ స్కిల్స్‌ను ఇందులో పరీక్షిస్తారు.
- ఎంబీఏ ప్రోగ్రామ్‌లో చేరేందుకు జీమ్యాట్ www.mba.com రాయాలి. గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ కాగా కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్ ఇది. రీజనింగ్, క్రిటికల్ థింకింగ్, అనలిటికల్, క్వాంటిటేటివ్, వెర్బల్ స్కిల్స్‌ను ఈ టెస్టులో పరీక్షిస్తారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని విద్యాసంస్థల్లో ఎంబీఏ చేసేందుకు ఈ టెస్ట్‌లో తెచ్చుకున్న స్కోర్ ప్రాతిపదిక అవుతుంది.
- జీఏఎంఎస్ఏటీ - యూకే, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, సింగపూర్, ఐర్లాండ్‌లో గ్రాడ్యుయేట్ మెడికల్ ప్రోగ్రామ్స్‌లో చేరేందుకు www.gamsat.acer.org ఈ టెస్ట్ రాయాలి. ఇది కూడా కంప్యూటర్ ఆధారిత ప్రామాణిక పరీక్ష. మెడిసిన్, డెంటిస్ట్రీ, ఆప్టోమెట్రీ, ఫార్మసీ, వెటర్నరీ సైన్సెస్‌లో చేరేందుకు దీన్ని ఉద్దేశించారు.
- ఎంక్యాట్ మరో టెస్ట్. యుఎస్, కెనడాలో మెడికల్ ప్రోగ్రామ్స్‌లో చేరేందుకు దీన్ని www.aamc.org నిర్వహిస్తున్నారు.ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. ప్రాబ్లెమ్ - సాల్వింగ్, క్రిటికల్ థిం కింగ్, రిటెన్ అనాలిసిస్, సైంటిఫిక్ ప్రిన్సిపల్స్ అలా గే కాన్సెప్ట్‌పై పరిజ్ఞానాన్ని ఈ టెస్ట్‌లో పరీక్షిస్తారు.

విశాఖ ఐఐఎంలో పీజీపీ

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎంవీ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్(పీజీపీ)లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది రెండేళ్ల వ్యవధిగల ఫుల్ టైమ్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఎంబీఏ డిగ్రీకి సమానం. ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం 340 సీట్లు ఉన్నాయి. అకడమిక్ ప్రతిభ, క్యాట్ 2023 స్కోర్, అనుభవం, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటింగ్, కంపెనీ సెక్రటరీషిప్ వంటి ప్రొఫెషనల్ కోర్సులు పూర్తిచేసినవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **పర్సనల్ ఇంటర్వ్యూలు:** ఏప్రిల్ 8 నుంచి 30 వరకు
- **అడ్మిషన్స్:** మే 20
- **ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్:** జూన్ 24
- **వెబ్‌సైట్:** iimv.ac.in

19 నుంచి హైదరాబాద్ ఐఐటీలో ఆర్ అండ్ డి ఇన్నోవేషన్ ఫెయిర్

హైదరాబాద్ ఐఐటీలో ఈ నెల 19, 20 తేదీల్లో ఆర్ అండ్ డి ఇన్నోవేషన్ ఫెయిర్‌ని నిర్వహిస్తున్నారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దీన్ని ప్రారంభిస్తారు. దేశంలోని ఐఐటీలకు తోడు ఎన్ఐటి, ఐఐఎస్ఈఆర్, ఐఐఎస్సీ బెంగుళూరు అలాగే 50 వరకు టాప్ ర్యాంక్‌లో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలు ఈ ఫెయిర్‌లో పాల్గొననున్నాయి. ఇండస్ట్రీ నుంచి రెండు వేలమంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ ప్రాతిపదికగా ఈ ఫెయిర్ ఉంటుంది.

వెబ్‌సైట్స్: https://www.iith.ac.in/, https://www.iith.ac.in/.

నేషనల్ లా స్కూల్‌లో పీజీ, పీహెచ్‌డీ

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయూ) - ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఎంపీపీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్‌లకు నిర్దేశించిన అడ్మిషన్ టెస్ట్‌ల ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

ఎల్ఎల్‌బీ ఆనర్స్

ఇది పూర్తిగా రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. దీని వ్యవధి మూడేళ్లు. ఏడాదికి మూడు చొప్పున మొత్తం తొమ్మిది ట్రైమెస్టర్లు ఉంటాయి. ఏడాదికి 48 చొప్పున మొత్తం 144 క్రెడిట్స్ సాధించాల్సి ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో 120 సీట్లు ఉన్నాయి. సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించే నేషనల్ లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్(ఎన్ఎల్ఎస్ఏటీ-ఎల్ఎల్‌బీ) 2024 ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 45 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 40 శాతం మార్కులు చాలు. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అర్హులే. వీరు 2024 డిసెంబరు 31 నాటికి డిగ్రీ సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలి.

మాస్టర్స్ ఇన్ పబ్లిక్ పాలసీ (ఎంపీపీ)

ఇది రెండేళ్ల వ్యవధిగల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఏడాదికి మూడు చొప్పున మొత్తం ఆరు ట్రైమెస్టర్లు ఉంటాయి. ఈ ప్రోగ్రామ్‌లో పబ్లిక్ పాలసీ, ఎకనామిక్స్, లా, సోషియాలజీ, ఫైనాన్స్, ఇండియన్ సొసైటీ, పొలిటికల్ ఎకానమీ అంశాలు ప్రధానంగా ఉంటాయి.

పీహెచ్‌డీ

- ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. గరిష్ఠంగా ఆరేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. లా, ఇంటర్‌డిసిప్లినరీ స్పెషలైజేషన్‌లు అందుబాటులో ఉన్నాయి. స్పెషలైజేషన్‌కు 4 చొప్పున మొత్తం 8 సీట్లు ఉన్నాయి. సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ పీహెచ్‌డీ(ఎన్ఎల్ఎస్ఏటీ-పీహెచ్‌డీ)2024, రీసెర్చ్ ప్రపోజల్, ఓరల్ ప్రజంటేషన్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **ఎన్ఎల్ఎస్ఏటీ 2024 తేదీ:** మార్చి 17
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** జూలై 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.nls.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/OILYCSuలో చదవండి.

ఐఐఎఫ్ఎంలో పీజీ డిప్లొమాలు

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్(ఐఐఎఫ్ఎం) - పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఫారెస్ట్రీ మేనేజ్‌మెంట్(పీజీడీఎఫ్ఎం), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ సస్టయినబిలిటీ మేనేజ్‌మెంట్(పీజీడీఎస్ఎం) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఇవి రెండేళ్ల వ్యవధిగల ఫుల్ టైం రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లు. వీటికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. పీజీడీఎఫ్ఎంలో 150 సీట్లు, పీజీడీఎస్ఎంలో 75 సీట్లు ఉన్నాయి. జాతీయ పరీక్ష స్కోర్, అకడమిక్ ప్రతిభ, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు చాలు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1,000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **ఇంటర్వ్యూ కేంద్రాలు:** అహ్మదాబాద్, భోపాల్, ఢిల్లీ, గువహటి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15
- **వెబ్‌సైట్:** www.iifm.ac.in

ఇక రాజులమ్మ జాతరే



నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తండేల్'. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. 'తండేల్' కథను క్లుప్తంగా పరిచయం చేస్తూ శనివారం చిత్రబృందం ప్రత్యేక వీడియోను వదిలింది. మత్స్యకార పాత్రలో నాగచైతన్య కనిపించనున్నారు. 'ఈ పాలి యేట..గురి తప్పేదేలేదేస్... ఇక రాజులమ్మ జాతరే' అంటూ ఆయన శ్రీకాకుళం యాసలో పలికిన మాస్ డైలాగ్‌తో వీడియో మొదలైంది. చేపలు పడుతూ పాకిస్థాన్ జలాల్లోకి ప్రవేశించడం, అక్కడి సైన్యం వారిని కరాచీ సెంట్రల్ జైలులో ఖైదు చేసి చిత్రహింసలు పెట్టడం సినిమాపై ఆసక్తిని పెంచాయి. నాగచైతన్య ప్రేయసి బుజ్జి తల్లిగా సాయిపల్లవి కనిపించారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

ప్రేక్షకులకు చాలా సర్ప్రైజ్‌లు ఉన్నాయి

\- విజయ్ బిన్ని



'తొలి సినిమాలోనే నాగార్జున గారి లాంటి పెద్దస్టార్‌ని డైరెక్ట్ చేయడం నా అదృష్టం. 1980ల్లో సాగే కథ కావడంతో 'నా సామిరంగ' చిత్రంలో ఆయన్ను డిఫరెంట్‌గా, కొత్తగా చూపించబోతున్నాం. అభిమానులకు పాత చిత్రాల్లో నాగార్జున గుర్తుకొస్తారు' అని దర్శకుడు విజయ్ బిన్ని చెప్పారు. శ్రీనివాస చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా విజయ్ బిన్ని సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- దర్శకుడు కావాలనే లక్ష్యంతో పరిశ్రమకు వచ్చాను. ఆ విభాగంలో రాణించడానికి ఉపయోగపడుతుందని నృత్య దర్శకుడిగా మారాను. అలా నాగార్జున గారి సినిమాలకు కొరియోగ్రఫీ చేయడం వల్ల ఆయనతో పరిచయం ఏర్పడింది. నాగార్జున గారికి ఒక కథ వినిపించాను. ఆయన 'నా సామిరంగ' సినిమా చేయమని అవకాశం ఇచ్చారు. కథను ఆకళింపు చేసుకొని నాదైన శైలిలో తెరకెక్కించాను. సినిమా అవుట్‌పుట్ పట్ల ఆయన సంతోషంగా ఉన్నారు. నాగార్జున గారి సహకారంతో ఇబ్బందిపడకుండా సజావుగా, వేగంగా చిత్రీకరణ పూర్తి చేశాం.
- స్నేహం, ప్రేమ, భావోద్వేగాల సంఘర్షణ నేపథ్యంలో కథ సాగుతుంది. నాగార్జున గారి స్నేహితుడిగా అల్లరి నరేశ్ కనిపిస్తారు. రాజ్‌తరుణ్‌ది కీలకమైన పాత్ర. మూడు పాత్రల మధ్య ఉన్న సంబంధం, వారికెదురైన సవాళ్లు, వారు ఎలా స్పందించారు అనేది ఆసక్తికరంగా చూపించబోతున్నాం. 'నా సామిరంగ'లో ప్రేక్షకులకు చాలా సర్ప్రైజ్‌లు ఉన్నాయి. అవేంటో తెరపైన చూస్తేనే బాగుంటుంది. కీరవాణి గారు స్వరపరిచిన మూడు పాటలూ సూపర్‌హిట్టయ్యాయి.

వినోదంతో గీతాంజలి వస్తోంది



'నా తొలి హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రం 'గీతాంజలి' ఘన విజయం సాధించింది. ఇప్పుడు 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సీక్వెల్‌తో ప్రేక్షకుల ముందుకొస్తున్నాం. సినిమా చాలా బాగుంది. క్లైమాక్స్ ఊహకందని స్థాయిలో ఉంటుంది' అని అంజలి అన్నారు. ఆమె టైటిల్ పాత్రలో నటించిన చిత్రమిది. శివ తుర్లపాటి దర్శకత్వంలో ఎంవీవీ సత్యనారాయణ నిర్మించారు. కోన వెంకట్ కథ, స్క్రీన్‌ప్లే అందించారు. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ, సునీల్ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం చిత్రబృందం ఈ సినిమాలోని పాత్రల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ 'ఈ చిత్రంలో గీతాంజలి ముద్దుగా కనిపించినా తను చేసే పనులు భయపెడతాయి. కోన గారు సృష్టించిన కామెడీ ట్రాక్, కథను మలిచిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "గీతాంజలి' సీక్వెల్‌కు అవకాశం ఇచ్చిన కోన వెంకట్ గారికి ధన్యవాదాలు. అంజలి, శ్రీనివాస్‌రెడ్డి సహకారం మరిచిపోలేను' అని తెలిపారు. కోన వెంకట్ మాట్లాడుతూ 'కమర్షియల్ సినిమాలకు భిన్నంగా వెళ్లాలనే కోరికతో 'గీతాంజలి' తీశాం. సీక్వెల్ ప్రేక్షకులు అంచనాలకు మించి ఆస్వాదించేలా ఉంటుంది. సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేస్తాం' అన్నారు. నవ్విస్తూ, భయపెడుతూ వినోదం పంచే చిత్రమిదని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

రొమాంటిక్ ఎంటర్టైనర్



నారా రోహిత్ కథానాయకుడిగా నూతన చిత్రం ప్రారంభమైంది. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. సంతోష్ చిన్నపొళ్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. 'నారా రోహిత్ 20' వర్కింగ్ టైటిల్. శనివారం చిత్రీకరణ ప్రారంభమైంది. తొలిషాట్‌కు సినిమాటోగ్రాఫర్ ప్రదీష్ ఎం వర్మ కెమెరా స్విచ్చాన్ చేశారు. గౌతమ్‌రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్ కృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వీర్తి వాఘని కథానాయిక. శ్రీదేవి విజయ్‌కుమార్, వీకే నరేశ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. లియోన్‌జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

మారేడుమిల్లిలో యాక్షన్



వరుస విజయాలతో దూసుకుపోతున్నారు నందమూరి బాలకృష్ణ. ఇప్పటికే అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్‌కేసరి చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన బాలయ్య సిక్సర్‌పై కన్నేశారు. ఆ ప్రయత్నంలో భాగంగా కె.ఎస్.రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో ఎస్.నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం తాజా షెడ్యూల్ మారేడుమిల్లి ఫారెస్ట్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణ, ప్రధాన తారాగణంపై యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు బాబీ చిత్రీకరిస్తున్నారు. సీనియర్ నటి ఊర్వశి కూడా షూటింగ్‌లో భాగమయ్యారు. మరో రెండు మూడు రోజుల్లో ఈ షెడ్యూల్ పూర్తి కానున్నట్టు మేకర్స్ తెలిపారు. బాలకృష్ణ కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను ఇందులో చేస్తున్నారని, కథ, కథనం, సినేరియా కొత్తగా ఉంటుందని, అభిమానులు పండుగ చేసుకునేలా బాలకృష్ణ కేరక్టరైజేషన్ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. బాబీడియోల్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ మీనన్ కూడా ప్రత్యేక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

నటుడిగా సైంధవ్ సంతృప్తిని ఇచ్చింది

\- నవాజుద్దీన్ సిద్దిఖీ



'తెలుగు సినిమా చేయాలని చాలాకాలంగా అనుకుంటున్నాను. సరైన కథ కుదరడంతో 'సైంధవ్'తో అరంగేట్రం చేస్తున్నాను. వెంకటేశ్‌తో పనిచేయడం ఎవరికైనా ఒక డ్రీం. ఆయనతో పనిచేసినందుకు ఆనందంగా ఉంది' అని నవాజుద్దీన్ సిద్దిఖీ అన్నారు. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన చిత్రమిది. నవాజుద్దీన్ విలన్‌గా నటించిన ఈ చిత్రం ఈ నెల 13న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.

- కొన్నిసార్లు నెగిటివ్ పాత్రల్లోనే నటనకు ఎక్కువ ఆస్కారముంటుంది. పాత్ర ఆసక్తికరంగా ఉంటే హీరోనా, విలనా అనేది పట్టించుకోను. ఇందులో నా పాత్రను శైలేష్ కొత్త తరహాలో తీర్చిదిద్దారు. నటుడిగా ఈ సినిమా చాలా సంతృప్తిని ఇచ్చింది. నా పాత్రకు ఇతరులు ఎవరో డబ్బింగ్ చెప్పడం నాకు ఇష్టం ఉండదు. భాషను భావాన్ని అర్థం చేసుకొని తెలుగులో డబ్బింగ్ చెప్పాను. ప్రతి డైలాగ్‌ను బాగా సాధన చేశాను. కష్టంతో కూడిన యాక్షన్ సీక్వెన్స్ చేయడం సవాల్‌గా అనిపించింది. సముద్రంలో బోట్‌పై యాక్షన్ సీక్వెన్స్‌లు చేస్తున్నప్పుడు భారీ అల వచ్చి నన్ను పైకి లేపింది. పై ప్రాణాలు పైనే పోయాయి. అదృష్టవశాత్తూ మళ్లీ బోట్‌లోనే పడ్డాను.
- సెట్‌లో వెంకటేశ్ చాలా ప్రశాంతంగా ఉంటారు. డైలాగ్స్ బాగా సాధన చేసి షూటింగ్‌కి వస్తారు. రిస్క్‌తో కూడిన యాక్షన్ సీన్స్ చేశారు. ఆయన నుంచి సహనం నేర్చుకోవాలి. వెంకటేశ్‌ను ఈ చిత్రంలో సరికొత్తగా చూడబోతున్నారు. శైలేష్ ప్రొఫెషనల్ డైరెక్టర్. కథకు మెరుగులు అద్దడంలో దిట్ట. కథను చెప్పినంత అద్భుతంగా సినిమాను మలిచాడు. టాలీవుడ్ పరిశ్రమ సమయపాలనకు చాలా ప్రాధాన్యం ఇస్తుంది. ఇక్కడి దర్శకులు, నటులతో పనిచేయాలనుంది. అవకాశం వస్తే ఓషో బయోపిక్ చేయాలనేది నా కోరిక.

థ్రిల్లింగ్ అంశాలతో ముఖ్య గమనిక



విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'ముఖ్య గమనిక'. సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ తొలిసారి దర్శకత్వం వహిస్తున్నారు. లావణ్య కథానాయిక. రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇటీవలే చిత్రబృందం టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించింది. దర్శకుడు మారుతి టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'థ్రిల్లర్ జానర్‌లో రూపొందిన చిత్రమిది. విరాన్ కానిస్టేబుల్‌గా నటించాడు. కథ ఆసక్తికరంగా ఉంది. సినిమా సూపర్‌హిట్ అవ్వాలి' అని ఆకాంక్షించారు. విరాన్ మాట్లాడుతూ 'వేణు గారితో పనిచేయడం ఆనందంగా ఉంది. ఫిబ్రవరిలో చిత్రాన్ని విడుదల చేయనున్నాం' అని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ 'థ్రిల్లింగ్ అంశాలతో సాగే ఫ్యామిలీ ఎమోషన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కించాం. మంచి కథతో వస్తున్నాం. ప్రేక్షకులు ఆదరించాలి' అని కోరారు. నిర్మాత మాట్లాడుతూ 'మా శివిన్ ప్రొడక్షన్‌లో రూపొందుతున్న తొలి చిత్రమిది. ఇప్పటికే విడుదలైన పాటలకు చక్కటి ఆదరణ వచ్చింది' అనిచెప్పారు.





సిరీస్‌పై గురి

ఆసీస్‌తో భారత మహిళల రెండో టీ20 నేడు

రా. 7.30 గం. నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో..


ప్రాక్టీస్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, రేణుకా సింగ్

నవీ ముంబై: తొలి టీ20లో అద్భుత విజయం దక్కించుకున్న హర్మన్‌ప్రీత్ సేన..ఆస్ట్రేలియాతో ఆదివారం జరిగే రెండో మ్యాచ్‌కు ఇనుమడించిన ఉత్సాహంతో సిద్ధమైంది. ఇదే ఊపులో రెండో టీ20ని కూడా చేజిక్కించుకొని మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలగా ఉంది. అన్ని విభాగాల్లో పేలవమైన ప్రదర్శనతో మూడు వన్డేల సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌నకు గురైన టీమిండియా.. మొదటి టీ20లో సూపర్ షోతో ఆకట్టుకుంది. ఫలితంగా తొమ్మిది వికెట్లతో భారీ విజయం అందుకుంది. వన్డే సిరీస్‌లో చెత్త ఫీల్డింగ్‌తో తీవ్ర విమర్శలపాలైన అమ్మాయిలు..తొలి టీ20లో కళ్లు చెదిరే ఫీల్డింగ్ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఏకంగా నాలుగు క్యాచ్‌లు తీసుకోవడం విశేషం. బౌలింగ్ విభాగంలో యువ పేసర్ టిటాస్ సాధు ఆస్ట్రేలియా బ్యాటర్లకు పూర్తిగా కళ్లెం వేసింది. స్పిన్నర్లు దీప్తిశర్మ, శ్రేయాంక పాటిల్ చెరో రెండేసి వికెట్లతో తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించారు. బ్యాటింగ్‌లో..షఫాలీ వర్మ, స్మృతి మంధాన హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. వీరిద్దరూ 137 రన్స్ జోడించిన దరిమిలా..పొట్టి ఫార్మాట్‌లో ఆసీస్‌పై టీమిండియా మొదటి వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం నమోదు చేసింది. ఇలా అన్ని విభాగాల్లో కనబరిచిన అమోఘ ప్రదర్శనను కొనసాగిస్తేనే..ఆస్ట్రేలియా స్వదేశంలో మొదటిసారి పొట్టి సిరీస్ విజయం లభిస్తుంది. అయితే తొలి మ్యాచ్‌లో చిత్తయినా..ఆస్ట్రేలియాను తక్కువగా అంచనా వేయకూడదు. పోరాటానికి మారుపేరైన ఆ జట్టు ఓటమి నుంచి బయటపడి చెలరేగడం కష్టమేమీ కాదు. పైగా..లెజెండరీ ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీకి ఈ మ్యాచ్ అంతర్జాతీయంగా 300వది. ఈనేపథ్యంలో రెండో టీ20 నెగ్గడం ద్వారా ఆమెకు ఘనమైన కానుక ఇవ్వాలని ఆసీస్ భావిస్తోంది.

హైదరాబాద్ ఘన విజయం

దిమాపూర్: రంజీట్రోఫీలో హైదరాబాద్ ఘనమైన బోణీ చేసింది. ప్లేట్ గ్రూప్‌లో భాగంగా..రెండు రోజుల్లోపే ఇక్కడ ముగిసిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 194 పరుగులతో నాగాలాండ్‌ను చిత్తు చేసింది. ఓవర్‌నైట్ 35/1 స్కోరుతో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన నాగాలాండ్ 153 పరుగులకు ఆలౌటైంది. జగన్నాథ్ శ్రీనివాస్ (49 నాటౌట్) టాప్ స్కోరర్. తనయ్ త్యాగరాజన్ ఐదు వికెట్లు తీశాడు. అనంతరం ఫాలోఆన్‌లో రెండో ఇన్నింగ్స్‌లో అతిథ్య జట్టు 127 పరుగులకే కుప్పకూలింది. సుమిత్ కుమార్ (62) అర్ధ శతకం సాధించారు. మిలింద్ నాలుగు, తనయ్ త్యాగరాజన్ మూడు వికెట్లు తీశారు. హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్‌ను 474/5 స్కోరుతో డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే.

ఆసీస్ క్లీన్‌స్వీప్

(ఆంధ్రజ్యోతి క్రీడావిభాగం)

విధ్వంసక ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో టీ20 ఫార్మాట్‌లోనే కనిపించనున్నాడు. పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌తో ఈ ఫార్మాట్‌తో అతడి అనుబంధం కూడా ముగిసింది. ఇక, కొత్త ఏడాది మొదటి రోజునే వన్డేల నుంచి కూడా వైదొలుగుతున్నట్టు వార్నర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆడేది టెస్టా.. వన్డేనా.. టీ20నా అనేది చూడకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచు

నీ దూకుడు సాటెవ్వరు!



కుపడే ఈ ఆసీస్ స్టార్ అందరి అభిమానాన్ని చూరగొన్నాడనడంలో సందేహం లేదు. అలాగే అతను కెరీర్‌లో అన్ని రకాల అనుభవాలనూ చవిచూశాడు. 15 ఏళ్ల లేత ప్రాయంలోనే ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అడుగుపెట్టిన డేవిడ్ ఆ తర్వాత ఆసీస్ అండర్-19 క్రికెట్ జట్టు తరఫున పరుగుల మోతతో అంతర్జాతీయ కెరీర్‌కు రంగం సిద్ధం చేసుకున్నాడు. కోహ్లీ ఆధ్వర్యంలో భారత్ అండర్-19 వరల్డ్‌కప్ సాధించినప్పుడు ఆసీస్ కెప్టెన్‌గా ఉన్నది వార్నరే. ఆసీస్ తరఫున 2009లో టీ20ల్లో అరంగేట్రం చేసిన డేవిడ్ తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికాపై 43 బంతుల్లో 89 రన్స్‌తో విరుచుకుపడ్డాడు. 2011లో న్యూజిలాండ్‌తో టెస్టు అరంగేట్రం చేసిన అతను ఆ తర్వాత ఇంతింతై అన్నట్టుగా పాంటింగ్, బోర్డర్, స్టీవ్ వా, స్మిత్ తర్వాత అత్యధిక టెస్టు పరుగులు సాధించిన ఆసీస్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. మూడు ఫార్మాట్లలోనూ ఓపెనర్ పాత్రలో నమ్మదగ్గ ఆటగాడిగా ఎదగడం అతడిలోని నిలకడైన ఆటతీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. 2019లో పాకిస్థాన్‌తో టెస్టులో 335 పరుగులతో బ్రాడ్‌మన్ (334) రికార్డును వెనక్కినెట్టాడు. వన్డే వరల్డ్‌కప్‌లోనూ వార్నర్‌ది అద్భుత ప్రదర్శనే. అంతేకాకుండా వరుసగా రెండు మెగా టోర్నీల్లోనూ 500+ స్కోర్లు సాధించిన ఏకైక ఆసీస్ ప్లేయర్‌గా నిలిచి సగర్వంగా ఈ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.

1

అన్ని ఫార్మాట్లలో కలిపి ఓపెనర్‌గా అత్యధిక సెంచరీలు (49) చేసిన ఆటగాడు వార్నరే. సచిన్ (45), గేల్ (42), జయసూర్య (41), రోహిత్ (40), తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

మాయని మచ్చలా..

వార్నర్ కెరీర్‌లో బాల్ ట్యాంపరింగ్ వివాదం మాయని మచ్చగా నిలిచింది. ఆసీస్ జట్టు 2018లో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. మొదట బాన్‌క్రాఫ్ట్ సాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతూ వీడియోలో కనిపించగా.. విచారణలో ఇందులో స్మిత్‌తో పాటు వార్నర్ హస్తం ఉన్నట్టుగా తేలింది. దీంతో ఏడాదిపాటు నిషేధంతో పాటు కెప్టెన్సీకి కూడా దూరమయ్యాడు. ఏదిఏమైనా చివరి టెస్టులో విజయం సాధించడంతో పాటు చివరి వన్డేలో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన వార్నర్ క్రికెట్ కెరీర్.. సంపూర్ణంగా ముగిసిందనే చెప్పవచ్చు.

3-0తో టెస్టు సిరీస్ కైవసం
వార్నర్ అర్ధసెంచరీ
ఆఖరి మ్యాచ్‌లోనూ పాక్ చిత్తు



సిడ్నీ: పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. శనివారం నాలుగో రోజే ముగిసిన ఆఖరి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 8 వికెట్ల తేడాతో నెగ్గింది. వీడ్కోలు టెస్టు ఆడిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ (75 బంతుల్లో 7 ఫోర్లతో 57) అర్ధసెంచరీతో కీలక ఇన్నింగ్స్‌తో మెరువగా.. లబుషేన్ (73 బంతుల్లో 9 ఫోర్లతో 62 నాటౌట్) అజేయంగా నిలిచాడు. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌ను 115 పరుగుల వద్ద ముగించింది. పేసర్ హాజెల్‌వుడ్‌కు 4, స్పిన్నర్ లియోన్‌కు 3 వికెట్లు దక్కాయి. అనంతరం ఆసీస్ 130 పరుగుల ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. ఓపెనర్ ఖవాజా డకౌటైనా మరో ఓపెనర్ వార్నర్, లబుషేన్ రెండో వికెట్‌కు 118 పరుగులు జత చేయడంతో 25.5 ఓవర్లలో 130 పరుగులు చేసి గెలిచింది. అంతకుముందు పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 313, ఆసీస్ 299 పరుగులు చేశాయి. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా జమాల్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా కమిన్స్ నిలిచారు.

విజయంతో వీడ్కోలు


చివరి టెస్టు అనంతరం భార్యా పిల్లలతో వార్నర్

డేవిడ్ వార్నర్ టెస్టుల్లో చివరాట ఆడేశాడు. అయితే ఆఖరాటలోనూ అంతేజోరుగా విజృంభించాడు. రెండో ఇన్నింగ్స్‌లో అర్ధసెంచరీతో జట్టును గెలిపించడంతో కెరీర్‌ను అద్భుతంగా ముగించాడు. పాక్‌తో జరిగే మూడు టెస్టుల తర్వాత ఈ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తానని 37 ఏళ్ల వార్నర్ గతంలోనే ప్రకటించాడు. అలాగే వన్డేల నుంచి కూడా వైదొలుగుతున్నట్టు ఇటీవలే వెల్లడించిన అతను టీ20లకే పరిమితం కానున్నాడు.

చిరునవ్వు చిందేలా చేశా..: వీడ్కోలు టెస్టు సందర్భంగా వార్నర్ భావోద్వేగానికి గురయ్యాడు. 'ఏడాదిన్నరగా ఆసీస్ ప్రదర్శన జోరుగా సాగుతోంది. వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ విజేతగా, యాషెస్ సిరీస్‌ను డ్రా చేసుకోవడం, వన్డే వరల్డ్ కప్ గెలవడం.. ఇప్పుడు పాక్‌తో టెస్టు సిరీస్.. ఇలా వీటన్నింటిలో నా భాగస్వామ్యం ఉండడం ఆనందంగా ఉంది. నా ఆటతో ప్రతీ అభిమాని ముఖంలో చిరునవ్వు వచ్చేలా చేశానని భావిస్తున్నా' అని వార్నర్ అన్నాడు. 112 టెస్టుల్లో 8786 పరుగులు చేసిన వార్నర్.. 26 సెంచరీలు, 37 హాఫ్ సెంచరీలు సాధించాడు. 161 వన్డేల్లో 22 శతకాలతో 6932 రన్స్ చేశాడు.

భారత్-ఎ సారథిగా అభిమన్యు

ముంబై: స్వదేశంలో ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే ప్రాక్టీస్ మ్యాచ్‌లకు భారత్-ఎ జట్టు కెప్టెన్‌గా అభిమన్యు ఈశ్వరన్ వ్యవహరించనున్నాడు. అహ్మదాబాద్‌లో ఈ నెల 12 నుంచి రెండు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌తోపాటు 17నుంచి నాలుగు రోజుల ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ జరగనుంది. శనివారం ప్రకటించిన 13 మంది సభ్యుల భారత్-ఎ టీమ్‌లో కేఎస్ భరత్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్‌కు కూడా చోటు దక్కింది. కాగా, ఈ నెల 25 నుంచి జరిగే ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది.

భారత్‌తో టీ20 సిరీస్‌కు

అఫ్ఘాన్ కెప్టెన్‌గా జద్రాన్



కాబూల్: భారత్‌తో ఈనెల 11 నుంచి జరిగే మూడు టీ20ల సిరీస్‌కు అఫ్ఘానిస్థాన్ జట్టును ప్రకటించారు. యువ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్‌నే కెప్టెన్‌గా కొనసాగించనున్నారు. ఇటీవలి యూఏఈతో సిరీస్‌కు కూడా అతనే సారథిగా వ్యవహరించాడు. అయితే వెన్నెముక సర్జరీ నుంచి కోలుకుంటున్న రెగ్యులర్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను కూడా ఈ సిరీస్‌కు ఎంపిక చేయడం గమనార్హం. అతను మ్యాచ్‌లకు మాత్రం దూరంగానే ఉండనున్నట్టు సమాచారం. స్పిన్నర్ ముజీబుర్ రహ్మాన్ సైతం జట్టులో చోటు దక్కించుకున్నాడు.

అఫ్ఘానిస్థాన్ జట్టు: జద్రాన్ (కెప్టెన్), గుర్బాజ్, అలిఖిల్, జజాయ్, రహ్మత్ షా, నజీబుల్లా, నబీ, జనత్, ఒమర్జాయ్, అష్రాఫ్, ముజీబుర్, ఫరూఖీ, ఫరీద్ అహ్మద్, నవీన్ ఉల్ హక్, నూర్ అహ్మద్, సలీమ్, ఖాయిస్ అహ్మద్, నయీబ్, రషీద్ ఖాన్.

10 మ్యాచ్‌లు.. 9 ఓటములు



ముంబై: ప్రొ కబడ్డీ సీజన్-10లో తెలుగు టైటాన్స్ పేలవఫామ్ కొనసాగుతోంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 30-37తో గుజరాత్ జెయింట్స్ చేతిలో ఓడింది. ఇప్పటిదాకా పది మ్యాచ్‌లాడిన టైటాన్స్‌కు ఇది తొమ్మిదో పరాజయం కావడం గమనార్హం. దీంతో టైటాన్స్ ఓవరాల్‌గా 9 పాయింట్లు మాత్రమే సాధించి చివరి స్థానంలో కొనసాగుతోంది. మరో మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 41-31తో యు ముంబాపై నెగ్గింది.

డబ్ల్యూటీటీ టోర్నీకి శ్రీజ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కంటెండర్ టోర్నమెంట్‌కు హైదరాబాద్ అమ్మాయి ఆకుల శ్రీజ నేరుగా ఎంట్రీ దక్కించుకొంది. ఈ టీటీ మెగా టోర్నీ ఈనెల 23 నుంచి 28 వరకు గోవాలో జరగనుంది. శ్రీజతో పాటు స్టార్ క్రీడాకారిణులు మనికా బాత్రా, హర్మీత్ దేశాయ్‌లకు నేరుగా ఎంట్రీలు లభించాయి. ప్రపంచంలోని టాప్ సింగిల్స్ ప్లేయర్లు ఈ టోర్నమెంట్‌లో 48మంది పోటీపడనున్నారు. ఇందులో సత్తాచాటిన వారు డబ్ల్యూటీటీ కప్ ఫైనల్స్, డబ్ల్యూటీటీ చాంపియన్స్ సిరీస్‌కు అర్హత సాధిస్తారు.

ఖో-ఖో సెమీస్‌లో ఒడిశా, చెన్నై

కటక్: అల్టిమేట్ ఖో-ఖో సీజన్-2లో ఒడిశా జగర్‌నాట్స్, చెన్నై క్విక్ గన్స్ జట్లు సెమీఫైనల్స్ బెర్త్‌లు ఖాయం చేసుకున్నాయి. శనివారం జరిగిన తొలి పోరులో ఒడిశా 30-27తో గుజరాత్ జెయింట్స్‌పై నెగ్గింది. మరో మ్యాచ్‌లో చెన్నై క్విక్ గన్స్ 41-18తో ముంబై ఖిలాడిస్‌పై గెలిచింది. ఆదివారం ముంబై ఖిలాడిస్‌తో రాజస్థాన్ వారియర్స్, ఒడిశాతో తెలుగు యోధాస్ తలపడనున్నాయి.


ముంబైతో పోరుకు రెండు జట్లుగా వచ్చి..

బిహార్ క్రికెట్‌లో బయటపడ్డ విభేదాలు

పట్నా: రెండు దశాబ్దాలుగా బిహార్ క్రికెట్‌లో కొనసాగుతున్న వర్గపోరు 'మైదానాని'కి పాకింది. ముంబైతో శుక్రవారం ఇక్కడ ప్రారంభమైన రంజీ ట్రోఫీ మ్యాచ్ సందర్భంగా సంఘంలోని రెండు వర్గాల జట్లు ఆడేందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో రెండు జట్లకు సంబంధించిన అధికారులు వాగ్వాదానికి దిగడంతోపాటు గొడవపడే దుస్థితికి పరిస్థితి దిగజారింది. బిహార్ క్రికెట్ సంఘంలో (బీసీఏ) ఒక వర్గానికి అధ్యక్షుడు రాకేశ్ తివారీ, మరో వర్గానికి కార్యదర్శి అమిత్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముంబై జట్టుతో పోరుకు రెండు వర్గాల జట్లు మైదానానికి రావడంతో..అక్కడున్నవారంతా షాక్ తిన్నారు. చర్చల అనంతరం అశుతోష్ అమన్ కెప్టెన్సీలోని రాకేశ్ తివారీ వర్గానికి చెందిన జట్టును ఆడేందుకు నిర్వాహకులు అనుమతించారు. దాంతో మ్యాచ్ ఆలస్యంగా ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది.

బిజినెస్

ఎలక్ట్రానిక్స్ రంగంలో విదేశీ భాగస్వామ్యాలు



భారత కంపెనీల చేతికి తయారీ యూనిట్లు

గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న ఎలక్ట్రానిక్స్ వినియోగం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వచ్చే ఐదేళ్లలో ఎలక్ట్రానిక్స్ తయారీకి భారత్ పెద్ద కేంద్రం కానుంది. ఇప్పటి వరకూ లో-ఎండ్ డివైసెస్‌ను తయారు చేస్తున్న దేశీయ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ హైటెక్ వస్తువుల తయారీలోకి అడుగు పెట్టనుంది. ఇందుకు విదేశీ కంపెనీలతో చేతులు కలుపుతోంది. దీనివల్ల ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ రంగంలో దేశీయ కంపెనీలకు నైపుణ్యాలు పెరగడమే కాక విదేశీ మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం కూడా వచ్చే వీలుందని మాస్‌చిప్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవడానికి దేశీయ కంపెనీలు విదేశీ కంపెనీల తయారీ యూనిట్లను కొనుగోలు చేస్తున్నాయి. భాగస్వామ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. యాపిల్ టెక్నాలజీని పొందడానికి భారత్‌లో ఐఫోన్‌ను తయారు చేస్తున్న తైవాన్ కంపెనీ విస్ట్రాన్ యూనిట్‌ను టాటా టెక్నాలజీస్ సొంతం చేసుకుంది. చైనాకు చెందిన షామీతో డిక్సన్ టెక్నాలజీస్ చేతులు కలిపింది. ల్యాప్‌టాప్‌లను తయారు చేయడానికి ఇంటెల్‌తో కేనీస్ టెక్నాలజీస్ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది.

18 శాతం వృద్ధి అంచనా..

రానున్న ఐదేళ్లలో దేశీయ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ ఏడాదికి 18 శాతం వృద్ధి చెందగలదని అంచనా. మొత్తం ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మ్యానుఫ్యాక్చరింగ్ (ఈఎస్‌డీఎం) పరిశ్రమను తీసుకుంటే ఈ వృద్ధి రేటు 32 శాతం ఉండొచ్చని భావిస్తున్నాయి. భారత్‌లో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎలక్ట్రానిక్స్ పరికరాలు, ఉపకరణాల వాడకం పెరగడం ఇందుకు కారణం. 2023 తొలి త్రైమాసికంలో దేశంలో విక్రయించిన స్మార్ట్ ఫోన్లలో 37.2 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే విక్రయం అయ్యాయి. ఫ్రిజ్, వాషింగ్ మిషన్ల వంటి అన్ని గృహోపకరణాలు స్మార్ట్ డివైసెస్‌గా మారుతున్నాయి. దేశీయ ఈఎస్‌డీఎం పరిశ్రమ విలువ ప్రస్తుతం 3,400 కోట్ల బిలియన్ డాలర్ల (రూ.2.78 లక్షల కోట్లు) మేరకు ఉందని ఇది 2026 నాటికి 8000 కోట్ల డాలర్లకు చేరగలదని అంచనా వేస్తున్నారు. ఇందుకు ఆటోమోటివ్, ఏరోస్పేస్, రక్షణ, మెడికల్ డివైసెస్‌లు దోహదం చేయనున్నాయి. సాధారణ ద్విచక్ర వాహనంతో పోలిస్తే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంలో 9 రెట్లు అధికంగా ఎలక్ట్రిక్ కాంపొనెంట్లు ఉంటాయి. మరోవైపు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధికి స్పెషల్ ఎకనమిక్ జోన్ల ఏర్పాటు, ఉత్పత్తితో ముడిపడిన ప్రోత్సాహకాల పథకం వంటి విధానపరమైన నిర్ణయాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను ప్రోత్సహిస్తున్నాయి.

తప్పనిసరి నాణ్యత ప్రమాణాల పరిధిలోకి

మరిన్ని ఉత్పత్తులు: గోయల్



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఉత్పత్తులను తప్పనిసరి నాణ్యత ప్రమాణాల పరిధిలోకి తీసుకురానుందని వినియోగదారుల వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. శనివారం జరిగిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) 77వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన దృశ్య మాధ్యమం ద్వారా ఆయన ప్రసంగించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించాలన్న లక్ష్య సాధనకు ఉత్పత్తులు, సేవల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు తోడ్పడనున్నాయని అన్నారు. దేశంలో నాణ్యతపై అవగాహన పెంచడంలో బీఐఎస్ కృషిని గోయల్ ప్రశంసించారు. దేశంలో నాణ్యత ప్రమాణాలకు బీఐఎస్ ప్రతినిధిగా మారాలన్నారు. ఇతరుల నాణ్యత ప్రమాణాలను ఆదర్శంగా తీసుకోవడం కాదు, ప్రమాణాలకు మనమే మార్గదర్శకం కావాలన్నారు. ఉదాహరణకు, లిఫ్ట్, ఎయిర్ ఫిల్టర్లు, వైద్య పరికరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల ఏర్పాటు ద్వారా భారత్ అందరికన్నా ముందు వరుసలో నిలవగలదన్నారు.

ఇప్పటివరకు దేశంలో 672 ఉత్పత్తులకు వర్తించేలా 156 నాణ్యత నియంత్రణ ఆదేశాల (క్యూసీఓ)ను జారీ చేయడం జరిగిందని గోయల్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2014 కంటే ముందు కేవలం 106 ఉత్పత్తులు మాత్రమే క్యూసీఓ పరిధిలోకి వచ్చాయన్నారు. ముందు 2,000-2,500 ఉత్పత్తులను తప్పనిసరి నాణ్యత ప్రమాణాల పరిధిలోకి తేవాలనుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

2030 నాటికి 2 లక్షల కోట్ల డాలర్ల ఎగుమతులు

భౌగోళిక రాజకీయ ప్రతికూలతలు, అధిక ధరల ఆందోళనల నేపథ్యంలోనూ భారత వార్షిక ఎగుమతులు 2030 నాటికి 2 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరుకోగలవని గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని జాతీయ జౌళి బోర్డు, జూట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం, జూట్ కమిషనర్ కార్యాలయమైన పట్సన్ భవన్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య ఉద్రిక్తతలతో పాటు తాజాగా ఎర్ర సముద్రంలో సరుకు రవాణా నౌకలపై హౌతీ మిలిటెంట్ల దాడులు ఎగుమతి వాణిజ్యంపై ప్రభావం చూపుతున్నాయన్నారు.



ఘనంగా యూకో బ్యాంక్ 82వ వ్యవస్థాపక దినోత్సవం

హైదరాబాద్: ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్.. 82వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 1943లో స్వర్గీయ జీడీ బిర్లా చేతుల మీదుగా ప్రారంభమైన యూకో బ్యాంక్.. తన కార్యకలాపాలను మరింత విస్తరించటమే కాకుండా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద పలు కార్యక్రమాలను నిర్వహిస్తోందని బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్ తెలిపారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్‌ను అందజేసినట్లు శ్రీకాంత్ పేర్కొన్నారు. అలాగే ఖాతాదారుల కోసం ఉచిత హెల్త్‌క్యాంప్‌ను, బ్యాంక్ జోనల్ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా ప్రయారిటీ ఖాతాదారులతో పాటు పదవీ విరమణ చేసిన సిబ్బందిని సత్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఏజీఎం శశిభూషణ్ రావు, మోతీలాల్, ఇతర సీనియర్ ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు.


జైలులో మరణించటం తప్ప

మరో గత్యంతరం లేదు

కోర్టుకు విన్నవించిన జెట్ ఎయిర్‌వేస్ ఫౌండర్ నరేశ్ గోయల్

ముంబై : ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్‌ను రూ.538 కోట్ల మేరకు మోసం చేసిన కేసులో నిందితుడిగా ఉన్న జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్.. తన జీవితం పట్ల అన్ని ఆశలు కోల్పోయినట్లు ప్రత్యేక కోర్టుకు విన్నవించారు. 'నా జీవితానికి సంబంధించి ప్రతి అంశాన్ని కోల్పోయాను. ప్రస్తుత పరిస్థితుల్లో జీవించటం కంటే జైలులో మరణించటమే మంచిది' అని తాను భావిస్తున్నాని, ఈ విషయాన్ని ముకుళిత హస్తాలతో కోర్టుకు తెలియజేస్తున్నట్లు గోయల్ పేర్కొన్నారు. తన భార్య అనిత ఇప్పటికే క్యాన్సర్‌తో పోరాడుతోందని, ఈ సమయంలో ఆమెకు తాను అండగా నిలవలేకపోతున్నట్లు కన్నీళ్లతో విన్నవించుకున్నట్లు శనివారం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎంజీ దేశ్‌పాండేకు సమర్పించిన బెయిల్ దరఖాస్తులో గోయల్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా జడ్జితో మాట్లాడాలని కోరగా శనివారం ఆయనను కోర్టు ముందు హాజరుపరిచారు. తనకు ఇప్పటికే 70 ఏళ్లు దాటాయని, ఆరోగ్యం కూడా పూర్తి స్థాయిలో సహకరించటం లేదని, జైలు సిబ్బంది సాయం చేస్తున్నప్పటికీ అది చాలటం లేదని తెలిపారు. తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బెయిల్ ఇప్పించాలని న్యాయమూర్తిని కోరారు. బ్యాంక్‌ను మోసం చేసిన కేసులో గత ఏడాది సెప్టెంబరు 1న నరేశ్ గోయల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఆయన ముంబై ఆర్థర్ రోడ్ జైలులో జుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

2023లో కొత్తగా 3.1 కోట్ల డీమ్యాట్ ఖాతాలు



మొత్తం 13.92 కోట్లకు పెరిగిన అకౌంట్స్

ముంబై: గత ఏడాదిలో కొత్తగా 3.1 కోట్లకు పైగా డీమ్యాట్ ఖాతాలు తెరిచారు. స్టాక్ మార్కెట్లో రికార్డుల ర్యాలీతోపాటు చిన్న, మధ్య స్థాయి కంపెనీ షేర్లలో పెట్టుబడులు భారీ రిటర్నులు పంచుతుండటం, పబ్లిక్ ఆఫరింగ్(ఐపీఓ)ల జోరు వంటి అంశాలు ఇందుకు దోహదపడ్డాయి. గత 12 నెలల్లో సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్(సీఎస్‌డీఎల్), నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) నిర్వహణలోని మొత్తం డీమ్యాట్ ఖాతాలు 28.7 శాతం వార్షిక వృద్ధితో 13.92 కోట్లకు చేరుకున్నాయి. 2022 చివరినాటికి అకౌంట్స్ 10.81 కోట్లుగా ఉన్నాయి. కాగా, 2023 డిసెంబరులో కొత్తగా 41 లక్షల డీమ్యాట్ ఖాతాలు తెరిచారు. డీమ్యాట్ ఖాతాల్లో ఇప్పటివరకిదే అత్యధిక నెలవారీ జోడింపు. గత సంవత్సరం స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు రెండంకెల రిటర్నులు పంచాయి. నిఫ్టీ-50 సూచీ 20 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 46.6 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 55.6 శాతం వృద్ధిని నమోదు చేశాయి.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	63,280 ▲	58,010 ▲	78,000 ▼
ముంబై	62,540 ▼	57,287 ▼	71,550 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



6వ తేదీ		విజయవాడ	585
హైదరాబాద్	560	విశాఖపట్నం	625
7 జనవరి		వరంగల్	562
చిత్తూరు	583	డజను గుడ్లు రూ.72	
గోదావరి	585		


ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	70	గోదావరి	84
వరంగల్	70	విజయవాడ	84
కరీంనగర్	70	గుంటూరు	82
మహబూబ్‌నగర్	70	ఒంగోలు	82
కర్నూలు	70	చిత్తూరు	80
విశాఖపట్నం	79		

సంద్రంలో సంక్షోభం!

- ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలతో భారత ఎగుమతులపై ప్రభావం
- 60% వరకు పెరిగిన సరుకు రవాణా వ్యయం
- బీమా ప్రీమియం 15-20 శాతం అప్: జీటీఆర్ఐ



న్యూఢిల్లీ: ఎర్ర సముద్రంలో సరుకు రవాణా నౌకలపై యెమెన్‌కు చెందిన హౌతీ మిలిటెంట్ల దాడులు పెరగడం భారత ఎగుమతులపైనా ప్రభావం చూపుతోందని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. హౌతీ దాడుల నేపథ్యంలో అమెరికా, యూరప్ వంటి గమ్యాలను చేరేందుకు మన సరుకు రవాణా నౌకలు దూర మార్గాల గుండా ప్రయాణించాల్సి వస్తుండటంతో రవాణా వ్యయంతోపాటు బీమా ప్రీమియం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. రవాణా వ్యయం 40 నుంచి 60 శాతం మేర, సరుకు బీమా ప్రీమియం 15-20 శాతం మేర పెరిగిందని జీటీఆర్ఐ రిపోర్టు పేర్కొంది. ఎర్ర సముద్రం, మధ్యధరా సముద్రాన్ని హిందూ మహా సముద్రంతో కలిపే కీలక నౌక ప్రయాణ మార్గమైన బాబ్-ఎల్-మాండెబ్ స్ట్రెయిట్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ మార్గంలో ప్రయాణించే సరుకు రవాణా నౌకలపై హౌతీ మిలిటెంట్లు ఇప్పటికే పలు మార్లు దాడులకు పాల్పడ్డారు. దాంతో నౌకలు సరుకును చేరవేసేందుకు కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గంలో ప్రయాణించాల్సి వస్తోందని, తత్ఫలితంగా షిప్పింగ్ 14 రోజుల వరకు జాప్యమై రవాణా వ్యయం, సరుకు బీమా ప్రీమియం కూడా భారీగా పెరిగిందని ఉన్నతాధికారి అన్నారు. ఈ నెల 4న వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఎగుమతిదారులు, వర్తకులు, కంటైనర్ నిర్వహణ సంస్థలు ఈ విషయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయన్నారు. ఈ నేపథ్యంలో ఎగుమతిదారులకు రవాణా వ్యయంలో కొంత మేర సబ్సిడీ కల్పించే దిశగా ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది.

33 జిల్లాల విభజనపై కమిషన్

సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో ఏర్పాటు: సీఎం రేవంత్‌రెడ్డి



కంగ్రాచులేషన్స్.. ఫైనల్లీ యూ ఎచీవ్డ్.. ఏమనిపిస్తుంది?

మాటల్లో చెప్పలేను. తెలంగాణకు రెండో సీఎం కావడం అసాధ్యం అని చెప్పుకొన్న నేపథ్యంలో సాధ్యం కావడం. కాంగ్రెస్ వంటి పార్టీలో సహజంగా ఈ బాధ్యతలోకి రావడం, 30 రోజులు పూర్తి చేసుకోవడం.. ఇవన్నీ నిజమా? అని అనిపిస్తుంది. గతంలో మీతో చర్చ జరిగినప్పుడు డిసెంబరు 9న ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పిన. ఆ తర్వాత మీ వద్దకు తప్పకుండా వస్తానని చెప్పిన. అప్పుడే రావాలనుకున్నా. కానీ జాతీయ నాయకులంతా ఇక్కడే ఉన్నారు. కుదురుకున్నాక వద్దామని అనుకున్నా.

రేవంత్ ఇదివరకటి రేవంత్ కారని, కొంత తేడా కొడుతుందని అంటున్నారు?

నేను జెడ్పీటీసీగా ఉన్నప్పుడు నా ఆలోచనా సరళి జెడ్పీటీసీ స్థాయిలోనే ఉంటుంది. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పుడు... నా పరిధి, ఆలోచన దానికి అనుగుణంగానే ఉంటాయి. మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు చంద్రబాబు నాయుడు స్వేచ్ఛ ఇవ్వడంతో పార్టీలో బాధ్యత పెరిగింది. రెండోసారి ఎమ్మెల్యే అయ్యాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అప్పుడూ బాధ్యత మారింది. మూడోసారి ఎమ్మెల్యేగా ఓడినా ప్రజలు ఎంపీగా గెలిపించి, ఢిల్లీకి పంపించడంతో అవగాహన, పరిస్థితులు, ప్లాట్‌ఫామ్ మారిపోయింది. ఆ తర్వాత పీసీసీ వచ్చింది. ఈ పరిణామ క్రమంలో పరిస్థితులను అవగాహన చేసుకుంటూ, నేర్చుకుంటూ ముందుకొచ్చాను. ఎన్టీఆర్, మర్రి చెన్నారెడ్డిలను వదిలేస్తే... చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి, కేసీఆర్ చాలా పట్టున్నవారు, అనుభవజ్ఞులు. ఈ ముగ్గురితో పోల్చుకుంటే నేను నిర్వర్తించాల్సిన బాధ్యత చాలా బరువైంది. ఎప్పటికప్పుడు, మొదటిసారి కాలేజీకి వెళ్లినట్లు నేర్చుకోవాల్సి వస్తోంది. నిత్యం కష్టపడాలి, నేర్చుకోవాలి, ప్రజల్లో ఉండాలి అని నేను అనుకుంటా.

1978లో చంద్రబాబు ఎమ్మెల్యే, 1995లో సీఎం. మీరు 2006లో జెడ్పీటీసీ, 2023లో సీఎం. రాజకీయాల్లోకొచ్చిన 17 ఏళ్లకు గురు శిష్యులిద్దరూ సీఎంలయ్యారు.

కరెక్టే. ఆ సారూప్యత ఉంది.

నెల రోజులు చూశాక.. రేవంత్‌రెడ్డిలో ఇద్దరున్నారు. రేవంత్ కాకుండా, ఒకరు చంద్రబాబు, మరొకరు రాజశేఖర్‌రెడ్డి.. కరెక్టేనా?

వారిఇద్దరిదీ బలమైన ముద్ర. దాచినా దాగేది కాదు. లైఫ్‌లో ఒక లక్ష్యం ఉండాలి, నిరాశ చెందకుండా పని చేయాలి. కష్టమే అయినా తట్టుకుని నిలబడగలిగాను.

ఈ నెల రోజులు మంచి మార్కులే వచ్చాయి.

అవును.. మీలాంటివారందరూ గుర్తించారు. ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిశాను. పార్టీ కానివారిని, విరుద్ధమైన సిద్ధాంతమున్నవారిని, రాజకీయంగా ప్రధానమైన ప్రత్యర్థులనూ కలిశాను. వాళ్లు కూడా కొంత ప్రోత్సహించినట్లుగానే చూశారు.

పీఎం ఏమన్నారు?

ప్రధాని కార్డియల్‌గానే మాట్లాడారు. వ్యక్తిగత చర్చలు ఉంటాయి కదా.. కొన్ని చెప్పలేము. కానీ... ప్రధాని ఒక్కమాట మాత్రం చెప్పారు. బీజేపీ ప్రభుత్వాలు లేని సీఎంల విషయంలో పక్షపాతం ఉంటుందన్న చర్చ బయట జరుగుతుందని నేను ఆయనకు గుర్తుచేస్తే.. అలా ఉండదని ప్రధాని చెప్పారు. దానికి ఉదాహరణ రాష్ట్ర శకటాలే. ఉమ్మడి ఏపీ తరఫున గణతంత్ర దినోత్సవం రోజు శకటం ఉండేది. తెలంగాణ వచ్చాక.. ఒక్కసారి మాత్రం ఉంది. ఆ తర్వాత లేదు. వాళ్లేమో ఒక నమూనా చెబితే... అలాంటిదేమీ లేదు... తన ఇష్టారాజ్యంగా చేస్తానని.. లేకపోతే లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహరించారు. నేను సీఎం అయ్యాక అధికారులను అడిగితే... కేంద్రం, రాష్ట్రాల మధ్య సఖ్యత లేక అలా జరుగుతూ వచ్చిందన్నారు. ఇప్పుడు రాష్ట్రం నుంచి శకటానికి అవకాశం లేదని, మూడు నెలలు ముందుగానే నిర్ణయం జరిగిపోయిందని చెప్పారు. మేము కేంద్రాన్ని అడిగాం. కర్ణాటక విషయంలో కూడా ఏదో సమస్యతో వారి శకటానికి ఆమోదం లభించలేదు. మాకు మాత్రం లెటర్ పెట్టమన్నారు. కర్ణాటక లెటర్ పెట్టింది. ఈ 2 లెటర్లు ప్రధాని వద్దకు వెళ్లాయి. ప్రధాని తెలంగాణకు అనుమతి ఇచ్చారు. కర్ణాటక లెటర్ రిజెక్ట్ అయింది.

పీఎంను కూడా ఇంప్రెస్ చేశారు...

ఇది మా హానర్, మాకు గౌరవం అని చెప్పాను. మా తెలంగాణకు సంబంధించిన శకటం అక్కడ లేకపోవడమనేది మీ గౌరవానికి సంబంధించినదని ఆయనతో అన్నాను. మీరిస్తే మేము గొప్పగా చెప్పుకొంటామని.. ఇవ్వకపోతే వచ్చే సంవత్సరం ప్రయత్నిస్తామని అన్నాను. ఇప్పుడు జనవరి 26న తెలంగాణ శకటం ఉంటుంది. అమిత్‌షా వద్దకు వెళ్లి 29 మంది ఐపీఎస్ అధికారులను అడిగాను. మంజూరైన పోస్టులు 79 ఉన్నాయని, ఇవి సరిపోవడం లేదని, 33 జిల్లాలు అయ్యాయని వివరించాను. 40 శాతమైనా పెంచాలని అడిగాను.. ఇది ఎలా సాధ్యం? అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లోనే 30 ఐపీఎస్‌లను నియమించామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్, టెర్రరిస్టు కార్యకలాపాలు వంటివాటిని అడ్రస్ చేయాలని.. ఇతర కార్యకలపాలు కూడా ఉంటాయని చెప్పగానే... 2024 బ్యాచ్ నుంచి 10 మంది ఐపీఎస్ అధికారులను అదనంగా ఇస్తామని చెప్పారు. నిర్మలా సీతారామన్ వద్దకు వెళ్లి లెక్కలు, కష్టాలు, అప్పులన్నీ చెప్పాను. కొత్త అప్పులొద్దు.. మీరు జోక్యం చేసుకుంటే 2, 3 శాతానికి జైకా, ఏడీబీ బ్యాంకు వంటి సంస్థలు అప్పులిస్తాయని చెప్పాను. అక్కడి నుంచి లోన్ తీసి, ఇక్కడికి మార్చాలని అడిగిన. వెంటనే ఆమె

> పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నేను దూకుడుగా ఉండాల్సిందే. ఆ పాత్ర అలాంటిది. ఈ రోజు అత్యంత కీలకమైన ముఖ్యమంత్రి హోదాలోకి మారాను. కళ్లు మూసి తెరిచేలోపు ఏదైనా తప్పుడు నిర్ణయం తీసుకున్నా, తేడా వచ్చినా రాష్ట్రానికి నష్టం వస్తుంది.

కేంద్ర శాఖ అధికారులను పిలిచి, రాష్ట్ర అధికారులతో మాట్లాడి, పరిశీలించాలని చెప్పారు. ఆ తర్వాత రాజ్‌నాథ్‌సింగ్ వద్దకు వెళ్లాను. కంటోన్మెంట్ విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పాను. తన శాఖాపరమైన అంశాలను పరిశీలిస్తానని ఆయన చెప్పారు. యంగ్‌స్టర్‌కు అవకాశం వచ్చిందని, తాను కూడా 49 ఏళ్లకే యూపీ ముఖ్యమంత్రి అయ్యానని ఆయన అన్నారు. గవర్నర్ వద్దకు వెళ్లి కూడా ఇదే చెప్పిన. ఇన్ని రోజుల పాటు ఉన్న పరిస్థితి వేరు, ఇప్పుడు వేరని చెప్పాను. రాజ్యాంగబద్ధంగా ఉన్న సంస్థలు, వీటిని అగౌరవపరిస్తే ఏమొస్తుంది, మీకున్న పెండింగ్ సమస్యలేవిటో మాకు చెప్పండి అని అడిగాను. ఆమె చాలా సంతోషంగా ఫీల్ అయ్యారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిశాను. వారికి 2009 నుంచి సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త కోర్టు భవనం, బడ్జెట్ వంటి చాలా అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. డిసెంబరు 31 లోపు సమస్యలను పరిష్కరిస్తానని చెప్పాను. అన్ని సమస్యలు పరిష్కరించాం. జీవోలు ఇచ్చేశాం. రాజేంద్రనగర్‌లోని 100 ఎకరాల్లో ఒకే రూఫ్ కింద క్వార్టర్లు, కోర్టు నిర్మించనున్నాం. హైకోర్టు ప్రస్తుత బిల్డింగ్‌ను నల్సార్ యూనివర్సిటీకి ఇవ్వాలని నిర్ణయించాం.

'కాంగ్రెస్ ముక్త్ భారత్ అని ప్రధాని అంటున్నారు. వారు రావాలనుకున్న స్టేట్‌లో మీరు సీఎం అయ్యారు. 2024 ఎన్నికల తర్వాతా ఇలాంటి పరిస్థితి ఉంటుందా?

అరాచక విధానాలు, హైహ్యాండెడ్‌నెస్‌ను చూసి ఆయన విసిగిపోయారని అనిపిస్తోంది. వ్యక్తులు కాకుండా, వ్యవస్థలను గౌరవించాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆయన ఇక్కడికి వచ్చినప్పుడు కలవకపోవడం(కేసీఆర్), అగౌరవపర్చడం జరిగాయి. నవీన్ పట్నాయక్ చాలా పరిపక్వతంగా కలుస్తారు. కానీ... అవసరం లేకున్నా... గోకి, నువ్వెంత, నేనెంత అని అనరు. గోడ మీదున్న రాయిని నెత్తి మీదేసుకున్నట్లు... రాష్ట్రానికి నష్టం చేశారు. ఈ పోకడలను కేంద్రంలోనివారు చూశారు. నేను వెళ్లగానే కాలేజ్ స్టూడెంట్ వచ్చినట్లుగా చూశారు. రేపు ఎన్నికలొస్తే కాంగ్రెస్ లైన్‌లోనే రాజకీయాలుంటాయి. కానీ... రాష్ట్ర అభివృద్ధి విషయానికొస్తే రాష్ట్ర ప్రతినిధిగా కేంద్రంతో సహకారాన్ని తీసుకోవాలని చూశా. వాళ్లు కూడా అలాగే చూశారు. నేను కేసీఆర్‌ను పరామర్శించడానికి వెళ్లినప్పుడు చర్చ జరిగింది. కానీ.. రాహుల్ మాత్రం వెళ్లి చూడాలన్నారు. వాళ్ల దృష్టిలో మనం కొంత హుందాగా వ్యవహరించాలన్నది రాహుల్ సూచనల్లో కనిపించింది.

రాహుల్ నుంచి అన్‌కండీషనల్ సపోర్ట్ ఉంది కదా?

దానిలో ఎలాంటి అనుమానం లేదు. మేడం సోనియాతో పాటు అందరూ ఓ కుటుంబ సభ్యుడిగా చూస్తారు.

రాష్ట్రంలో 33 జిల్లాలు అవసరమా? ఒకటి రెండు అసెంబ్లీ సెగ్మెంట్లకు జిల్లా ఇస్తే సంతృప్తి ఉంటుందా?

మనకుండే శక్తి అంతా సన్నగిల్లిపోయే విధానమిది. 33 జిల్లాలు ఉండాలా? వద్దా? అనే చర్చ కంటే.. ఎవరు ఏది అడిగినా.. చలో లేలో అన్నట్లుగా ఇచ్చారు. నేను ఎంపీగా చేసిన స్థానంలో 35 లక్షల ఓటర్లు ఉన్నారు. దేశంలోనే అతి పెద్ద నియోజకవర్గం. అక్కడ జిల్లా పరిషత్ మీటింగ్‌కు వెళ్లి, డయాస్ మీద కాకుండా కింద కూర్చున్నా. ఇంకా ఎవరొస్తలేరని చూస్తుంటే... అందరం వచ్చేశామని, కింద కూర్చునే వారెవరూ లేరని చెప్పారు. అంతకుముందు మహబూబ్‌నగర్ జెడ్పీ సమావేశానికి వెళితే 64 మంది జెడ్పీటీసీలు ఉండేవారు. అసెంబ్లీకి వెళ్లిన ఫీలింగ్ ఉండేది.

దానిపై ఏమీ ఆలోచించడం లేదా?

తప్పకుండా... రేపు అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో చర్చిస్తాం. అప్పట్లో రాజశేఖర్‌రెడ్డి హయాంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ కోసం ఒక కమిషన్‌ను వేశారు. అందులో ఎలాగైతే రిటైర్డు జడ్జిలను సభ్యులుగా పెట్టి ప్రజాభిప్రాయ సేకరణ చేశారో... మేర ఒక హైకోర్టు లేదా సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జిని, రిటైర్డ్ రెవెన్యూ అధికారులను పెట్టి, జిల్లాలు, మండలాలను పరిశీలిస్తాం.

33 జిల్లాల పేర్లు చెప్పగలరా?

ఆయన(కేసీఆర్) కూడా చెప్పలేరు. నామీద కోపంతో నా నియోజకవర్గాన్ని అటింత, ఇటింత చీల్చి కాకులకు, గద్దలకు వేసినట్లు చేశారు. నా నియోజకవర్గంలోని మూడు మండలాలు ఓ జిల్లాలో, మరో మూడు మండలాలు మరో జిల్లాలో ఉన్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ డీఈలతో మాట్లాడాలంటే ఎవరితో మాట్లాడాలో తెలియడం లేదు. ఐదు మండలాలను కాస్త ఎనిమిదో తొమ్మిదో చేశారు. మొత్తం రీ-ఆర్గనైజేషన్‌కు ఓ కమిషన్‌ను వేస్తాం. ప్రజాభిప్రాయాలను తీసుకుని, పూర్తిగా శాస్త్రీయ పద్ధతిలో, రాజకీయ జోక్యం లేకుండా, కమిషనే పూర్తిగా 119 నియోజకవర్గాలను తిరిగేలా చూస్తాం. అక్కడ మునిసిపాలిటీలు, మండలాలు ఎన్ని ఉన్నాయి? అర్బన్ ఏరియాలు, రూరల్ ఏరియాలు ఎలా ఉన్నాయన్న వివరాలన్నింటినీ తెలుసుకునేలా చేస్తాం. మండలాలను చేశారే తప్ప... కానీ మండల కార్యాలయంలో కుర్చీలు లేవు. సత్రంలో తిని, మఠంలో పడుకున్నట్లు ఉంది పరిస్థితి. ఒక పాఠశాల, ఆస్పత్రి, జూనియర్ కాలేజీ, పోలీస్ స్టేషన్ ఏవీ లేవు. దానిని మండలం అంటారు. కొడంగల్ నియోజకవర్గంలోనే ఎన్నికలకు ముందు హడావుడిగా మూడు మండలాలు ఇచ్చి, గోడలకు బోర్డులు తగిలించారు. ఇలాంటి వ్యవస్థ ఎప్పటికీ మంచిది కాదు. ఒకప్పుడు మా నారాయణ్‌పేట్ డివిజన్‌లో 18 మండలాలు ఉండేవి. ఒక డీఎస్పీ కింద 18 మండలాలు ఉండేవి. ఇప్పుడు వనపర్తి జిల్లాలో ఆరు మండలాలను ఎనిమిది మండలాలు చేశారు. ఆ ఎనిమిది మండలాలకు ఒక ఎస్పీ ఉన్నారు. ఒక గంటలో రౌండు కొట్టి రావొచ్చు. రాజకీయంగా చేస్తే ఎన్నో ఆరోపణలు వస్తాయి. అందుకే జ్యుడీషియల్ కమిషన్‌ను వేస్తే... ఇండిపెండెంట్‌గా వస్తారు. డీలిమిటేషన్ తర్వాత పెద్దగా వివాదాలు రాలేదు. అందుకే అదే పద్ధతిలో చేస్తాం.

జిల్లాలు అస్తవ్యస్తం.. ఇదే ఉదాహరణ

మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం ఏడు జిల్లాలకు విస్తరించి ఉంది. ఆ ఎంపీ ఏడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎస్ఈలతో మాట్లాడాలి. 25 ప్రధాన శాఖలు ఉన్నాయి. ఇలా ఎవరితో ఆ ఎంపీ మాట్లాడాలి? ఎన్ని జిల్లా పరిషత్ సమావేశాలకు వెళ్లాలి. అందుకే కమిషన్‌ను ఏర్పాటు చేసి, వాళ్లిచ్చే నివేదికపై అసెంబ్లీలో చర్చించి, డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌పై పేపర్లలో ప్రకటనలు ఇచ్చి అభ్యంతరాలను స్వీకరిస్తాం. 6 నెలల గడువు పెట్టుకుని చేయాలనుకుంటున్నాం.

> బీజేపీ ప్రభుత్వాలు లేని సీఎంల విషయంలో పక్షపాతం ఉంటుందన్న చర్చ బయట జరుగుతుందని నేను గుర్తుచేస్తే.. అలా ఉండదని ప్రధాని చెప్పారు. రాష్ట్ర అవసరాలను, సమస్యలను తమ దృష్టికి తెస్తే, నిబంధనల మేరకు అన్నింటినీ చేస్తామని అన్నారు.. అలాకాకుండా మా దగ్గరికి రాకుండా బయటే రాజకీయంగా మాట్లాడితే తాము చెప్పడానికి ఏముండదనీ అన్నారు.



> ఎప్పుడైనా రాహుల్ మొహంలోకి చూస్తే... ఏదైనా విషయం ఉందా? అని అడిగి తెలుసుకుంటారు. నా విషయంలో చాలా క్లారిటీతో ఉన్నారు. ఆ స్థానానికి రీచ్ కావడానికి కాంగ్రెస్‌లో ఎన్నేళ్లు పడుతుందో నాకు తెలియదు. రాహుల్‌గాంధీ నమ్మే వ్యక్తులు, అత్యంత దగ్గరగా చూసే ఇద్దరు, ముగ్గురు మనుషుల్లో నేను ఒకడిగా ఉన్నానని మాత్రం చెప్పగలను.

ప్రాజెక్టుల్లో అవినీతి..

విచారణపై సీజేకు లేఖ

కేసీఆర్ అవినీతిని రుజువుచేసేందుకు ఆధారాల సేకరణ

కేసీఆర్ అవినీతిని కక్కిస్తామన్నారు. ఏం చేయబోతున్నారు?

మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌లపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపిస్తామన్నాం. ఛత్తీస్‌ఢ్, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లపై జ్యుడిషియల్ విచారణ వేస్తామన్నాం. రేపో, ఎల్లుండో అందరితో చర్చించి, చీఫ్ జస్టిస్ ఆఫ్ తెలంగాణకు లేఖ రాస్తాం. రుజువులకు సంబంధించి యంత్రాంగాన్ని సిద్ధం చేశాం. గత ప్రభుత్వం నిర్ణయాలన్నీ ఒక బ్రహ్మపదార్థం. వారు. చేసిన అప్పు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశాను. జెన్‌కో, ట్రాన్స్‌కో డిస్కమ్‌లపై ఎన్ని అప్పులు చేశారనే దానిపై లెక్కలన్నీ బయటపెట్టాం. ఇరిగేషన్‌పై ఎంత తవ్వినా అంతు దొరకడం లేదు. ఏ కార్పొరేషన్‌పై ఎన్ని అప్పులున్నాయి? సర్కారు ఎంత ఖర్చు పెట్టింది? అధికారులు తలో లెక్క చెబుతున్నారు. స్మితా సభర్వాల్‌ను అడిగితే అడిషనల్ చార్జి ఇచ్చారని, తాను చూడలేదని చెప్పారు. రజత్ కుమార్ రిటైర్ అయ్యారు. అందుకే రాహుల్ బొజ్జాను వేశాం. ప్రజా పాలన పూర్తయింది. రేపట్నుంచి ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల వద్ద దరఖాస్తులిచ్చుకోవచ్చు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం.



> పంట వేసేవారికే పెట్టుబడి సాయం చేయాలని జీవోలో ఉంది. కానీ బంజరు భూములకు కూడా సాయం చేయాలంటే ఎలా? అలాంటి వాటికి కూడా రైతుబంధు ఇచ్చినందుకు వారిపై క్రిమినల్ కేసులు పెట్టే లోపలేయొచ్చు. కేసీఆర్ సర్కారు రెండు పంటలకు కలిపి మూడు కోట్ల ఎకరాలకు రైతుబంధు ఇస్తే, వాటిలో గుట్టలు, లేఅవుట్లు కూడా ఉన్నాయి. పనికిరాని బంజరు భూములున్నాయి. నిజంగా సాగు జరుగుతోంది రెండు కోట్ల ఎకరాల్లోనే. దీని గురించి నేను మాట్లాడితే బీఆర్ఎస్ వాళ్లు సోషల్ మీడియాలో అంతికించి వదులుతారు.

రుణమాఫీ సాధ్యమేనా?

రేవంత్- సాధ్యం అవుతుంది. నేను బ్యాంకర్ల మాట్లాడాను. లెక్కలూ తీశాం. మొత్తం రూ. 32 వేల కోట్లు ఉంది. రైతుల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. తొలుత ఆ లోన్ మొత్తం ఆ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తాం. ఆ కార్పొరేషన్‌కు ఆదాయం ఉండాలి. అందుకే ప్రభుత్వ ఆదాయ వనరుల్లో కొంతమొత్తాన్ని ఆ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తాం. మూడు నాలుగు ప్రాంతాల్లో నుంచి వచ్చే ఆదాయంలోకొంత మొత్తాన్ని కార్పొరేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తాం. దాంతో ప్రతి నెలా ఆరేడు వందల కోట్లు జమవువుతాయి. ఫలితంగా రీపేమెంట్‌పై బ్యాంకర్లకు నమ్మకం పెరుగుతుంది. రైతుబంధు వేయలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. ఇప్పటికే 25 లక్షల మందికి రైతుభరోసా వేశాం. మిగతా వాటినీ త్వరలోనే వేస్తాం. గత ప్రభుత్వం ఏ రోజు కూడా టైమ్‌కు జీతాలివ్వలేదు. నేను ఐదో తేదీలోగా ఉద్యోగులకు జీతాలిచ్చిన. అందుకే రైతుభరోసాకు నాలుగు రోజులు లేటైంది. నెల రోజుల్లో మొత్తం పూర్తి చేయాలని అనుకుంటున్నాం. రైతుబంధును కూడా కొన్ని ఎకరాలకే పరిమితం చేసే విషయంపై అసెంబ్లీలో చర్చ పెడతాం. కాంగ్రెస్ 420 వాగ్దానాలంటూ విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు.. పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చారు? దళితులకు మూడు ఎకరాలు భూమి ఇచ్చారా? కేజీ టూ పీజీ ఇచ్చారా? వాళ్లు అడ్డగోలుగా ఫెయిల్ అయ్యారు? నేను వచ్చి కుర్చీ వెతుక్కుంటుంటే ఆ టైమ్ కూడా ఇవ్వడం లేదు. బావా బావమరదులు బిల్లారంగాల్లా తయారై చేరో దిక్కు వాయిస్తున్నారు.

కేసీఆర్ ఉన్న ఇంటిని భట్టికి ఎందుకు ఇచ్చారు?

అక్కడ ఐదు పెద్ద బంగళాలున్నాయి. దాన్ని ఏయే అవసరాలకు ఎలా వాడాలో నిర్ణయించాం. గతంలో వైఎస్ ఉన్న క్యాంపు ఆఫీసును గెస్ట్ హౌజ్‌గా వాడతాం. పక్కనే ఉన్న దాన్ని సీతక్కకు ఇచ్చాం. కేసీఆర్ ఉపయోగించిన ఇంటిని భట్టి విక్రమార్కకు ఇచ్చాం. పెద్ద కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రజావాణి కోసం ఇచ్చాం. దాని వెనుకు సెక్రటేరియట్ అంత పెద్ద బిల్డింగ్ ఉంది. దాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ కింద వాడుతున్నాం. దానికి ఐఏఎస్ అధికారిణి దివ్యను నియమించాం. పూర్తిగా నైపుణ్య శిక్షణ ఇచ్చి విదేశాలకు కూడా యువతను పంపుతాం. కడియం లాంటి వారు కేసీఆర్ ఇలాఖాలో వెట్టిచాకిరికి అలవాటు పడి ఏదో మాట్లాడుతున్నారు.

నాకు కావాల్సిందంతా కాంగ్రెస్ ఇచ్చింది

ఇక పార్టీ రుణం తీర్చుకుంటా.. గర్వంగా చెప్పుకునేలా అభివృద్ధి

ఫిబ్రవరిలోపు 22 వేలు, డిసెంబరులోపు 2 లక్షల ఉద్యోగాల భర్తీ

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం.. నామినేటెడ్ పదవులన్నీ వెంటనే భర్తీ చేస్తాం



> ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండకూడదో కేసీఆర్‌ను చూసి నేర్చుకున్నా, ప్రజల్లో ఉంటూ నిత్యం వారికి అందుబాటులో ఉంటా. కాంగ్రెస్ పార్టీ నాకు కావాల్సిందంతా ఇచ్చింది. ఇక నేను పార్టీ రుణం తీర్చుకోవాలి. తెలంగాణ మాడల్ అని కాంగ్రెస్ రేపు జరగబోయే ఎన్నికల్లో గర్వంగా చెప్పుకునేలా రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతా.

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఎంతవరకు వచ్చింది?

ఇప్పటికే వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నాం. టీఎస్‌పీఎస్సీ కమిషన్ ఛైర్మన్‌తో పాటు ఐదుగురు సభ్యులను రాజీనామా చేయాలని వ్యక్తిగతంగా కోరాను. వారి రాజీనామాలను గవర్నర్ రాష్ట్రపతికి పంపారు. అయితే తొలగింపునకు గల కారణాలపై రాష్ట్రపతి కొన్ని విషయాలపై స్పష్టత అడిగారు. ఆ ఫైల్ మళ్లీ గవర్నర్ నుంచి మాకు వచ్చింది. వివరాలన్నీ మళ్లీ పంపిస్తున్నాం. అయితే టీఎస్‌పీఎస్సీకి ఛైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులను నియమించుకునే స్వేచ్ఛ ప్రభుత్వానికి ఉంది. ఐదు పదవులు ఖాళీ ఉన్నందున వాటిని ముందుగా భర్తీ చేస్తాం. ఛైర్మన్ లేకుండా కొత్త నోటిఫికేషన్లు, నియామకాలు చేపట్టలేం. రాష్ట్రపతి నుంచి ఆమోదం లభించినవెంటనే కొత్త ఛైర్మన్‌ను నియమించి నియామకాలు ప్రారంభిస్తాం. వచ్చే నెలాఖరులోగా 22 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఈ ఏడాది డిసెంబరు లోపు 2 లక్షల నియామకాలు పూర్తి చేస్తాం. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని ముందే చెప్పాం. చేసి చూపిస్తాం. అయితే ఖాళీగా ఉన్నందున బావ బామ్మర్దులు (కేటీఆర్, హరీష్‌రావు) ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. వారివి బుర్రలేని మాటలు.. 420 అనడమేంటి..? పదేళ్ల అధికారంలో ఉండి గాడిదలు కాశారా..?

పార్టీపై ఫీల్ గుడ్ లేనందున హైదరాబాద్‌లో మీకు సీట్లు రాలేదు.. ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

పని, ప్రవర్తన, సుపరిపాలనతో ఇక్కడి ఓటర్ల మనసు గెలుస్తాం. దీంతో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సీట్లు వస్తే ప్రాతినిధ్యం పెరుగుతుంది. అలాగే భవిష్యత్తులో ఎమ్మెల్సీల సంఖ్య పెరుగుతుంది. అందులోనూ ఇక్కడి నేతలకు ప్రాతినిధ్యం కల్పిస్తాం.

మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు?

సీఎం: మైనార్టీకి ఇవ్వాలని అనుకుంటున్నాం. ఇవ్వాలంటే ఎమ్మెల్సీ ఇవ్వాలి. దానికి గవర్నర్ నుంచి అనుమతి కావాలి. రాజకీయ నేపథ్యం ఉంటే ఆమోదించనని గవర్నర్ అంటున్నారు. అవన్నీ పరిశీలిస్తున్నాం. రెండు మూడు రోజుల కిందటే ప్రక్రియ మొదలుపెట్టాం. ఇది కూడా 100 రోజుల్లోపు పూర్తవుతుంది. నామినేటెడ్ పదవులన్నీ వెంటనే భర్తీ చేస్తాం. ఎన్నికల సమయంలో పార్టీ మాట ఇచ్చిన వారందరికీ న్యాయం చేస్తాం.



ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ ఉంటుందా?

తప్పకుండా ఉంటుంది. ఆయన పార్టీకి రెండు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టులు ఇస్తామని ముందే చెప్పాం. గవర్నర్ కోటాలో కోదండరాంను ఎమ్మెల్సీ చేస్తాం. ఆయనలాంటి మేధావి చట్టసభల్లో ఉండాలి. తెలంగాణ సమాజం కూడా ఆయన్ను కోరుకుంటోంది. గతంలో చుక్కా రామయ్య లాంటి మేధావులను చూశాను. ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నా. కానీ అక్కడ నేడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ఇరానీ కేఫ్‌లో కూర్చుని రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. అక్కడంతా దొర గారి (కేసీఆర్) మార్కు కనిపిస్తోంది. శాసనమండలిలో వివిధ రంగాల మేధావులను తెచ్చి మళ్లీ పూర్వ వైభవం తేవాలన్నది నా కోరిక.



ఫార్మాసిటీపై తప్పుడు సందేశం వెళ్లింది..

నా మాటలను కొందరు తప్పుగా ఊహించుకున్నారు. ఫార్మాసిటీ కాదు ఫార్మా విలేజీలు అని చెప్పాను. ఈ విషయంపై స్పష్టత ఇచ్చేందుకు ఈరోజు ఫార్మా, బల్క్‌డ్రగ్ కంపెనీల యాజమానులతో 3 గంటల పాటు సమావేశం నిర్వహించా. అనుమానాలన్నీ తీర్చా. అందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటాను. ఎప్పుడైనా కలవవచ్చని చెప్పాను.

రేవంత్ ఎప్పటికీ ఇలాగే ఉంటారా.. మార్పు వస్తుందా?

ఎలాంటి మార్పు ఉండదు. ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండకూడదో కేసీఆర్‌ను చూసి నేర్చుకున్నా. ప్రజల్లో ఉంటూ నిత్యం వారికి అందుబాటులో ఉంటా. కాంగ్రెస్ పార్టీ నాకు కావాల్సిందంతా ఇచ్చింది. ఇక నేను పార్టీ రుణం తీర్చుకోవాలి. తెలంగాణ మాడల్ అని కాంగ్రెస్ రేపు జరగబోయే ఎన్నికల్లో గర్వంగా చెప్పుకునేలా రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతా. అధికారంలో లేకపోయినా 18 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా. అయినా నన్ను వీడకుండా అనేకమంది నేతలు నాతో ఉంటున్నారంటే నా మాటంటే గౌరవం. ఇచ్చిన మాట తప్పనన్న నమ్మకం. ముఖ్యమంత్రిగా కూడా నా మాటకు కట్టుబడి ఉంటా. ఎన్నికల్లో గెలిచాక మీవద్దకు వస్తానన్నా. వచ్చాను. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేసి మీవద్దకు మళ్లీ వస్తా. వంద రోజుల మా పాలనను పోస్టుమార్టం చేయండి.




వాళ్లు గేమ్ మొదలుపెడితే..

నేను తగ్గేదే ఉండదు!

నాకై నేను మాత్రం ఫిరాయింపులను ప్రోత్సహించను

ప్రజాతీర్పునకు కేసీఆర్ కట్టుబడి ఉంటారనే భావిస్తున్నా

ఆయన విజ్ఞుడనే అనుకుంటున్నా.. రంగస్థలం సిద్ధం చేస్తే తెగబడటమే
అధికారం అండ కోసం కేసీఆర్ బీజేపీతో చేతులు కలపొచ్చు
అలాగైతే మా నెత్తిన పాలు పోసినట్టే.. రాహుల్ వల్లే నాకంత ధైర్యం
హామీలు నెరవేర్చి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతాం
ఏపీ సీఎం జగన్ నాకు ఫోన్ కూడా చేయలేదు: సీఎం రేవంత్‌రెడ్డి



ఆర్కే: ఓటుకు నోటు కేసులో జరిగిన పరాభవం మరిచిపోయారా? మరిచిపోయే పరిస్థితి ఉండకపోవచ్చు. ఆ రోజు జైలుకు వెళ్లి బెయిల్‌పై తిరిగొచ్చినప్పుడు తొడ గొట్టి.. పడగొడతాం అని సవాలు విసిరారు కదా. ఆ సన్నివేశాన్ని ప్రస్తుతం అందరూ గుర్తు చేసుకుంటున్నారు. తొడగొట్టి పడగొట్టారు. మొన్న ఆస్పత్రిలో కేసీఆర్‌ను పలకరిస్తే.. ఆయన రియాక్షన్ ఎలా ఉంది?

సీఎం: సరే. ఆయనకు ఇష్టం ఉన్నా లేకున్నా.. నేను బాధ్యతలో ఉన్నా కాబట్టి పలకరించినా. ఆ రోజు రాత్రి ఆయన పడంగానే నాకు సమాచారం వచ్చింది. అధికారులకు చెప్పి తక్షణమే గ్రీన్‌ఛానల్ (అంబులెన్సు మార్గంలో ఏ వాహనమూ అడ్డు రాకుండా ఏర్పాటు) ఏర్పాటు చేయమని ఆదేశించా.

అసెంబ్లీలో తను కూర్చుండే (ముఖ్యమంత్రి) సీట్లో తనకు అసలు ఇష్టం లేని రేవంత్‌రెడ్డి కూర్చోవడం చూడలేక, కేసీఆర్ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారనేది నాకున్న సమాచారం. ఆయన పడ్డాడని పలకరించడానికి వెళ్లినా పుండు మీద కారం చల్లినట్లు ఉంటుంది కదా? అలాంటి ఫీలింగ్ కలిగి ఉన్నారా?

మనసులో ఉండొచ్చు. నన్ను అణిచివేయాలనుకుని ఆయన చేసిన అన్ని రకాల ప్రయత్నాలు అందరికీ తెలుసు. ఆ పరిస్థితి నుంచి.. సీఎం హోదాలో నేను వెళ్లి కలవడం అనేది... చాలా భావోద్వేగాలు ఉన్నా, అన్నింటినీ కంట్రోల్ చేసుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించా. నచ్చని వ్యక్తుల ముఖాలు చూడటానికి కేసీఆర్ ఇష్టపడకపోవచ్చు. ఒకరకంగా నాకు ఆయన్ను కలిసి నేను ముఖ్యమంత్రిని అయ్యానని, ఎదురుగా నిలబడి చెప్పే అవకాశం వచ్చినట్లే కదా. విజయం అనే ఆత్మసంతృప్తి ఉంటుంది. అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ పార్లమెంట్‌కు వెళ్తే తారసపడే సందర్భం రాకపోవచ్చు. ఓడిపోతడు వందశాతం అని గతంలో చెప్పిన. బరిలో నుంచి తప్పుకోవడం మంచిది అని కూడా చెప్పిన. ఇది జరుగుతుంది.

> ఫిరాయింపుల వంటి వాటికి తెరలేస్తే ఏది ఎక్కడికి దారితీస్తదో ఎవరూ ఉహించలేరు. నేనైతే జానారెడ్డిని మాత్రం కాను. అంతవరకు మీకు క్లారిటీ ఉంది. ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు. బాధ్యత ఇచ్చారు. దానికి మాతోపాటు అందరూ గౌరవించాలని కోరుకుంటున్నా. ఒక వేళ తెగపడటం మొదలుపెడితే.. నేనైతే ఎక్కడా తగ్గేది ఉండదు.

నిజంగానే అధికారంలోకి వస్తామని నమ్మారా మిత్రమా?

వందశాతం నమ్మినా.

అధికారంలోకి వస్తామని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా ఇలా చెప్పుకోలేకపోయారు. తేదీ, సమయంతో సహా చెప్పడం అసాధారణం. ఆ ధైర్యం ఎక్కడినుంచి వచ్చింది. రాహుల్‌గాంధీ వల్లేనా?

రాహుల్‌గాంధీయే. నేను పీసీసీ అధ్యక్షుడిని అవుతానని చెప్పి అయ్యాను. ముఖ్యమంత్రిని అవుతానని చెప్పి అయ్యాను. ఇవి జరగడానికి కారణం రాహుల్‌గాంధీ గారే. ఆయనకు చాలా స్పష్టత ఉంది. నువ్వు అందరినీ కలుపుకొని పోవాలి అని రాహుల్‌గాంధీ చెప్పారు. దాంతో క్లారిటీ ఉండె. కేడర్‌కు కూడా కాన్ఫిడెన్స్ ఇవ్వాలె. వార్ జోన్‌లో ఉన్నప్పుడు వార్‌ను లీడ్ చేస్తున్నప్పుడు నాదే ఆ బాధ్యత. అందుకనే తేదీలతో సహా ముందే చెప్పా. డిసెంబరు 9వ తేదీన ప్రమాణ స్వీకారం అని చెప్పిన. అయితే, 7వ తేదీనే చేశాం. 9వ తేదీన అసెంబ్లీని ప్రారంభించాం. ఆరు గ్యారంటీల అమలు గురించి కూడా ప్రకటించాం. అసెంబ్లీ సమావేశాల్లో వారికి (ప్రతిపక్షానికి) ఎక్కువ అవకాశం ఇచ్చాం. వాళ్లు పోడియంలోకి వచ్చి అల్లరి చేసినప్పుడు సస్పెండ్ చేస్తామని స్పీకర్ చెబితే... వాళ్లను సస్పెండ్ చేయొద్దు.. మైక్ ఇచ్చి మాట్లాడనివ్వాలి అని చెప్పిన. వాళ్లు చేసిన పాపాలను మనం చెబుతుంటే వినడమే వారికి శిక్ష. కాబట్టి వాళ్లను కూర్చోబెట్టాలి అన్నా. నేను కూడా సభలో కూర్చున్నా. దాంతో బావాబామ్మర్దులిద్దరూ కదలకుండా కూర్చునే పరిస్థితి కల్పించినం.

ఫలితాలు వచ్చిన తర్వాత కొంతమంది ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేశారు కదా!

నిజమే. కాంగ్రెస్ పార్టీలో ఆ స్వేచ్ఛ ఉంటుంది. నేను కూడా అందరి అభిప్రాయాలు తీసుకోవాలని చెప్పా. అది ప్రజాస్వామిక ప్రక్రియ. సీఎల్పీ సమావేశంతోపాటు సీపీఐ అభిప్రాయం కూడా తీసుకోమని చెప్పా.

నాకు తెలిసి 49 మంది ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి పేరు చెప్పారు. 8 మంది అధిష్ఠానానికి వదిలేయమన్నారు. నలుగురు తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించమన్నారు.

నెంబర్ నాకు తెలియదు. తెలిసినా చెప్పలేను. పార్టీ పరంగా చూసుకున్నా, ఎమ్మెల్యేల పరంగా చూసుకున్నా మనకు ప్లస్. పీసీసీ అధ్యక్షుడిగా ఉండటం, ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించడం కలిసొచ్చే అంశాలు అని భావించా.

కాంగ్రెస్‌కు వచ్చిన మెజార్టీ చాలా తక్కువ. చిన్న రాష్ట్రం. 119 మంది. మీకు 64, సీపీఐకి ఒకటి. ఒక అర డజను మంది అటు ఇటు అయితే ఖేల్‌ఖతం.

ఇట్లాంటి వాటికి తెరలేస్తే ఏది ఎక్కడికి దారితీస్తదో ఎవరూ ఉహించలేరు. నేనైతే జానారెడ్డిని మాత్రం కాను. అంతవరకు మీకు క్లారిటీ ఉంది. ప్రజలు ఒక తీర్పు ఇచ్చారు. బాధ్యత ఇచ్చారు. దానికి మాతోపాటు అందరూ గౌరవించాలని కోరుకుంటున్నా. ఒక వేళ తెగపడటం మొదలుపెడితే..

మీ ముందు ఎవరూ నిలబడలేరంటారు. కేసీఆర్‌కు సమఉజ్జీ కదా.

నిలబడలేరని అనను. కానీ, ఆ పరిస్థితే వస్తే మాత్రం నేనైతే ఎక్కడా తగ్గేది ఉండదు.

కేసీఆర్ కూడా 2014లో తక్కువ మెజార్టీ ఉంది.. సుస్థిర ప్రభుత్వం కోసం అంటూ అన్ని పార్టీల వారిని చేర్చుకున్నారు.

ఆయన ఒక కారణం చూపించారు కానీ తన అరాచకత్వానికి ఎవరూ అడ్డు ఉండకూడదనే విధానంతో అలా చేశారు. రాజశేఖర్‌రెడ్డి గారికి 2009లో 153 సీట్లు వచ్చినప్పుడు... 148 కదా నెంబర్ గేమ్..

అప్పటికే ఆయన (వైఎస్) ప్లాన్ చేశారు కదా. ఆయన చనిపోవడానికి ముందు తెలుగుదేశం నుంచి కొంత మందిని, టీఆర్‌ఎస్ నుంచి కొంతమందిని తీసుకోవడానికి అంతా స్కెచ్ వేసుకున్నారు. కానీ, నేను మాత్రమే అనే దానికి ప్రకృతి ఒప్పుకోదు.

> నేను ఫాల్‌గేమ్ మొదలుపెట్టను. తప్పుడు పనులను ప్రోత్సహించను. ఒకవేళ వాళ్లు గేమ్ మొదలు పెట్టారనుకో.. రేసులో పరిగెత్తడం అనేది ఇక స్టార్ట్ అయితది కదా ఎవరికైనా.

> ఈ పిలగాడు చేస్తడు.. ఈ పిలగాడు కష్టపడతడు.. ఇతనికి అవకాశం ఇస్తే రాష్ట్రానికి మేలు జరుగుతది.. అని ప్రజలు అండగా ఉంటే ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఎదుర్కోగలం. మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది. మా వద్ద పెట్టుబడులు, అధికారం, దుర్వినియోగం ఏమీ లేవు కదా. నల్లప్యాంటు, తెల్లషర్టు వేసుకుని ఊరూరూ తిరగడం, ప్రజలతో కలవడం. వారితో (బీఆర్‌ఎస్‌తో) పోల్చితే మనదగ్గర మందీమార్బలం లేదు కదా...



ఔను ప్రకృతి ఒప్పుకోదు. కేసీఆర్ అన్ని పార్టీల నాయకులను తీసుకొని పోయినా పదేళ్ల తర్వాత నిలదొక్కుకున్నారా? చంద్రశేఖర్‌రావు దేశాన్ని కాదు... ప్రపంచాన్ని ఏలుతారు.. ప్రధానమంత్రియే కాదు.. చంద్రమండలానికి కూడా రాజు అవుతాడని ఆయన చుట్టూ ఉన్నవారు చెప్పారు కదా. ఏమైంది. యశోదా ఆస్పత్రిలో పడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది కదా.

మీ పార్టీలో నుంచి కొంత మందిని లాగేయడానికి చూస్తే.. ప్లాన్‌ఏ, ప్లాన్ బీ?

గేమ్ మొదలుపెడితే ఎటు దారి తీస్తుందో ఆ రోజే తెలుస్తుంది. ఇట్లైతే అట్లయితది.. అట్లైతే ఇట్లయితది అని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుని ఇవన్నీ చెబితే అహంభావం అనుకుంటారు. లేకపోతే, చూడబ్బా 30 రోజులు కూడా కాలేదు ఆ బలుపు మాటలు ఏందని చర్చకు దారితీస్తుంది. ఆ చర్చలకు నేను పోదల్చుకోలేదు. చంద్రశేఖర్‌రావు విజ్ఞుడు అని భావిస్తున్నా. ప్రజల తీర్పుకు కట్టుబడి ఉంటారని భావిస్తున్నా. పిల్లలు, అల్లుడు దుందుడుకుగా ప్రవర్తిస్తే చంద్రశేఖర్‌రావే నిలువరిస్తారని అనుకుంటున్నా. అలా కాకుండా.. రంగం సిద్ధం చేసి రంగస్థలాన్ని తయారుచేస్తే..

కాలు దువ్వుదామంటే దువ్వుదామనుకోవడమే..

నాకు కొత్తగా పోయేది ఏముంది సార్. చెప్పండి.. తెలంగాణ రాష్ట్రానికి రెండో సీఎం రేవంత్ రెడ్డి అనేది కేసీఆర్‌కి ఇష్టమున్నా ఇష్టం లేకపోయినా, వాళ్ల కుటుంబానికి కష్టమైనా.. కొంతమందికి అసలే నచ్చకపోయినా సీఎంను అయినా కదా. 30 రోజులు నేను నా బాధ్యతలు నెరవేర్చి మీ ముందుకు వచ్చి కూర్చున్నా కదా. ఈ 30 రోజుల్లో నేను బ్యాలెన్స్‌గా వ్యవహరించానని మీరు భావిస్తున్నారు కదా. ఇక ముందు కూడా నేను ఇలాగే ఉండామనుకుంటున్నా.

ఉంటే మంచిది..

ఉంటే అందరికీ మంచిది. నిజంగా ప్రజల తీర్పు కోసం వెళ్లినప్పుడు కొట్లాడు. రేపు పార్లమెంటు ఎన్నికలు ఉన్నాయి. కొట్లాడు. నువ్వేం గెలుస్తావ్, నేనేం గెలుస్తా, మోదీ ఏం గెలుస్తారు, కిషన్‌రెడ్డి ఏం గెలుస్తారు.. లెట్ దెం డిసైడ్ (ప్రజలే నిర్ణయించనీ).

పార్లమెంట్ ఎన్నికలు మీకు మెయిన్ టెస్ట్. కాంగ్రెస్‌కు మెజార్టీ స్థానాలు గెలిపించుకోలేని పక్షంలో సీఎంగానూ, పార్టీలోనూ మీరు బలహీనమవుతారు కదా?

అత్యంత కీలక బాధ్యత. దాని మీద దృష్టి పెడుతున్నాం. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలిస్తామని ప్రకటించి.. ఇప్పటికే రెండు అమలు చేశాం. మిగతా వాటికి దరఖాస్తులు తీసుకున్నాం. ఇవాల్టితో ముగిశాయి. నిన్నటికి ఒక కోటి రెండు లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇవాళ కూడా 15 లక్షలు వచ్చి ఉంటాయి. వీటన్నింటినీ అమలు చేసి ఒక పాజిటివ్ వైబ్‌తో ఓట్లు అడగాలని నేను అనుకుంటున్నా.

బీజేపీ బీఆర్‌ఎస్ లోక్‌సభకు పొత్తు పెట్టుకుంటే?

పరోక్షంగా పొత్తు పెట్టుకుంటారు. ప్రత్యక్షంగా పెట్టుకోరు. ప్రత్యక్షంగా పెట్టుకుంటే మా నెత్తిన పాలు పోసినట్లే. ప్రజలకు స్పష్టత వస్తుంది. ముసుగు తీసినట్లు. కర్నాటకలో ఏమైంది.. అసెంబ్లీ ఎన్నికల వరకు జేడీఎస్ బీజేపీ దూరంగా ఉన్నాయి. ఎన్నికల్లో దూరంగా ఉండి అధికారం సాధించాలనుకున్నారు. విడిపోయి కొట్లాడినట్లు చేశారు. కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పని చేస్తామంటున్నారు. కానీ, కర్నాటకలో మైనార్టీలు, లెఫ్ట్ అంతా కాంగ్రెస్ వైపు వస్తున్నారు. తెలంగాణలో కూడా బీజేపీ, బీఆర్‌ఎస్ కలిస్తే కేసీఆర్ ఏం చెప్పి ఓట్లు అడగాలి. మోదీని ప్రధాని చేయాలని అడిగితే.. నీకెందుకయ్యా, మోదీని ప్రధాని చేయాలనుకుంటే ఆయనకే ఓటు వేస్తాం నీకెందుకు వేయాలి అనుకుంటరు. రాహుల్‌కి ఓటేయాలని అడిగే నాకు ఓట్లు వేస్తారు. కేసీఆర్ చివరికి ఆటలో అరటి పండుగా మిగిలిపోతారు.

> పదేళ్లు సీఎంగా ఉండగా ఆయనకు అంబులెన్స్ అవసరం పడలేదు. దిగిపోగానే అంబులెన్స్ అవసరం పడింది. తక్షణమే ఆరోగ్యశాఖ కార్యదర్శిని, డీజీని అక్కడ ఉండి అన్ని ఏర్పాట్లు చేయమని చెప్పా.



పొత్తు లేకపోతే మీరిద్దరు కలిసి (బీఆర్‌ఎస్‌ను) మింగేస్తారు కదా. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ ఉంటుంది. ఇప్పుడు మీరు పవర్‌లో ఉన్నారు. కేంద్రంలో బీజేపీ ఉంది. మీ ఇద్దరి మధ్య బీఆర్‌ఎస్ పరిస్థితి?

మీరు చెప్పింది ఆలోచించదగ్గదే. ఏదో ఒక అధికారం అండ లేకుండా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేమనే భావన కేసీఆర్‌లో కనిపిస్తోంది. ఆ భావన బీజేపీకి దగ్గర చేయడానికి అవకాశం ఉంది. మీరు చెప్పాక ఆ లాజిక్ నాకు అర్థమవుతోంది.

ప్రాంతీయ పార్టీలు బీజేపీని కాదని బతకలేని పరిస్థితులు వచ్చాయి.

ఆ ప్రమాదం ఉంది. నెత్తి మీద వేలాడుతున్న కత్తి. కేంద్రం అండ ఉంటే ఎదుర్కోవచ్చనే భావన, కొన్ని బాధలు తప్పుతాయనే అభిప్రాయం ఏపీలో కూడా ఉంది కదా!

ఇక్కడ బీఆర్‌ఎస్‌కు అది తప్పని పరిస్థితి.

బీజేపీతో కేసీఆర్ కలవడానికి ఎక్కువ అవకాశం ఉంది. బీజేపీకి కూడా ఇక్కడ పెద్ద హోప్ లేదు కదా. ఏపీలో ఓ నమ్మకమైన పార్టనర్, తెలంగాణలో ఓ నమ్మకమైన పార్టనర్ ఉంటే దక్షిణాదిలో వాళ్ల నంబర్ యాడ్ అవుతది. కేసీఆర్‌తో వాళ్లకు ఉన్న పాత మిత్రుత్వం, బంధుత్వం కూడా పొత్తుకు అవకాశం కలిగిస్తుంది.

నన్ను కలిసిన ఎంపీలను జగన్ తిట్టారు

చంద్రబాబు బీజేపీతో కలవాల్సి వస్తే అది వాళ్లిష్టం.. ప్రజల ప్రయోజనాలకు అవసరమైతే జగన్‌ను కలుస్తా

ఆర్కే: ఢిల్లీలో మీరిచ్చిన డిన్నర్‌కు హాజరైన వైసీపీ ఎంపీలను జగన్ తిట్టారట. ఇవాళ కూడా ఒక ఎంపీ వెళ్లి టికెట్ కోరితే.. పోయి రేవంత్‌ను అడుక్కోండి అన్నారట? నిజమేనా?

సీఎం: చాలా విషయాలు నాకు తెలుసు. సీఎంగా కొన్ని చెప్పలేను. కలిసి పనిచేసిన ఎంపీలకు సీఎం అయ్యాక డిన్నర్ ఇచ్చాను. పార్టీలు చూడలేదు. జగన్ చీవాట్లు పెట్టినట్లు నేనూ విన్నా. ఆయన పార్టీ. ఆయన ఇష్టం. నేను ఎంపీగా ఉండగా కలిస్తేనే తిట్టాడంట. ఇక ఏపీలో టికెట్లు మా షర్మిలమ్మతోనే ఇప్పిస్తాం. జగన్, చంద్రబాబుకు ఎన్ని బీఫాంలు ఉన్నాయో మాకూ అన్నే ఉన్నాయి కదా?

రాజకీయంగా జగన్‌తో మీకు సఖ్యత లేదు.. జగన్ దృష్టిలో రేవంత్ అంటరానివాడు అన్నమాట?

అయి ఉండొచ్చు. సఖ్యత మాత్రం లేదు. ఆయన మా ప్రత్యర్థి అని అనుకోవడం లేదు. నేను రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటుంటే.. ఆయన మోదీ కావాలని అనుకుంటున్నారు. కేసీఆర్‌ను ఓడించాలని నేను అనుకుంటే, గెలిపించాలని జగన్ అనుకున్నారు. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలను కూర్చుని చర్చించుకోవాలనే సానుకూల దృక్పథంతో ఉన్నా. పార్టీ పరంగా వస్తే నా లైన్ వేరు. ఏపీలో జరిగే చాలా పరిణామాల మీద నేను స్పందించలేదు. అక్కడి పార్టీ స్పందిస్తుంది. ప్రభుత్వపరంగా ప్రధానితో ఉన్నట్లే పక్క రాష్ట్ర సీఎంలతో సంబంధాలు ఉండాలి. కృష్ణాలో నీటి సమస్య వస్తే.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చెప్పా. ప్రజల అవసరాల కోసం విజ్ఞతతో వెళ్దామనుకుంటున్నా. వాళ్లూ అలా ఉండాలనుకుంటున్నా. నా వైపు నుంచే ఒక అడుగు ముందుకే. అవసరం అయితే జగన్‌ను కూడా కలుస్తా.



పూర్వ గురువు బాబు బీజేపీతో కలవాల్సి వస్తే?

అది వాళ్ల ఇష్టం. ఏపీ రాజకీయంతో మాకేం సంబంధం? అక్కడ కాంగ్రెస్ ఉద్దండులు ఉన్నారు. వారే స్పందిస్తారు.

ఏపీపై రాహుల్‌కు ఆశ పెరిగినట్లుంది?

పార్టీపై నమ్మకం వచ్చింది. ఏపీలో పార్టీ బలోపేతం, విస్తరణకు అవసరమైన సహకారం నేను ఇవ్వాలి. షర్మిలకు మద్దతు ఇస్తే పార్టీకి ప్రయోజనం అంటే నిమిషం కూడా ఆలోచించను.

> రెండేళ్లే ఉంటాననుకోండి.. ఆ రెండేళ్లు నా ముద్ర ఉండాలి కదా.. గ్రామీణ, రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు ఈ పదవి ఎవరెస్టు ఎక్కినదాని కంటే ఎక్కువే. ఎన్నేళ్లు అనేది కాలం నిర్ణయిస్తుంది.

> ఏపీలో పరిస్థితులు చక్కదిద్దేందుకు అండగా నిలవాల్సిన బాధ్యత నాపై ఉంది. షర్మిల ఏపీ కాంగ్రెస్‌కు కాబోయే అధ్యక్షురాలు. కొన్ని విషయాలను పాజిటివ్‌గా తీసుకెళ్లాలి.

రేవంత్ రెండేళ్లే ఉంటారని అనుకుంటున్నారు?

ఫలితాలు రాకముందే చాలామంది మేమే సీఎంలమని చెప్పుకొన్నారు. నేను అభ్యంతరం పెట్టలేదు. మా మంత్రులు నా కంటే సీనియర్లు. నేను టీం లీడర్‌ను. ఏ శాఖ తరఫున కేంద్రం వద్దకు వెళితే ఆ శాఖ మంత్రిని వెంటబెట్టుకుని వెళుతున్నా.. చాలా మంది నన్ను వద్దనుకున్నారు.. ఆపగలిగారా.. మనం ప్రజలతో ఉన్నంతవరకు మంచి చేయాలి.

ఇక్కడివరకు వస్తారని ఊహించారా?

ఏదైనా చేయాలని అనుకున్నాక.. ఇక ఆలోచించను. మీలాంటి దగ్గరగా ఉన్నవారు తప్ప దీనిని ఎవరూ ఊహించి ఉండరు. జడ్పీటీసీ సభ్యుడిగా ఉన్నప్పటి నుంచి నా బాధ్యతలను బట్టి కొన్ని నేర్చుకుంటూ కొన్ని వదిలించుకుంటూ వచ్చా. .

రేవంత్ రెడ్డి సీఎంగా ఉండటం వల్ల మీ గురువు గారికి (చంద్రబాబుకు) ఊపిరి పీల్చుకునే పరిస్థితి వచ్చిందనే అభిప్రాయం నిజమేనా?

కర్నాటకలో కాంగ్రెస్ గెలవడం వల్ల తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులకు మనోధైర్యం వచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ గెలవడం వల్ల.. చంద్రశేఖర్‌రావు అవుటండ్ అవుట్ జగన్మోహన్ రెడ్డితో కలిసి ఉన్నారు. మొన్న పరిస్థితులు మీరు చూశారు.

మీరు సీఎం అవడం ఆయనకు ఇష్టం లేదేమో?

నాకు తెలియదు. కానీ, సీఎంలుగా ఇద్దరం కలిసి పరిష్కరించుకోవాల్సిన సమస్యలు ఉన్నాయి కదా.

అంతకు ముందు మీ ఇద్దరి మధ్య వైరం ఉందా?

నేను కొంచెం అగ్రెసివ్‌గా ఫైట్ చేసేవాన్ని.. రాజశేఖర్ రెడ్డితోనే కొట్లాడే వాన్ని.. అదే కొనసాగింది.

షర్మిల కుమారుడి పెళ్లి కార్డు తీసుకుని వచ్చారు కదా.. ఏమన్నా మాట్లాడుకున్నారా?

షర్మిలకు రాహుల్ కండువా కప్పి.. సోనియా ఇంటికి పిలిచారు. షర్మిల మా పార్టీ నేత. తప్పకుండా మా మధ్య రాజకీయాలు చర్చకు వస్తాయి.

ఇది కాల మహిమ.. అన్నాచెల్లి మధ్య విభేదాలున్నాయని చాలామంది ఇప్పుడైనా నమ్ముతారేమో.

సీఎం: మా పార్టీ నాయకురాలికి నేను అండగా ఉండాలి. మేమిద్దరం ఒకటే ఇప్పుడు. శత్రువుకు శత్రువు మిత్రుడు.

ఆర్కే: మీరు మానసిక సంఘర్షణకు గురవుతున్న సందర్భాల్లో మీ సతీమణి గీత నైతిక మద్దతు ఇస్తారా..?



సీఎం: తనెప్పుడూ చెప్పేది ఏంటంటే.. "మనకు జీవితంలో వచ్చిన గొప్ప అవకాశం ఇది. లక్ష్యం కోసం కష్టపడాలి. మన కష్టంలో లోపం ఉండొద్దు. ఫలితం వచ్చేది.. రానిది.. తర్వాత" అని చెబుతుండేది. భార్య, బిడ్డ, కుటుంబమంతా అండగా నిలబడటం వల్లనే బయట నెగ్గగలిగా. నేను జడ్పీటీసీ నుంచి మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు 100 శాతం నా భార్య సహకారం ఉంది. నా సోదరులు కూడా ఏమీ ఆశించకుండా నా వెంట నిలబడ్డారు. ఇప్పటికీ వాళ్ల వ్యాపారాలు, వ్యాపకాల్లోనే ఉన్నారు తప్ప ఏ పదవీ, టికెట్ కావాలని అడగలేదు.

ఇప్పుడు మీకు సమస్య వస్తుంది..? వాళ్లు జోక్యం చేసుకోకపోయినా.. సీఎం సోదరులు వివిధ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారని ఆరోపణలు వస్తాయి?

ఆ చర్చ జరుగుతుంది. నాకు సమస్య చెప్పుకోలేని వాళ్లు.. మా సోదరులను కలిసే అవకాశం ఉంది.

మీ సోదరులు డైరెక్ట్‌గా అధికారులకు ఫోన్ చేస్తే సమస్య వస్తుంది.

ఇక్కడ ఇంకో కొత్త పోకడ చూస్తున్నాను. అసలు అధికారులే మా సోదరులకు ఫోన్ చేసి.. వెళ్లి కలుస్తున్నారు. నేను మా సోదరులను కూర్చోబెట్టి చెప్పాను. వారి చిన్న కదలిక కూడా ప్రమాదానికి దారి తీస్తుందని. నన్నేం చేయలేరు కాబట్టి ఊరంతా వాళ్లనే చూస్తుంటారని.. ప్రభుత్వంలో జోక్యం చేసుకోవద్దని వివరించాను. మా సోదరులు కూడా జ్ఞానవంతులు. ఇన్నేళ్లు నేను ఏ హోదాలో ఉన్నా వాళ్ల వల్ల సమస్య రాలేదు. ఇప్పుడు కూడా రాదని అనుకుంటున్నా.

> ఎవరైనా అధికారులు ఎక్కువసార్లు మా కుటుంబ సభ్యులను కలిసి ఏదో పనిచేసుకోవాలని ప్రయత్నిస్తే వాళ్ల ఉద్యోగం ఊడుతుందని గ్యారంటీగా చెబుతున్నా. వాళ్లకేమైనా (అధికారులకు) కావాలనుకుంటే.. నేనే నేరుగా కలుస్తున్నా. మా కుటుంబ సభ్యులను కలిస్తే ఏం ప్రయోజనం ఉండదు



వైసీపీతో 'ఆడను'

- మాజీ క్రికెటర్ అంబటి రాయుడు గుడ్ బై
- పార్టీలో చేరిన వారంలోనే రాజీనామా
- పార్టీ వీడే యోచనలో ఎమ్మెల్యే పార్థసారథి
- ఈ నెల 18న టీడీపీలో చేరే అవకాశం



గుంటూరు/విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అధికార వైసీపీలో వలసల పర్వం కొనసాగుతోంది. వైసీపీలో ఇటీవల చేరిన భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వారం తిరగకుండానే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. ఎవరూ ఊహించని విధంగా తాను వైసీపీని వీడుతున్నట్లు శనివారం ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రకటించారు. వైసీపీని వీడటంతో పాటు కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకొన్నానని, తదుపరి కార్యాచరణను రాబోయే రోజుల్లో తెలియజేస్తానని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గానికి చెందిన అంబటి రాయుడు టీమిండియా, ఐపీఎల్ క్రికెటర్‌గా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాల్లోకి రావాలని భావించి ఆమధ్య సీఎం జగన్‌ను కలిశారు. గుంటూరు లోక్‌సభ సీటు ఇస్తామని జగన్ ఆశ పెట్టారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించాలని చెప్పారు. రాయుడుకు సహకరించాలని పార్టీ నేతలకు ఆదేశాలు కూడా జారీ చేశారు. దాంతో గత కొన్ని నెలల నుంచి అంబటి రాయుడు గుంటూరు పార్లమెంట్ పరిధిలో పాఠశాలలు, గ్రంథాలయాలు, కళాశాలల్లో పర్యటించారు. 'ఆడుదాం ఆంధ్ర'కు కూడా ప్రచారం చేశారు. వారం క్రితమే తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి సీఎం జగన్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పించుకొన్నారు. తీరా గుంటూరు సీటును శుక్రవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులుకు ఆఫర్ చేయడంతో అంబటి రాయుడు తీవ్ర అసంతృప్తికి గురైనట్టు తెలుస్తోంది. మరోవైపు, ఉమ్మడి కృష్ణా జిల్లా పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి వైసీపీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. 18న టీడీపీ తీర్థం పుచ్చుకుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

టీఎన్జీవో నేత మమతపై వేటు

- ఎన్ఐయూఎం విభాగానికి బదిలీ
- శేరిలింగంపల్లి జడ్సీగా స్నేహ శబరీష్



కూకట్‌పల్లి, గచ్చిబౌలి జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మునిసపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో కీలక అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ముఖ్యంగా టీఎన్జీవో అధ్యక్షురాలు, వివాదాస్పద అధికారిణి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్(జడ్సీ) వంకాయల పాటి మమతపై బదిలీ వేటు పడింది. ఆమెకు అప్రాధాన్య పోస్టును కేటాయించింది. 2018 నుంచి కూకట్‌పల్లి జడ్సీగా పని చేస్తున్న మమతను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం)కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్‌ను కూకట్‌పల్లి జడ్సీగా నియమించారు. 2010 నుంచి 2018 వరకు శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జడ్సీగా పని చేసిన మమతపై అనేక ఆరోపణలు ఉన్నాయి. కాగా, శేరిలింగంపల్లి జడ్సీ శ్రీనివాస్‌రెడ్డి డిప్యూటేషన్‌ను రద్దు చేసి ఆ బాధ్యతలను ఐఏఎస్ అధికారి స్నేహ షబరీస్‌కు అప్పగించారు. శ్రీనివాస్‌రెడ్డి హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ డిపార్ట్‌మెంట్ నుంచి డిప్యూటేషన్‌లో జీహెచ్ఎంసీలో పోస్టింగ్ పొందారు. మరోపక్క, జీహెచ్ఎంసీలో సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఉన్న వెంకటరమణ.. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఎస్ఈగా బదిలీ అయ్యారు. ఎంఆర్‌డీసీఎల్ ఎస్ఈ మల్లికార్జునుడిని ఈఎన్‌సీ విభాగానికి అటాచ్ చేశారు.

సోషల్ మీడియాతో జడ్జిలకు సవాళ్లు!

న్యాయమూర్తులకూ దురుద్దేశాలు ఆపాదిస్తున్నారు.. మీడియా మన తీర్పులను సమీక్షిస్తోంది.. జాగ్రత్త!

- సివిల్ జడ్జి నుంచి సుప్రీంకోర్టు జడ్జి వరకు శిక్షణ అవసరం
- లైంగిక కోర్కెలు అణచుకోవాలని చెప్పడానికి మనమెవరం?
- న్యాయాధికారుల సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు



సదస్సులో పాల్గొన్న సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ సుజయ్‌పాల్

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): న్యాయం జరగడమే కాదు, జరిగినట్లు కనిపించాలనే సూత్రం ప్రకారం న్యాయమూర్తులకూ ప్రజల్లో మంచి పేరు ఉండాల్సిందేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా చెప్పారు. సమాజంలో 80వ దశకం వరకు ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని.. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులను మీడియా సమీక్షిస్తోందని అన్నారు. న్యాయవ్యవస్థ పనితీరుపై అనేక సంస్థలు పరిశోధన చేస్తున్నాయని తెలిపారు. కొత్త తరం న్యాయమూర్తులకు సోషల్ మీడియా రూపంలోనూ సరికొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో శనివారం జరిగిన సౌత్‌జోన్-2 న్యాయాధికారుల రీజినల్ సదస్సు ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు మరో న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కలిసి ఓకా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రతి చిన్న కేసులోనూ నిందితులు బెయిల్ కోసం సుప్రీంకోర్టు వరకు రావాల్సి వస్తోంది. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఆర్టికల్ 21 ప్రాధాన్యాన్ని తెలుసుకోవాలి. జూనియర్ సివిల్ జడ్జి నుంచి హైకోర్టు జడ్జిల వరకు ఆ మాటకొస్తే సుప్రీంకోర్టు న్యాయమూర్తులకూ శిక్షణ అవసరమే. ప్రతి దశలో శిక్షణ ఉండాలి. గతంలో న్యాయవ్యవస్థపై, న్యాయాధికారులు ఇచ్చే తీర్పులపై ఎవరూ సమీక్ష నిర్వహించేవారు కాదు. ఇప్పుడు న్యాయవాదులు, కక్షిదారులు మాత్రమే కాకుండా మీడియా సైతం తీర్పులను సమీక్షిస్తోంది. న్యాయవ్యవస్థ పనితీరుపై అనేక సంస్థలు పరిశోధన చేస్తున్నాయి. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్, పబ్లిక్ డొమైన్‌లో తీర్పులు అందుబాటులో ఉంటున్నాయి. గతంలో తీర్పులపై విమర్శలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం జడ్జిలకు దురుద్దేశాలూ ఆపాదిస్తున్నారు" అని పేర్కొన్నారు.

సామాన్యులకు జడ్జిలు జవాబుదారీ

న్యాయ సమాజంలో రెండు వాదాలున్నాయని.. అందులో పబ్లిక్ ఇమేజ్ గురించి మనమెందుకు పట్టించుకోవాలనే వారు కొందరైతే, న్యాయవాదులకూ పబ్లిక్ ఇమేజ్ ఉండాలనేవారు మరికొందరని జస్టిస్ ఓకా చెప్పారు. తాను రెండో గ్రూపులో ఉంటానని అన్నారు. "మనం ఉన్నది సాధారణ పౌరుల కోసం. కాబట్టి జడ్జి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారనేది చాలా ముఖ్యం. ఈ దేశంలో ఉండే సామాన్య ప్రజలకు మనం జవాబుదారీ. ఈ నేపథ్యంలో నాణ్యమైన తీర్పులు ఇచ్చేందుకు జడ్జిలు సర్వసన్నద్ధంగా ఉండాలి. ఇందుకోసం ప్రతిదశలో శిక్షణ అవసరం. శెట్టి కమిషన్ తీర్పు తర్వాత న్యాయాధికారులు ఐఏఎస్, ఐపీఎస్‌ల కంటే ఎక్కువ వేతనాలు పొందుతున్నారు. కొన్ని సందర్భాల్లో తప్ప జస్టిస్ కృష్ణఅయ్యర్ చెప్పిన 'బెయిల్ తప్పనిసరి.. జైలు మినహాయింపు' అనే సూత్రం ఇప్పటికీ ఆచరణీయం. టెక్నాలజీ ముఖ్యమే అయినా తీర్పుల్లో నాణ్యత పెరగాలి. నాణ్యమైన, ప్రభావవంతమైన, వేగవంతమైన న్యాయం అందించడం అనేది రాజ్యాంగ మూలసూత్రం అని గ్రహించాలి" అని జస్టిస్ ఓకా స్పష్టం చేశారు. జస్టిస్ ఉజ్జల్ భుయాన్ మాట్లాడుతూ.. జడ్జిలు వీలైనంతవరకు రాజ్యాంగబద్ధంగా ఉండాలన్నారు. "జడ్జిలు ఎటువంటి నేపథ్యం నుంచి వచ్చినా.. రాజ్యాంగమే అంతిమం అన్న విషయం మరవకూడదు. సమానత్వం అనేది రాజ్యాంగ మూలసిద్ధాంతం. కౌమార దశలో ఉన్న బాలికలు తమ లైంగిక కోర్కెలు అణచుకోవాలని ఇటీవల కలకత్తా హైకోర్టు తీర్పు ఇచ్చింది. రెచ్చగొట్టే దుస్తులు వేసుకోవద్దు.. భర్తకు నచ్చిన దుస్తులు భార్య వేసుకోవాలి. భర్త కంటే ముందే భార్య నిద్రలేవాలి.. ఇలాంటి సలహాలు ఇవ్వడం మన విధి కాదు. చట్టం, రాజ్యాంగం ప్రకారం కేసులు నిర్ణయించడం వరకే జడ్జిల బాధ్యత" అని జస్టిస్ భుయాన్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో వస్తున్న మార్పులను, కొత్త పోకడలను న్యాయాధికారులు అర్థం చేసుకోవాలని తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే పేర్కొన్నారు.

'ఆంధ్రజ్యోతి' ఎడిటర్‌కు మాతృవియోగం

- రేవంత్, కేసీఆర్.. పలువురు ప్రముఖుల సంతాపం
- ముగిసిన అంత్యక్రియలు



రంగనాయకమ్మ

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ మాతృమూర్తి కండ్లకుంట రంగనాయకమ్మ(86) ఇకలేరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం తెల్లవారుజామున లంగర్‌హౌస్‌లోని కుమారుడి ఇంట్లో తుదిశ్వాస విడిచారు. అనంతరం రంగనాయకమ్మ భౌతికకాయాన్ని మన్సూరాబాద్‌లోని స్వగృహానికి తీసుకెళ్లారు. ఆమె భర్త ప్రముఖ సంస్కృత పండితుడు అళహ సింగరాచార్యులు గత ఏడాది ఆగస్టులో కన్నుమూసిన సంగతి తెలిసిందే. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వారిలో కె.శ్రీనివాస్ రెండో కుమారుడు. రంగనాయకమ్మ మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. రంగనాయకమ్మ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కె.శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా సానుభూతిని తెలియజేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి, ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. రంగనాయకమ్మ భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన వారిలో.. ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ, మాజీ సీపీఆర్వో వనంజ్వాలా నరసింహారావు, రచయితలు సంగిశెట్టి శ్రీనివాస్, కల్పన రెంటాల, సజయ కాకర్ల, ఒమ్మి రమేశ్, కవి అఫ్సర్, పాలమూరు అధ్యయన వేదిక నేత రాఘవాచారి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, ఆంధ్రజ్యోతిలోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులున్నారు. రంగనాయకమ్మ అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నాగోల్ శ్మశానవాటికలో ముగిశాయి.

'ప్రజాపాలన'కు 1.25 కోట్ల దరఖాస్తులు!

- ఇందులో ఐదు గ్యారెంటీలకే 1.05 కోట్లు
- చివరిరోజు అందినవి మొత్తం 16.90 లక్షలు

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వివిధ పథకాల కోసం ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-అభయహస్తం కార్యక్రమం ముగిసింది. గతేడాది డిసెంబరు 27న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. చివరిరోజైన శనివారం నాటికి మొత్తం 1,25,84,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు గ్యారెంటీల కోసం 1,05,91,636 రాగా.. ఇతరత్రా వాటి కోసం 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. ఇక చివరి రోజు ఐదు గ్యారెంటీల కోసం 12,53,235 దరఖాస్తులు, ఇతర అప్లికేషన్లు 4,37,043 రాగా మొత్తం కలిపి 16,90,278 దరఖాస్తులు అధికారులకు అందాయి. చివరిరోజు 603 గ్రామ పంచాయతీలు, 107 మునిసిపాలిటీ, కార్పొరేషన్ల వార్డుల్లో దరఖాస్తులు స్వీకరించగా.. మొత్తం 12,769 గ్రామ పంచాయతీలు, 3,623 వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. ఇక సోమవారం నుంచి దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ మొదలుకానుంది. ఇప్పటికే సంబంధిత సిబ్బంది శిక్షణ కూడా పూర్తయింది. ఈనెల 17 వరకు డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సీఎస్ ఇప్పటికే ఆదేశించారు. డేటా ఎంట్రీ పూర్తయిన తర్వాత లబ్ధిదారుల ఎంపిక జరగనుంది.

రూ.కోట్లు తిన్న వారి సంగతి తేల్చాలి

కాళేశ్వరం అక్రమాలపై శిక్షలు పడాల్సిందే.. అవినీతిని అంతమొందించాలి: కోదండరాం



సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): 'ఇన్ని పైసలు ఉన్నాక... ప్రభుత్వాన్ని కూల్చలేమా.. అనే ధీమాలో బీఆర్ఎస్ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కాలం ఉండదని చెప్పడానికి బీఆర్ఎస్ నేతలు ఎవరు? పైసలు ఉన్నోడిదే రాజ్యమని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఈ పరిస్థితి ఉండకూడదు. రూ.100 తీసుకొని ఏసీబీకి చిక్కినోడి సంగతి చూడడం కాదు... ప్రజాస్వామ్యం బతకాలంటే కోట్ల రూపాయలు తిన్న వాళ్ల సంగతి తేల్చాలి. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అవినీతిని అంతం చేయాలి' అని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం పేర్కొన్నారు. గత డిసెంబరు 29న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ కౌంటర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. దీనికి కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులు కట్టి నీళ్లు ఇవ్వాలన్న ఆలోచన లేనందునే కాళేశ్వరంలో గందరగోళం ఏర్పడిందని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ కట్టి ఉంటే... ఈ పాటికి నీళ్లు వచ్చి ఉండేవని తెలిపారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంతో నదికి ఇరువైపులా 20 వేల ఎకరాలు ధ్వంసం అయ్యాయని ఆరోపించారు. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలకు కారకులైన వారికి శిక్షలు పడాల్సిందేనని అభిప్రాయపడ్డారు. అవినీతి బయటపడాలంటే కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పని చేసిన అధికారులను తప్పించాలని, అలా కాకుండా వారితోనే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే అవినీతి ఏ విధంగా బయటికి వస్తుందని తెలంగాణ జాగో చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ ప్రశ్నించారు. కాళేశ్వరం తప్పుల్లో గత ప్రభుత్వంలో పని చేసిన అధికారులకూ వాటా ఉందన్నారు. డిసెంబరు 29వ తేదీన ఐదుగురు మంత్రులకు మాజీ సీఎం కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లుగా ఆ కార్యక్రమం జరిగిందని, పీపీటీలో వాస్తవాలేవీ పొందుపరచలేదని తెలంగాణ ఇంజనీర్ల ఫోరం కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి రూ.41వేల కోట్లు వెచ్చిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి.. 98వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందించగలిగారని చెప్పారు. ప్రాణహిత-చేవెళ్లలో రూ.28వేల కోట్లు ఖర్చుపెడితే 16 లక్షల ఎకరాలకు నీరందేదన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు కింద ఒక ఎకరాకు నీరు అందించాలంటే ఏడాదికి రూ.12,520 ఖర్చయ్యేదని, కాళేశ్వరంలో అది రూ.50 వేలని గుర్తు చేశారు.

రైతు బంధు నిధులను త్వరగా ఇవ్వండి

- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రైతాంగానికి రైతు బంధు నిధులను త్వరితగతిన అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు బంధు నిధులపై రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శులతో తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో యాసంగి సీజన్ కోసం వరి, ఇతర పంటల సాగు ముమ్మరంగా మొదలైందన్నారు. ఈ నేపథ్యంలో రైతుబంధు సొమ్మును అన్నదాతల ఖాతాల్లో జమ చేయాలని, అధిక సంఖ్యలో రైతులకు సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.



జెన్‌కోలో దొడ్డిదారి నియామకాలు?

- 25కు పైనే జరిగినట్లు అనుమానాలు
- లబ్ధిదారుల్లో కీలక ప్రజాప్రతినిధి బంధువు

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జెన్‌కోలో పాతిక మంది వరకు దొడ్డిదారి నియామకాలు జరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాతిక మంది వరకు ఈ కోవలో కొలువులు కొట్టేశారనే వార్తలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై పలువురు సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద పలు దఫాలుగా దరఖాస్తు చేసినా.. సమాచారం ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. ఈ కోవలో.. 2017 మే 30న జరిగిన జెన్‌కో పాలకమండలి సమావేశంలో ఓ మహిళ నియామకానికి ఆమోదముద్ర పడగా.. అదే సంవత్సరం జూలై 27వ తేదీన ఆమెకు నియామక పత్రం ఇచ్చారనే అంశం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె గత ప్రభుత్వంలో ఓ కీలక ప్రజాప్రతినిధి మేనల్లుడి భార్య అని.. అసిస్టెంట్ ఇంజనీర్ హోదాలో ఉద్యోగం సంపాదించిన సదరు మహిళ.. ఏనాడూ కార్యాలయానికి రాకుండా, నెలనెలా ఠంచనుగా జీతం తీసుకునేదనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో.. ఆమె కార్యాలయానికి వచ్చారని, దొడ్డిదారి నియామకాల బండారం బయటపడుతోందని తెలుస్తోంది. ఈ వ్యవహారం ఒక్క జెన్‌కోకే పరిమితం కాలేదని, ఇతర విద్యుత్తు సంస్థల్లోనూ జరిగిందనే ఆరోపణలున్నాయి.

ఎరిగిలో ఇస్తేమా సభలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, పరిగి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా పరిగిలో తబ్లీగీ జమాత్ ఆధ్వర్యంలో 3 రోజులు నిర్వహించే ఇస్తేమా సభలు శనివారం ప్రారంభమయ్యాయి. న్యామత్‌నగర్‌లో 300 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇస్తేమా ప్రాంగణానికి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ, విదేశాల నుంచి భారీగా ముస్లింలు తరలివచ్చారు. వేదికపై నుంచి ముస్లిం మతపెద్దలు, వక్తలు ప్రసంగించారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ ముస్లిం మత పెద్దలు మౌలానా జెన్‌షాద్‌సాబ్, బాయి ముర్సావలిన్, మౌలానా ఫారూక్, ముఫ్తీ ముస్లింలు ప్రవచనాలు చేశారు. తొలిరోజు 2 లక్షల మంది ముస్లింలు వచ్చినట్టు అంచనా.





Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.

ఆంధ్రజ్యోతి
diksuchi@andhrajyothy.com
దిక్సూచి
హైదరాబాద్ ● ఆదివారం 7 జనవరి 2024



బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయూ) - ఎల్ఎల్బీ ఆనర్స్, ఎంపీపీ, పీ హెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్‌లకు నిర్దేశించిన అడ్మిషన్ టెస్ట్‌ల ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.

నేషనల్ లా స్కూల్‌లో పీజీ, పీహెచ్‌డీ

ఎల్ఎల్‌బీ ఆనర్స్

ఇది పూర్తిగా రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. దీని వ్యవధి మూడేళ్లు. ఏడాదికి మూడు చొప్పున మొత్తం తొమ్మిది ట్రైమెస్టర్లు ఉంటాయి. ఏడాదికి 48 చొప్పున మొత్తం 144 క్రెడిట్స్ సాధించాల్సి ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో 120 సీట్లు ఉన్నాయి. సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించే నేషనల్ లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్(ఎన్ఎల్ఎస్ఏటీ-ఎల్ఎల్‌బీ) 2024 ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు: ఇందులో కోర్ కోర్సులు, ఎలక్టివ్ కోర్సులు ఉంటాయి. ప్రోగ్రామ్‌లో భాగంగా క్లాస్ రూం టీచింగ్, అసైన్‌మెంట్‌లు, రీసెర్చ్ పేపర్లు, ప్రజంటేషన్స్, క్లాస్ పార్టిసిపేషన్, కేస్ స్టడీస్, జ్యుడీషియల్ డెసిషన్స్, స్కాలర్లీ రైటింగ్స్, క్లాస్ రూం డిస్కషన్స్, ఇంటర్న్‌షిప్‌లు నిర్వహిస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 45 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 40 శాతం మార్కులు చాలు. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అర్హులే. వీరు 2024 డిసెంబరు 31 నాటికి డిగ్రీ సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలి.

మాస్టర్స్ ఇన్ పబ్లిక్ పాలసీ (ఎంపీపీ)

ఇది రెండేళ్ల వ్యవధిగల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఏడాదికి మూడు చొప్పున మొత్తం ఆరు ట్రైమెస్టర్లు ఉంటాయి. ఈ ప్రోగ్రామ్‌లో పబ్లిక్ పాలసీ, ఎకనామిక్స్, లా, సోషియాలజీ, ఫైనాన్స్, ఇండియన్ సొసైటీ, పొలిటికల్ ఎకానమీ అంశాలు ప్రధానంగా ఉంటాయి. ప్రోగ్రామ్‌లో భాగంగా క్లాస్ రూం డిస్కషన్స్, ఫీల్డ్ ఎక్స్‌పోజర్స్, ఇంటర్న్‌షిప్, రీసెర్చ్ డిజర్టేషన్ ఉంటాయి. ప్రోగ్రామ్ మొత్తానికి 84 క్రెడిట్స్ నిర్దేశించారు. కోర్ కోర్సులకు 50, ఎలక్టివ్ కోర్సులకు 16, ఫీల్డ్ వర్క్‌కు 2, ప్రాజెక్ట్ వర్క్‌కు 2, సెమినార్ కోర్సులకు 4, డిజర్టేషన్‌కు 10 క్రెడిట్స్ ప్రత్యేకించారు. సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్ ఇన్ పబ్లిక్ పాలసీ(ఎన్ఎల్ఎస్ఏటీ-ఎంపీపీ) 2024 ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. మొత్తం 120 సీట్లు ఉన్నాయి.

ఎన్ఎల్ఎస్ఏటీ 2024 వివరాలు: ఇందులో రెండు పార్ట్‌లు ఉంటాయి. ఒక్కో పార్ట్‌కు 75 మార్కులు నిర్దేశించారు. ఎల్ఎల్‌బీ, ఎంపీపీ ప్రోగ్రామ్‌లకు మొదటి పార్ట్ ఒకే విధంగా ఉంటుంది. ఇందులో అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే అడుగుతారు. ఇంగ్లీష్ కాంప్రహెన్షన్, కరెంట్ అఫైర్స్, క్రిటికల్ రీజనింగ్ అంశాలనుంచి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. సమాధానం గుర్తించకపోయినా/ తప్పుగా గుర్తించినా పావు వ మార్కు కోత విధిస్తారు.

- ఎల్ఎల్‌బీ ప్రవేశ పరీక్ష - రెండో పార్ట్‌లో లీగల్ ఆప్టిట్యూడ్/రీజనింగ్ నుంచి ఆరు ప్రశ్నలు అడుగుతారు. ఒక్కోదానికి 300 నుంచి 350 పదాల్లో సమాధానం రాయాలి. ఒక్కో ప్రశ్నకు పది మార్కులు కేటాయించారు. అనలిటికల్ ఎబిలిటీకి సంబంధించి ఇచ్చిన టాపిక్/ అంశంపై 500 పదాలకు మించకుండా వ్యాసం రాయాలి. దీనికి 15 మార్కులు నిర్దేశించారు.
- ఎంపీపీ ప్రవేశ పరీక్ష - రెండో పార్ట్‌లో పబ్లిక్ పాలసీ, క్వాంటిటేటివ్ స్కిల్స్‌కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు.
- ఎన్ఎల్ఎస్ఏటీ పరీక్ష సమయం రెండున్నర గంటలు. రెండు పార్ట్‌ల్లో కలిపి జనరల్ అభ్యర్థులకు కనీసం 75 శాతం మార్కులు, రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు కనీసం 40 శాతం మార్కులు రావాలి. మొదటి పార్ట్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను(సీటుకు అయిదుగురిని) షార్ట్‌లిస్ట్ చేస్తారు. వీరికి సంబంధించిన రెండో పార్ట్‌ను మాత్రమే పరిశీలిస్తారు. రెండు పార్ట్‌లలో సాధించిన మెరిట్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేసి తుది జాబితా రూపొందిస్తారు.

ముఖ్య సమాచారం


- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.2,500; ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ.2000; పీహెచ్‌డీ ప్రవేశానికి రూ.3,000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **ఎన్ఎల్ఎస్ఏటీ 2024 తేదీ:** మార్చి 17
- **ప్రోగ్రామ్‌లు ప్రారంభం:** జూలై 1 నుంచి
- **వెబ్‌సైట్:** www.nls.ac.in

పీహెచ్‌డీ

- ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. గరిష్ఠంగా ఆరేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. లా, ఇంటర్‌డిసిప్లినరీ స్పెషలైజేషన్‌లు అందుబాటులో ఉన్నాయి. స్పెషలైజేషన్‌కు 4 చొప్పున మొత్తం 8 సీట్లు ఉన్నాయి. సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ పీహెచ్‌డీ(ఎన్ఎల్ఎస్ఏటీ-పీహెచ్‌డీ)2024, రీసెర్చ్ ప్రపోజల్, ఓరల్ ప్రజంటేషన్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.
- **అర్హత:** లా స్పెషలైజేషన్‌కు కనీసం 55 శాతం మార్కులతో రెగ్యులర్ ఎల్ఎల్ఎం డిగ్రీ ఉత్తీర్ణులు; కనీసం 75 శాతం మార్కులతో మూడేళ్లు/ అయిదేళ్ల లా డిగ్రీ ప్రోగ్రామ్‌లు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్‌డిసిప్లినరీ స్పెషలైజేషన్‌కు కనీసం 55 శాతం మార్కులతో ఏదేని పీజీ ఉత్తీర్ణులు; ఎల్ఎల్‌బీ డిగ్రీతోపాటు కంపెనీ సెక్రటరీషిప్ ఎగ్జామినేషన్/ కంపెనీ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఎగ్జామినేషన్/సాలిసిటర్స్ ఎగ్జామినేషన్ ఉత్తీర్ణులు; ఎన్ఎల్ఎస్ఐయూ నుంచి ఎంబీఎల్ పూర్తిచేసినవారు అప్లయ్ చేసుకోవచ్చు.
- **రీసెర్చ్ ప్రపోజల్:** అభ్యర్థులు దరఖాస్తు ఫారంతోపాటే రీసెర్చ్ ప్రపోజల్ పంపాలి. ఇందులో కనీసం ఆరు లేదా ఎనిమిది పేజీలు ఉండాలి. టైటిల్, స్టేట్‌మెంట్-ప్రాబ్లమ్-ఇన్ఫర్మేషన్-రీసెర్చ్, రీసెర్చ్ క్వశ్చన్స్-హైపాథిసిస్ అండ్ మెథడాలజీ, రీసెర్చ్ డిజైన్ తదితర అంశాలు హైలెట్ చేయాలి.
- **ఎన్ఎల్ఎస్ఏటీ-పీహెచ్‌డీ 2024 వివరాలు:** పరీక్ష సమయం రెండున్నర గంటలు. రీసెర్చ్ ఆప్టిట్యూడ్, లా అంశాలకు సంబంధించి ఒక్కోదానిలో 50 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. ఇందులో కనీసం 50 శాతం మార్కులు సాధించిన వారిని ఓరల్ ప్రజంటేషన్‌కు పిలుస్తారు. అడ్మిషన్ టెస్ట్ స్కోర్‌నకు 50 శాతం, రీసెర్చ్ ప్రపోజల్‌కు 35 శాతం, ఓరల్ ప్రజంటేషన్‌కు 15 శాతం వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎంవీ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్(పీజీపీ)లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది రెండేళ్ల వ్యవధిగల ఫుల్ టైమ్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. ఎంబీఏ డిగ్రీకి సమానం. ఇందులో ఏడాదికి మూడు టర్మ్‌లు ఉంటాయి. ప్రోగ్రామ్‌లో భాగంగా కోర్ కోర్సులు, ఎలక్టివ్ కోర్సులు, క్లాస్ రూమ్ డిస్కషన్స్, గెస్ట్ లెక్చర్స్, కేస్ స్టడీస్, గ్రూప్ ప్రాజెక్టులు, టర్మ్ పేపర్స్, బిజినెస్ గేమ్స్ ఉంటాయి. కోర్ కోర్సుల కింద బిహేవియరల్ సైన్సెస్, ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, మార్కెటింగ్, క్వాంటిటేటివ్ మెథడ్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఆపరేషన్స్, పబ్లిక్ పాలసీ, స్ట్రాటజీ, కమ్యూనికేషన్స్ విభాగాలకు సంబంధించిన అంశాలు చదవాల్సి ఉంటుంది. మొదటి ఏడాది కోర్సు పూర్తయ్యాక సమ్మర్ ఇంటర్న్‌షిప్ ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం 340 సీట్లు ఉన్నాయి. అకడమిక్ ప్రతిభ, క్యాట్ 2023 స్కోర్, అనుభవం, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్‌లో చేరిన అభ్యర్థులకు సంస్థ నిబంధనల ప్రకారం ఆర్థిక సహకారం అందిస్తారు. మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్, రిజర్వ్‌డ్ వర్గాలవారికి ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లు వర్తిస్తాయి. హాస్టల్ సౌకర్యం ఉంది.

విశాఖ ఐఐఎంలో పీజీ ప్రోగ్రామ్



అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటింగ్, కంపెనీ సెక్రటరీషిప్ వంటి ప్రొఫెషనల్ కోర్సులు పూర్తిచేసిన వారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. క్యాట్ 2023 అర్హత తప్పనిసరి.

ఎంపిక: జనరల్ అభ్యర్థులకు క్యాట్ 2023లో ఒక్కో సెక్షన్‌లో 70, మొత్తమ్మీద 82 పర్సంటైల్ ఉండాలి. ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు సెక్షన్‌కు 63, మొత్తమ్మీద 72 పర్సంటైల్; ఎస్సీలకు సెక్షన్‌కు 40, మొత్తమ్మీద 50 పర్సంటైల్; ఎస్టీలు, దివ్యాంగులకు సెక్షన్‌కు 30, మొత్తమ్మీద 40 పర్సంటైల్ ఉండాలి. ఈ పర్సంటైల్‌ను పరిగణనలోకి తీసుకుంటూ క్యాట్ స్కోర్‌కు 50 శాతం; పదోతరగతి స్కోర్, ఇంటర్ స్కోర్, డిగ్రీ స్కోర్, జెండర్ డైవర్సిటీ, అనుభవాలకు ఒక్కోదానికి 10 శాతం చొప్పున వెయిటేజీ ఇస్తూ అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి వారి ఈమెయిల్‌కు సమాచారమిస్తారు. వీరికి మాత్రమే పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ స్కోర్‌కు 48 శాతం, క్యాట్ స్కోర్‌కు 25 శాతం; పదోతరగతి, ఇంటర్, డిగ్రీ స్కోర్‌లకు ఒక్కోదానికి 4 శాతం; జెండర్ డైవర్సిటీకి 5 శాతం, అనుభవానికి 10 శాతం వెయిటేజీ ఇస్తూ తుది జబితా రూపొందించి అడ్మిషన్స్ ఇస్తారు.

ముఖ్య సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 29
- **పర్సనల్ ఇంటర్వ్యూలు:** ఏప్రిల్ 8 నుంచి 30 వరకు
- **అడ్మిషన్స్:** మే 20
- **ప్రోగ్రామ్ రిజిస్ట్రేషన్:** జూన్ 24
- **వెబ్‌సైట్:** iimv.ac.in




దేశం- అర్జెంటీనా


- దక్షిణ అమెరికాలోని దక్షిణభాగంలో ఉండే పొడవైన దేశం పేరు 'అర్జెంటీనా'. దక్షిణ అమెరికా ఖండంలోని రెండో అతి పెద్దదేశం ఇదే.
- జనాభా నాలుగున్నర కోటి.
- అమెరికాలో మూడో వంతు ఉంటుంది. ఈ దేశానికి తూర్పు వైపు అట్లాంటిక్ మహాసముద్రం ఉంది. పెరుగ్వే, బొలీవియా, చిలీ వీటి పక్కన ఉండే దేశాలు.
- ఈ దేశంలో డైవర్సిటీ ఉంటుంది. ఆండీస్ పర్వతాలు, పచ్చికబయళ్లతో విభిన్నంగా ఉంటుందీ దేశం.
- జాతీయ భాష స్పానిష్. రెండో భాష ఇటాలియన్.
- అర్జెంటీనా అంటే ఎవరికైనా గుర్తొచ్చే ఆట.. ఫుట్‌బాల్. విచిత్రమేంటంటే ఎల్ పాటో అనే ఆట ఇక్కడి జాతీయ క్రీడ.
- ఈ దేశంలోని ఇగుజు జలపాతం ప్రపంచంలోనే అతి పొడవైనది. 275 జలపాతాలు రెండు మైళ్ల దూరం వ్యాపించి ఉన్నాయి.



- ఫుట్‌బాల్ క్రీడాకారుడు డియెగో ఆర్మాండో మారడోనా ఆట ఇక్కడి ప్రజల్లో ఫుట్‌బాల్ మీద ప్రేమను, స్ఫూర్తిని నింపింది. ఇకపోతే ఫిఫా వరల్డ్ కప్ (2022) వరల్డ్ కప్‌లో కీలక ఆటగాడైన మెస్సి పేరుతో వేల మంది తమ పిల్లలకు ఈ పేరు పెట్టుకున్నారు. అంతటి క్రీడా ప్రియులు అర్జెంటీనా దేశీయులు. మొత్తానికి ఎవరు చూసినా మెస్సీ పేరు పెట్టుకోవటంతో కన్ఫ్యూజన్ వచ్చి ఆ దేశ ప్రభుత్వం 'మెస్సీ' పేరు పెట్టుకోవద్దని నిబంధన విధించింది.

దారి కనుక్కోండి





10 తేడాలు గుర్తించండి

సరైన నీడ ఏది?



డైలీ సుడోకు - 198

				1			5	
	4	7	8			6		
				9	2			
5		4					7	2
9	6					5		8
			9	6				
		2			5	9	6	
	3			4				

సుడోకు - 197 సమాధానం

4	8	5	2	3	1	9	7	6
2	7	1	9	5	6	3	4	8
3	6	9	8	4	7	2	1	5
9	2	4	6	1	5	7	8	3
5	3	6	7	9	8	4	2	1
7	1	8	4	2	3	5	6	9
8	9	7	3	6	4	1	5	2
1	4	2	5	8	9	6	3	7
6	5	3	1	7	2	8	9	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

విదేశాల్లో చదువుకోవాలంటే కేవలం అకడమిక్ అర్హతలు ఉంటే సరిపోదు. చదివే కోర్సును బట్టి కొన్ని, కామన్‌గా మరికొన్ని ఎంట్రెన్స్ టెస్టులు ఉంటాయి. ఆ టెస్టులతో అవసరం లేదని చెప్పే విదేశీ వర్సిటీలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ వీటిని రాయడమే మేలు. వీటిలో సాధించిన స్కోర్‌తో పెట్టుకునే దరఖాస్తు పటిష్ఠంగా ఉంటుంది. అంతేకాదు, కాలేజీ క్రెడిట్స్ లభిస్తాయి. స్కాలర్‌షిప్‌లకు అర్హత సాధించేందుకు కూడా దోహదపడతాయి. అవేంటంటే....

విదేశాల్లో చదవాలా.. ఈ పరీక్షలు రాయండి



భారత దేశానికి వెలుపల అంటే మొదట రాయాల్సింది ఇంగ్లీష్ టెస్ట్. ఈ టెస్టులో సాధారణంగా నాలుగు మాడ్యూల్స్ - లిజనింగ్, రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ ఉంటాయి. ఈ టెస్టులు అభ్యర్థికి ఇంగ్లీష్‌లో ఉన్న ప్రావీణ్యాన్ని పరీక్షిస్తాయి. ఇంగ్లీష్ మాట్లాడే దేశాల్లో చదివేందుకు ఈ టెస్టులు ఉపయోగపడతాయి. ఐఈఎల్‌టీఎస్ అకడమిక్, ఐఈఎల్‌టీఎస్ యూకేవిఐ, టీఓఈఎఫ్ఎల్ ఐబీటీ, డీయూఓ ఎల్ఐఎన్‌జీఓ, పియర్సన్ ఈ ఇంగ్లీష్ టెస్టుల్లో ముఖ్యమైనవని చెప్పవచ్చు. చాలా దేశాలు ఈ టెస్టుల్లో సాధించిన స్కోర్‌ను ఆమోదిస్తాయి. అయితే బ్రిటన్‌లో మాత్రం ఐఈఎల్‌టీఎస్‌లో సాధించిన మార్కులకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్

- **ఎల్ఎన్ఏటీ:** యూకేలో లా కోర్సు చేసేందుకు www.lnat.ac.uk ఈ టెస్ట్ రాయాలి. యూకె వర్సిటీల కన్సార్టియం దీన్ని డెవలప్ చేసింది. యూజీ స్థాయిలో లా చదివేందుకు అభ్యర్థికి ఉన్న సామర్థ్యాలను పరీక్షిస్తుంది. అభ్యర్థి ఆప్టిట్యూడ్, వెర్బల్ రీజనింగ్, కాంప్రహెన్షన్, ఇంట్రప్రెటేషన్, అనాలిసిస్, సింథసిస్, ఇండక్షన్, డిడక్షన్ టెస్టుల్లో భాగం.
- **ఎల్ఎస్ఏటీ:** అమెరికా, కెనడా దేశాల్లో లా చేసేందుకు ఈ టెస్ట్ www.-lsac.org/lsat అవసరం. ఇదో ప్రామాణికమైన లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్. అభ్యర్థి లాజికల్, వెర్బల్ రీజనింగ్ నైపుణ్యాలను పరీక్షిస్తుంది.
- **ఎస్ఏటీ, ఎస్ఏటీ సబ్జెక్టు టెస్టులు:** అమెరికా, కెనడా, సింగపూర్‌లో చదువులకు www.collegeboard.com ఎస్ఏటీ ఉపయోగపడుతుంది. వెర్బల్, మేథమెటికల్, రైటింగ్ నైపుణ్యాలను ఈ టెస్ట్‌లో పరీక్షిస్తారు. ప్రత్యేకించి ఒక సబ్జెక్ట్ ఏరియాలో ప్రావీణ్యాన్ని తెలియజెప్పేవి ఎస్ఏటీ సబ్జెక్టు టెస్టులు.
- **ఏపీ టెస్ట్స్ ఫర్ యుఎస్:** కాలేజీ క్రెడిట్స్ సాధించేందుకు దారితీసే అడ్వాన్స్‌డ్ ప్లేస్‌మెంట్స్ ఎగ్జామ్స్ www.collegeboard.com ఇవి.
- ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జికి కూడా సొంతంగా ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ www.admissiontesting.org ఉన్నాయి. యూక్యాట్(గతంలో యుకెక్యాట్ అనేవారు) ప్రత్యేకించి యూకేలో మెడికల్ స్కూల్స్‌లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష. యూకేలో బయో మెడికల్ సైన్సెస్‌లో చేరేందుకు బీఎంఏటీ, మేథమెటిక్స్ అలాగే ఎకనామిక్స్‌లో చేరేందుకు టీఎంయూఏ ఇప్పటి వరకు అవసరం. ఈ ఏడాది వీటిని తీసేయవచ్చు.

టెస్ట్స్ ఫర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్

- అమెరికా, కెనడా, యూరప్, సింగపూర్‌లో ఇంజనీరింగ్, సైన్స్ ప్రోగ్రామ్స్‌లో చేరేందుకు ఉద్దేశించిన టెస్ట్ జీఆర్ఈ. గ్రాడ్యుయేట్ రికార్డ్ ఎగ్జామినేషన్‌గా దీనికి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. వెర్బల్, క్వాంటిటేటివ్, అనలిటికల్ రైటింగ్ స్కిల్స్‌ను ఇందులో పరీక్షిస్తారు.
- ఎంబీఏ ప్రోగ్రామ్‌లో చేరేందుకు జీమ్యాట్ www.mba.com రాయాలి. గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ కాగా కంప్యూటర్ అడాప్టివ్ టెస్ట్ ఇది. రీజనింగ్, క్రిటికల్ థింకింగ్, అనలిటికల్, క్వాంటిటేటివ్, వెర్బల్ స్కిల్స్‌ను ఈ టెస్టులో పరీక్షిస్తారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని విద్యాసంస్థల్లో ఎంబీఏ చేసేందుకు ఈ టెస్ట్‌లో తెచ్చుకున్న స్కోర్ ప్రాతిపదిక అవుతుంది.
- జీఏఎంఎస్ఏటీ - యూకే, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, సింగపూర్, ఐర్లాండ్‌లో గ్రాడ్యుయేట్ మెడికల్ ప్రోగ్రామ్స్‌లో చేరేందుకు www.ga-msat.acer.org ఈ టెస్ట్ రాయాలి. ఇది కూడా కంప్యూటర్ ఆధారిత ప్రామాణిక పరీక్ష. మెడిసిన్, డెంటిస్ట్రీ, ఆప్టోమెట్రీ, ఫార్మసీ, వెటర్నరీ సైన్సెస్‌లో చేరేందుకు దీన్ని ఉద్దేశించారు.
- ఎంక్యాట్ మరో టెస్ట్. యుఎస్, కెనడాలో మెడికల్ ప్రోగ్రామ్స్‌లో చేరేందుకు దీన్ని www.aa-mc.org నిర్వహిస్తున్నారు.ఇది కంప్యూటర్ ఆధారిత పరీక్ష. ప్రాబ్లెమ్ - సాల్వింగ్, క్రిటికల్ థింకింగ్, రిటెన్ అనాలిసిస్, సైంటిఫిక్ ప్రిన్సిపల్స్ అలా గే కాన్సెప్ట్‌పై పరిజ్ఞానాన్ని ఈ టెస్ట్‌లో పరీక్షిస్తారు.

---

19 నుంచి హైదరాబాద్ ఐఐటీలో ఆర్ అండ్ డి ఇన్నోవేషన్ ఫెయిర్

హైదరాబాద్ ఐఐటీలో ఈ నెల 19, 20 తేదీలో ఆర్ అండ్ డి ఇన్నోవేషన్ ఫెయిర్‌ని నిర్వహిస్తున్నారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దీన్ని ప్రారంభిస్తారు. దేశంలోని ఐఐటీలకు తోడు ఎన్ఐటీ, ఐఐఎస్ఈఆర్, ఐఐఎస్సీ బెంగుళూరు అలాగే 50 వరకు టాప్ ర్యాంక్‌లో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలు ఈ ఫెయిర్‌లో పాల్గొననున్నాయి. ఇండస్ట్రీ నుంచి రెండు వేలమంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ ప్రాతిపదికగా ఈ ఫెయిర్ ఉంటుంది.

వెబ్‌సైట్స్: https://www.iith.ac.in/, https://www.iith.ac.in/.

ఐఐఎఫ్ఎంలో పీజీ డిప్లొమాలు

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్(ఐఐఎఫ్ఎం) - పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఫారెస్ట్రీ మేనేజ్‌మెంట్(పీజీడీఎఫ్ఎం), పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ సస్టయినబిలిటీ మేనేజ్‌మెంట్(పీజీడీఎస్ఎం) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఇవి రెండేళ్ల వ్యవధిగల ఫుల్ టైం రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లు. వీటికి ఏఐసీటీఈ గుర్తింపు ఉంది. పీజీడీఎఫ్ఎంలో 150 సీట్లు, పీజీడీఎస్ఎంలో 75 సీట్లు ఉన్నాయి. జాతీయ పరీక్ష స్కోర్, అకడమిక్ ప్రతిభ, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు చాలు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1,000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **ఇంటర్వ్యూ కేంద్రాలు:** అహ్మదాబాద్, భోపాల్, ఢిల్లీ, గువహటి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15
- **వెబ్‌సైట్:** www.iifm.ac.in

ఆంధ్రజ్యోతి
నవ్య | దృశ్యం
ఆదివారం • 7 జనవరి 2024


అసలుసిసలైన సినిమాల పండుగ

సంక్రాంతి..

సంక్రాంతి అంటే సంతోషాల మేలుకలయిక. బాధల్ని మరిపించే ఆనందాల హరివిల్లు. తెలుగింటి వెలుగు దేదీప్యమానమయ్యే శుభదినం. ధాన్యలక్ష్మి ఆగమనాన్ని గమనించిన భూమాత.. ఆకుపచ్చ తివాచీని పరిచి మరీ అమ్మను ఆహ్వానించే శుభమహోత్సవ సంరంభం సంక్రాంతి.









ఉదయసంధ్యల్లో నులివెచ్చని కిరణాల తాకిడికి కరుగుతున్న మంచు పొరలు.. వాకిళ్లలో ముత్యాలముగ్గులు.. లోగిళ్లలో ధనధాన్యరాశులు.. పిండివంటలు.. హరిదాసుల భజన కీర్తనలు.. భోగిమంటలు.. కోడిపందేలు.. బంధుమిత్రులు ఆనందాల పరవళ్ల వెరసి సంక్రాంతి.

పూజాపునస్కారాలతోపాటు కావల్సినంత వినోదాన్ని కూడా పంచే పండుగ కావడంచేత.. పొటేళ్ల కుమ్ములాటలూ.. కోడిపందేలు.. పోట్లగిత్తల పరుగుపందేలు.. ఇవన్నీ సర్వసాధారణం.. ప్రాంతాలవారీగా ఎవరి సౌలభ్యం వారిది. అయితే.. అందరికీ సౌకర్యంగా సౌలభ్యంగా వినోదాన్ని పంచేది మాత్రం సినిమా మాత్రమే.



ఓ విధంగా సంక్రాంతి అంటే సినిమాల పండుగ. కోట్లాదిమంది జనాలకు కోడిపుంజులైనా.. పోట్లగిత్తలైనా ఇక్కడ మన హీరోలే. ఇది ప్రాంతాలకు అతీతంగా జరిగే సంతోష సంగ్రామం.

అసలు సినిమా లేని సంక్రాంతిని ఊహించగలమా!?.. ఈ బంధం ఇంత బలంగా అల్లుకుపోడానికి కారకులెవరైవుంటారు? అంటే.. ఠకీమని 'మన హీరోలే..' అనే సమాధానం వస్తుంది. అభిమానం తెచ్చిపెట్టిన తంటా ఇదంతా. ఈ విషయంపై కాస్త లోతుగా చర్చించుకుందాం..

1932లో తొలి తెలుగు సినిమా 'భక్తప్రహ్లాద' విడుదలైన నాటినుంచి, ఓ 21ఏళ్ల పాటు 'ఎన్ని సంక్రాంతులకు ఏ ఏ సినిమాలు విడుదలయ్యాయి..' అనే విషయాన్ని పక్కనపెడితే.. ఎన్టీరామారావు 'చంద్రహారం' సినిమా మాత్రం 1954 సంక్రాంతికి విడుదలైంది. ఇది ఎన్టీయార్ తొలి సంక్రాంతి సినిమా. పెద్దగా ఆడలేదు. ప్రత్యేకంగా ఈ సినిమా గురించి ఎందుకు చెప్పాల్సొచ్చిందంటే.. 1954 'చంద్రహారం' నుంచి 1982 'అనురాగ దేవత' వరకూ ఒకట్రెండు సంవత్సరాలను మినహాయిస్తే ప్రతి ఏడాదీ సంక్రాంతికి సినిమాను విడుదల చేసిన ఏకైక హీరో ఎన్టీయార్. ఆయన పాలిటిక్స్‌లోకి వెళ్లేంతవరకూ అంటే.. 33ఏళ్ల కెరీర్‌లో 27 సంక్రాంతి సినిమాలను విడుదల చేసిన ఘనత ఎన్టీయార్‌ది. వీటిలో మిస్సమ్మ, శ్రీవేంకటేశ్వరమహత్యం, సీతారామకల్యాణం, గులేబకావళికథ, శ్రీకృష్ణపాండవీయం, దానవీరశూరకర్ణ లాంటి క్లాసిక్స్ ఉన్నాయి.. అప్పుచేసి పప్పుకూడు, గుడిగంటలు, నాదీ ఆడజన్మే, వరకట్నం.. వంటి బ్లాక్ బాస్టర్స్ ఉన్నాయి. దాదాపు ఆయన సంక్రాంతి సినిమాలన్నీ ఎక్కువ శాతం విజయాలను అందుకోవడం విశేషం.



సంక్రాంతి పందెంకోళ్లు

చిరంజీవి, బాలకృష్ణ విషయానికొస్తే.. చిరంజీవి దొంగమొగుడు, మంచిదొంగ, అత్తకుయముడు అమ్మాయికిమొగుడు, అన్నయ్య, ఖైదీనంబర్ 150, వాల్తేరువీరయ్య.. ఇవన్నీ సంక్రాంతి బ్లాక్ బస్టర్సే. అలాగే బాలయ్య నటించిన వంశానికొక్కడు, పెద్దన్నయ్య, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు, లక్ష్మినరసింహా, గౌతమీపుత్ర శాతకర్ణి, వీరసింహారెడ్డి చిత్రాలు సంక్రాంతికి విడుదలై రికార్డులు బద్దలు కొట్టాయి. .

ఇక ఈ విషయంలో ఎన్టీయార్ తర్వాత చెప్పుకోవాల్సిన హీరో అక్కినేని నాగేశ్వరరావు. పరదేశి(1953) నుంచి చుక్కల్లో చంద్రుడు(2006) దాకా ఆయనవి కూడా దాదాపుగా పాతిక సినిమాలు సంక్రాంతికి విడుదలయ్యాయి. వాటిలో తెనాలి రామకృష్ణ, తోడికోడళ్లు, మాంగల్యబలం, నమ్మినబంటు, శాంతి నివాసం, దసరాబుల్లోడు వంటి క్లాసిక్స్ ఉన్నాయి. అంటే.. ఎన్టీయార్‌కి దీటుగా అక్కినేని సినిమాలు కూడా సంక్రాంతికి విడుదలయ్యాయన్నమాట.

వారి తర్వాత జనరేషన్‌లో సూపర్‌స్టార్ కృష్ణ సినిమాలు ఎక్కువగా సంక్రాంతికి విడుదలయ్యేవి. ఊరుకు మొనగాడు, అగ్నిపర్వతం, నెంబర్‌వన్, అమ్మదొంగ.. ఇవన్నీ సంక్రాంతి విజయాలే. అలాగే శోభన్‌బాబు కూడా.. ఆయన 'డ్రైవర్‌బాబు' సంక్రాంతికి విడుదలై బాగా ఆడింది.

సంక్రాంతి సీజన్ బాగా కలిసొచ్చిన హీరోగా విక్టరీ వెంకటేశ్‌ని చెప్పుకోవాలి. ఇప్పటికి వెంకటేశ్ నటించిన 14 సినిమాలు సంక్రాంతికి విడుదల కాగా, వాటిలో రక్తతిలకం, ప్రేమ, చంటి, ధర్మచక్రం, కలిసుందాంరా, లక్ష్మి, సీతమ్మవాకిట్లో సిరిమల్లెచెట్టు, గోపాల గోపాల, ఎఫ్2.. చిత్రాలు ఘన విజయాలు సాధించడం విశేషం. రేపు సంక్రాంతికి 'సైంధవ్'గా రాబోతున్నారాయన.




ఇక అక్కినేని నాగార్జున నటించిన మజ్ను, విజయ్, కిల్లర్, ఆవిడా మా ఆవిడే, సోగ్గాడే చిన్నినాయన, బంగార్రాజు సినిమాలు కూడా సంక్రాంతి విజయాలే. రేపు 'నా సామిరంగ' అంటూ సంక్రాంతి బరిలో దిగుతున్నారు నాగ్. నేటి తరం హీరోల్లో సంక్రాంతికి ఎక్కువ విజయాలున్న హీరో మహేశ్‌బాబు. ఒక్కడు, దూకుడు, బిజినెస్‌మ్యాన్, సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు, సరిలేరు నీకెవ్వరూ, సర్కారువారి పాట.. ఇలా సంక్రాంతికి మంచి విజయాలనే అందుకున్నారు మహేశ్. ఈ సంక్రాంతికి 'గుంటూరుకారం'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. మిగతా స్టార్ హీరోలక్కూడా సంక్రాంతి మంచి విజయాలనే ఇచ్చింది. ఏదిఏమైనా సమ ఉజ్జీలైన హీరోల సినిమాలు బరిలో ఉండే ఆ కిక్కే వేరు. సంక్రాంతి శోభంతా ఇక థియేటర్ల దగ్గరే. మొత్తంగా చెప్పొచ్చేదేంటంటే.. రామారావుగారి నుంచి మొదలైన ఈ హడావిడీ.. తేజా సజ్జా దాకా సాగుతూనే వుంది.. సాగుతూనే వుంటుంది.


ఎన్ని సినిమాలు విడుదలైనా భరించే శక్తి ఒక్క సంక్రాంతి పండుగకే ఉంటుందనేది నిర్మాతలు నమ్మిన నిజం. అంచేత రాబోతున్న సినిమాలన్నీ విజయాలను అందుకొని ఈ సంక్రాంతి బాక్సాఫీస్‌కు లక్కీ సంక్రాంతిగా నిలవాలని ఆశిద్దాం.











రామ్‌చరణ్‌తో రెహమాన్



రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో గ్రామీణ నేపథ్యంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. వెంకట సతీష్ కిలారు నిర్మాత. ఆస్కార్ విజేత ఏ. ఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహించబోతున్నారు. ఈ విషయాన్ని ఆయన పుట్టిన రోజు సందర్భంగా శనివారం చిత్రబృందం ప్రకటించింది. బుచ్చిబాబు, దర్శకుడు సుకుమార్, రెహమాన్ కలసి దిగిన ఫొటోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని యూనిట్ వెల్లడించింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలసి నిర్మిస్తున్నాయి.

ఓ కొత్త నాగరికత తెరపై చూస్తారు



'జిగ్రా కథలో తెలీని మాయ ఉంది. డైరెక్టర్ వాసన్ బాల కథ చెప్పినప్పుడు షాక్‌లో ఉండిపోయాను. అరుదుగా వచ్చే కథలివి. నిర్మాణంలో భాగమైంది అందుకే..' అన్నారు అలియాభట్. ఆమె సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న చిత్రం 'జిగ్రా'. కరణ్‌జోహార్ నిర్మాత. ఈ సినిమా గురించి ఇటీవల మీడియాతో ముచ్చటించారు అలియా. 'కొన్ని సినిమాలు డబ్బుకోసం చేస్తాం. కొన్ని మాత్రం ఆత్మసంతృప్తికోసం చేస్తాం. 'జిగ్రా' అలాంటి సినిమానే. ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తే కథనంతో వాసన్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇందులో పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. ఓ కొత్త నాగరికత తెరపై చూస్తారు. ఈ సినిమాను ప్రేక్షకులతో కలిసి చూడాలనుకుంటున్నా' అన్నారు అలియాభట్.

విమాన ప్రమాదంలో ఒలీవర్ కన్నుమూత



ప్రముఖ హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలీవర్ విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో ఆయనతో పాటు ప్రయాణం చేస్తున్న ఇద్దరు కూతుళ్లు మాదిత, అన్నిక్, పైలెట్ కన్నుమూశారు. గురువారం ఒలీవర్ సొంత విమానంలో జెక్వియా నుంచి సెయింట్ లూసియాకు వస్తుండగా కరేబియన్ సముద్రంలో విమానం కుప్పకూలింది. ఘటనా స్థలంలో వారి మృతదేహాలు లభించాయని అధికారులు తెలిపారు. 'స్పీడ్ రేసర్', 'వాల్కైరీ' తదితర చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఒలీవర్‌కు మంచి ఇమేజ్ తెచ్చాయి.

ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
బ్రేక్ పాయింట్	వెబ్‌సిరీస్ 2	జనవరి 10
కింగ్ డమ్ 3	జపనీస్ మూవీ	జనవరి 10
ది ట్రస్ట్	వెబ్‌సిరీస్	జనవరి 10
బాయ్ స్వాలోస్ యూనివర్స్	వెబ్‌సిరీస్	జనవరి 10
కిల్లర్ సూప్	హిందీ సిరీస్	జనవరి 11
ఛాంపియన్	వెబ్‌సిరీస్	జనవరి 11
లిఫ్ట్	హాలీవుడ్ మూవీ	జనవరి 12
అమెజాన్ ప్రైమ్		
టైగర్ 3	హిందీ చిత్రం	జనవరి 07
మిషన్ ఇంపాజిబుల్ : డెడ్ రెకనింగ్	హాలీవుడ్ మూవీ	జనవరి 11
రోల్ ప్లే	హాలీవుడ్ మూవీ	జనవరి 12
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
ఎకో	వెబ్‌సిరీస్	జనవరి 11
ది లెజెండ్ ఆఫ్ హనుమాన్	యానిమేషన్ సిరీస్	జనవరి 12
సోనీ లివ్		
జర్నీ	తమిళ చిత్రం	జనవరి 12
ఆహా...		
కోటబొమ్మాళి పీఎస్	తెలుగుచిత్రం	జనవరి 11
సేవప్పి	తమిళ చిత్రం	జనవరి 12
బుక్ మై షో		
ఒన్ మోర్ షాట్	హాలీవుడ్ మూవీ	జనవరి 09
జియో సినిమా		
ల బ్రియా	వెబ్‌సిరీస్	జనవరి 10
టెడ్	వెబ్‌సిరీస్	జనవరి 12
ఆపిల్ టీవీ ప్లస్		
క్రిమినల్ రికార్డ్	వెబ్‌సిరీస్	జనవరి 10
కిల్లర్స్ ఆఫ్ ది ఫ్లవర్ మూన్	హాలీవుడ్ మూవీ	జనవరి 12



